



# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక






ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 01, సంచిక 181, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8 శనివారం - 21 - సెప్టెంబర్ - 2024 , వెల రూ.2/-

### భారీ ఎత్తున జీమెయిల్ అకౌంట్లను
## తొలగించనున్న గూగుల్

ఇన్ యాక్టివ్ జీ మెయిల్ అకౌంట్‌లపై గూగుల్ కీలక నిర్ణయం

సర్వర్‌కు భారం అవుతున్న నేపథ్యంలో ఇన్‌యాక్టివ్ జీ మెయిల్ అకౌంట్‌ల తొలగింపునకు చర్యలు



### 41 రోజుల తర్వాత ఆగిన
## కోల్‌కతా వైద్య విద్యార్థుల ఆందోళన

కోల్‌కతా వైద్య విద్యార్థుల ఆందోళన విరమణ.. కీలక ప్రకటన!

శనివారం నుంచి అత్యవసర సేవల్లో పాల్గొంటామని ప్రకటన

బెంగాల్ ప్రభుత్వంతో రెండు దఫాల చర్చల అనంతరం విద్యార్థుల నిర్ణయం



## రాహుల్‌కు పెరుగుతున్న ఆదరణ

హరియాణా

కాంగ్రెస్ పార్టీదే..

ప్రతి మూడు స్థానాలకు రెండింటిలో బీజేపీకి ఓటమే

కేకే సర్వే కిరణ్ వెల్లడి



### ఐదేళ్లూ నిరభ్యంతరంగా ఈ మహాపాపం కొనసాగింది



తిరుమల లడ్డూ వివాదంపై రమణ దీక్షితులు ఏమన్నారంటే..!

తిరుమలలో ప్రసాదాల నాణ్యతపై గతంలో ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడి

కానీ తనది ఒంటరి పోరాటం అయిపోయిందని ఆవేదన



## జమిలి ఎన్నికల నిర్వహణకు కమిటీ

- త్వరలో కేంద్రం ఏర్పాటు చేస్తుంది
- 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోంది
- జమిలి ఎన్నికలను వ్యతిరేకిస్తున్న పార్టీలు కూడా త్వరలోనే సహకరిస్తాయనే విశ్వాసం తనకుంది
- లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించడం కారణంగా అవుతున్న ఖర్చు రూ.4,500 కోట్ల పైమాటే

### పట్టాలు ముఖ్యం కాదు..
# నైపుణ్యం కావాలి

- స్కిల్స్ యూనివర్సిటీలో భాగస్వాములు కండి
- యువతకు నైపుణ్యాలు నేర్పించి ఉపాధి కల్పనకు తోడ్పడండి
- కంపెనీలు, పారిశ్రామికవేత్తలకు సీఎం రేవంత్ పిలుపు
- ఇకపై యూనివర్సిటీ బాధ్యత ఆనంద్ మహీంద్రా చూస్తారని వెల్లడి
- సచివాలయంలో పారిశ్రామికవేత్తలు, వర్సిటీ బోర్డు సభ్యులతో భేటీ



హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రముఖ కంపెనీలతో పాటు పారిశ్రామికవేత్తలు తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో భాగస్వామ్యం కావాలని, యువతకు నైపుణ్యాలు నేర్పించి ఉపాధి కల్పించేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఈ యూనివర్సిటీని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నారు. సీఎం సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, యూనివర్సిటీ బోర్డు చైర్మన్ ఆనంద్ మహీంద్రా, బోర్డు సభ్యులు, పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున యూనివర్సిటీకి 150 ఎకరాల స్థలంతో పాటు రూ.100 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. మిగతా..2లో

### తెలంగాణలో రుణ మాఫీ పేరుతో
## రైతులకు కాంగ్రెస్ టోకరా

- దిక్కుతోచని స్థితిలో తెలంగాణ రైతాంగం రుణ మాఫీ కోసం తిరుగుతున్నది
- మోసపూరిత హామీలతో కాంగ్రెస్ రైతులను నిండా ముంచింది
- కాంగ్రెస్ పార్టీ ఇవాళ గతంలోలా లేదు... ఇవాళ కాంగ్రెస్‌లో దేశభక్తి స్ఫూర్తి లోపించింది



ఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసపూరిత హామీలు, అసత్యాలేనని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తెలంగాణలో రైతు రుణాలను మాఫీ చేస్తామని నమ్మబలికిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులను మోసం చేసిందని చెప్పారు. దిక్కుతోచని స్థితిలో తెలంగాణ రైతాంగం రుణ మాఫీ కోసం తిరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ రైతులను నిండా ముంచిందని దుయ్యబట్టారు. మహారాష్ట్రలోని వార్ధాలో శుక్రవారం ఓ కార్యక్రమంలో ప్రధాని మాట్లాడారు. మిగతా..2లో

### బెంగాల్ వరదల వెనుక కుట్ర



కోల్‌కతా: పశ్చిమబెంగాల్ లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం మమతా బెనర్జీ పర్యటించారు. ఈ వరదల వెనుక కేంద్రం కుట్ర ఉందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ (డీవీసీ) డ్యామ్‌ల వద్ద డ్రెడ్జింగ్ చేయడంలో విఫలమైందని.. అందువల్లే బెంగాల్‌లోని పలు జిల్లాల్లో వరదలు సంభవించాయని ఆరోపించారు. మానవ ప్రమేయంతో వచ్చిన ఈ వరదలకు డీవీసీనే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఝార?ండ్ -బెంగాల్ సరిహద్దులో మైథాన్, పంచేత్‌ల వద్ద డీవీసీ డ్యామ్‌లు ఉండగా.. డీవీసీ ఈ ఏడాది 5.5 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడమే తాజా పరిస్థితికి కారణమని ఆమె ఆరోపించారు. గురువారం పశ్చిమ మేదినీపుర్ జిల్లాలోని పష్కురా వద్ద వరద పరిస్థితులను పరిశీలించిన దీదీ.. డీవీసీతో అన్ని సంబంధాలను తెంచుకుంటామని హెచ్చరించారు. వరదలతో నష్టపోయిన వారందరికీ తగిన సహాయ సామగ్రి అందించేలా అధికారులను ఆదేశిస్తున్నట్లు తెలిపారు.

### తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు
## చిన్న విషయం కాదు

వైసీపీలో జగన్ తప్ప ఎవరూ మిగలరు...

సజ్జల, విజయసాయిరెడ్డి కూడా వైసీపీలో ఉండరు

తిరుమల లడ్డూ విషయంపై చంద్రబాబు ఇన్ని రోజులు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్న

జగన్ హయాం నాటి కాంట్రాక్టరే ఇప్పటికీ నెయ్యి సరఫరా చేస్తున్నారని షర్మిల



తిరుపతి: ముఖ్యమంత్రిగా తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మంచి పేరు సంపాదించుకున్నారని... జగన్ మాత్రం చెడ్డ పేరు తెచ్చుకున్నారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. వైసీపీ విశ్వసనీయతను కోల్పోయిందని చెప్పారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మిగతా..2లో

## కొత్త రేషన్ కార్డులపై సీఎం రేవంత్ శుభవార్త.. అక్టోబర్ 2 నుంచి ప్రక్రియ



హైదరాబాద్: తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త అందజేశారు. చాలా రోజుల నుంచి ప్రజలు కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కొత్త రేషన్ కార్డు దరఖాస్తుల స్వీకరణకు ముహూర్తం ఖరారు చేశారు. గురువారం రోజున సచివాలయంలో జరిగిన సమావేశంలో కొత్త రేషన్ కార్డు దరఖాస్తుల అంశంపై రేవంత్ రెడ్డి చర్చించి కీలక నిర్ణయం తీసుకున్నారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తామని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తులను అక్టోబర్ మొదటివారంలో తీసుకొని నెల చివరి వరకు అర్హుల జాబితాను ఫైనల్ చేసి కార్డులని లబ్ధిదారులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలంటూ సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. అయితే ఈ అంశంపైన త్వరలోనే మరోసారి సమీక్ష నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మరోసారి సమీక్షించి విధి విధానాలు ఫైనల్ చేయడంతో పాటుగా ఎప్పటి వరకు రేషన్ కార్డులను జారీ చేయాలన్నది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

### తిరుమల లడ్డూ వివాదం..
# వెంటనే నివేదిక ఇవ్వాలి

అమరావతి: శ్రీవారి లడ్డూ తయారీలో అపవిత్ర పదార్థాలు వినియోగించిన అంశంపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. అత్యంత పవిత్రమైన తిరుమలలో జరిగిన ఈ అపచారంపై ప్రపంచ వ్యాప్తంగా వెల్లువెత్తుతున్న ఆందోళనలు, భక్తుల ఆవేదనను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంది. గత ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో నాణ్యతా లోపాలు, అపవిత్ర పదార్థాల వాడకంపై సీఎం చంద్రబాబు సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, కొలుసు పార్థ సారథితో పాటు ఉన్నతాధికారులతో తిరుమల అంశంపై సీఎం సమీక్షించారు. లడ్డూ తయారీలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలపై ఈ రోజు సాయంత్రంలోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని తితిదేఈవోను ముఖ్యమంత్రి ఆదేశించారు. తిరుమల పవిత్రత కాపాడే విషయంలో ఆగమ, వైదిక, ధార్మిక పరిషత్‌లతో చర్చించి చర్యలు తీసుకుంటామని సీఎం ప్రకటించారు. భక్తుల విశ్వాసాలు, ఆలయ సాంప్రదాయాలను కాపాడతామని సీఎం చంద్రబాబు అన్నారు.



చంద్రబాబుతో మాట్లాడిన కేంద్రమంత్రి నడ్డా.. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగంపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఆరా తీశారు. ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. దీనికి సంబంధించిన నివేదిక ఇవ్వాలని కోరారు.

### ఒకరి తరువాత
## మరొకరు ...?



- పార్టీకి సీనియర్ల షాక్, జగన్ అలర్ట్ - తాజా నిర్ణయం..!!
- ముఖ్య నేతలతో వరుస సమావేశాలు
- ఉత్తరాంధ్ర జిల్లాలకు కొత్త అధ్యక్షులను జగన్ ఖరారు
- కూటమి ప్రభుత్వం నుంచి రాజకీయంగా వస్తున్న ఆరోపణల పైనా చర్చలు
- జగన్ కు సన్నిహిత నేతలుగా పేరున్న వారు పార్టీకి గుడ్ బై

### భారీ ఎత్తున జీమెయిల్ అకౌంట్లను

## తొలగించనున్న గూగుల్

హైదరాబాద్: గూగుల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇన్ యాక్టివ్‌గా ఉన్న లక్షలాది జీ మెయిల్ అకౌంట్‌లను తొలగించాలని ఇప్పటికే నిర్ణయించింది. ఇన్ యాక్టివ్ మెయిల్ ఐడీల కారణంగా సర్వర్‌పై భారం పడుతున్న నేపథ్యంలో గూగుల్ ఈ నిర్ణయం తీసుకుంది. అయితే దీనికి గానూ సెప్టెంబర్ 20 వరకు గడువు ఇచ్చింది. ఈ లోగా అవసరం ఉన్న మెయిల్ ఐడీలను యూజర్లు యాక్టివ్ చేసుకోవాలని లేకపోతే డిలీట్ చేయనున్నట్లు వెల్లడించింది. యూజర్లు తమ జీ మెయిల్ అకౌంట్‌లు యాక్టివ్ గా ఉండాలంటే సెప్టెంబర్ 20 (నేటి) లోగా మెయిల్ లాగిన్ చేసి వచ్చిన మెయిల్స్‌ను చదవడం.. ఎవరికో ఒకరికి మెయిల్ చేసినా ఆ జీ మెయిల్ అకౌంట్ యాక్టివ్ అవుతుంది. లేకపోతే ఆటోమేటిక్‌గా జీ మెయిల్ డిలీట్ అవుతుంది. ప్రపంచ వ్యాప్తంగా 1.5 బిలియన్ల మంది జీ మెయిల్‌ని వినియోగిస్తున్నారు. పెరుగుతున్న స్మార్ట్ ఫోన్ల వినియోగం నేపథ్యంలో జీ మెయిల్ అకౌంట్ కూడా తప్పనిసరిగా మారింది. విద్యార్థులు మొదలు కొని సంస్థలు, వ్యాపార వేత్తలకు తప్పనిసరిగా జీ మెయిల్ అకౌంట్‌లను వినియోగిస్తున్నారు. అయితే చాలా మంది ఏదో అవసరం కోసం జీ మెయిల్ అకౌంట్‌లను ఓపెన్ చేసి ఆ తర్వాత మెయిల్ ఐడీ, పాస్ వర్డ్ మరిచిపోతున్నారు. మరల అవసరమైన సందర్భాల్లో కొత్త అకౌంట్‌లను క్రియేట్ చేసుకుంటున్నారు. దీంతో ఇన్ యాక్టివ్ జీ మెయిల్ అకౌంట్లు ఎక్కువ అయ్యాయి. దీంతో గూగుల్ ఇన్‌యాక్టివ్ అకౌంట్‌లను తొలగించాలని నిర్ణయం తీసుకుంది. గూగుల్ తీసుకున్న నిర్ణయంతో ఎన్ని వేల మంది తమ జీ మెయిల్ అకౌంట్ లను పునరుద్ధరించుకుంటారో, ఎన్ని జీ మెయిల్ అకౌంట్ లు మూసివేత (డిలీట్) కు గురవుతాయో వేచి చూడాలి.

## 41 రోజుల తర్వాత ఆగిన కోల్‌కతా వైద్య విద్యార్థుల ఆందోళన

కోల్‌కతా : కోల్‌కతా ట్రైనీ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ ఈ కేసును దర్యాప్తు చేస్తోంది. ఈ సంఘటనకు సంబంధించి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలు చేపట్టిన ఆర్‌జీ కర్ వైద్య విద్యార్థులు 41 రోజుల తర్వాత ఆందోళన విరమించారు. రేపటి (శనివారం) నుంచి అత్యవసర సేవల్లో పాల్గొంటామని తెలిపారు. బెంగాల్ ప్రభుత్వంతో రెండు దఫాల చర్చల అనంతరం వైద్య విద్యార్థులు ఈ నిర్ణయం తీసుకున్నారు. సీఎం మమతా బెనర్జీతో వారి చర్చలు సఫలం కావడంతో విద్యార్థులు నిరసనలను విరమిస్తున్నట్లు ప్రకటించారు. వారి పలు డిమాండ్లకు ముఖ్యమంత్రి అంగీకరించారు. దీనిలో భాగంగా కోల్‌కతా నగర పోలీస్ కమిషనర్ వినీత్ గోయల్‌ను తప్పించి ఆయన స్థానంలో మనోజ్ కుమార్ వర్మకు బాధ్యతలు అప్పగించారు. అలాగే మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కౌస్తవ్ నాయక్, హెల్త్ సర్వీస్ డైరెక్టర్ దేవాశిష్ హల్దేర్‌లను వారి పోస్టుల నుంచి తొలగించడం జరిగింది. ఇక వైద్య విద్యార్థులు రెండో దఫాగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో బుధవారం భేటీ అయ్యారు. అనంతరం తమ ఆందోళన విరమణ ప్రకటన చేశారు. "మా నిరసన విరమిస్తున్నాం. ఈ కేసును త్వరగా విచారించాలని కోరుతూ గురువారం మధ్యాహ్నం సీబీఐ ఆఫీస్‌కు ర్యాలీ చేపడుతున్నాం. వరదల కారణంగా ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. రోగులకు వైద్య సేవలు అందించడానికి శనివారం నుంచి విధుల్లో చేరాలని నిర్ణయించుకున్నాం. అత్యవసర సేవల్లో పాల్గొంటాం. అయితే, కోల్‌కతాలోని అన్ని మెడికల్ కాలేజీల వద్ద ధర్నా మంచాస్ అలాగే కొనసాగుతాయి" అని ఓ డాక్టర్ చెప్పుకొచ్చారు.

## రాహుల్‌కు పెరుగుతున్న ఆదరణ

న్యూఢిల్లీ,: ఏపీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోతుందని.. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి 164 సీట్లు గెలుస్తుందని.. వైసీపీ 11 సీట్లకే పరిమితం అవుతుందని అత్యంత కచ్చితంగా చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచిన కేకే సర్వే అధినేత కిరణ్ కొండేటి హరియాణా ఎన్నికలపైనా తమ అంచనాలను వివరించారు. వచ్చే నెలలో జరగనున్న హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని తెలిపారు. హస్తం పార్టీకి 100% విజయావకాశాలు ఉన్నాయని తమ సర్వేలో వెల్లడైనట్లు చెప్పారు. హరియాణా సహా రా బోయే మహారాష్ట్ర, జార?ండ్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్, తమిళనాడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీజేపీ వందకు వంద శాతం ఓడిపోతుందని స్పష్టం చేశారు. ఈ రాష్ట్రాలలో బీజేపీని మునిగిపోతున్న టైటానిక్‌గా అభివర్ణించారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కిరణ్ గురువారం మీడియా సమావేశంలో మాట్లాడారు. హరియాణాలో పోటీ చేసే ప్రతి మూడు స్థానాల్లో బీజేపీ రెండింటిలో ఓడిపోతుందని తెలిపారు. రైతులు, జాట్‌లు ఆ పార్టీపై వ్యతిరేకంగా ఉన్నారన్నారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై వ్యతిరేకత కాంగ్రెసకు కలిసి రానుందని వివరించారు. హరియాణాలో కాంగ్రెసతో పొత్తు పెట్టుకోకపోవడం ఆమ్‌ఆద్మీ పార్టీకి నష్టం చేకూర్చనుందని తెలిపారు. దేశవ్యాప్తంగా రాహుల్‌కు ప్రజాదరణ రోజురోజుకు పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. మరోవైపు.. హరియాణాలో బీజేపీ, కాంగ్రెస్ నేతలకు రెబల్ అభ్యర్థులు గుబులు రేపుతున్నారు. టికెట్ దక్కకపో వడంతో పలువురు ప్రముఖులు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగుతున్నారు.

### ఐదేళ్లూ నిరభ్యంతరంగా

## ఈ మహాపాపం కొనసాగింది



తిరుపతి: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం వివాదంపై టీటీడీ మాజీ ప్రధానార్చకులు రమణ దీక్షితులు స్పందించారు. తిరుమలలో ఏర్పాటు చేసిన ఓ మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తిరుమలలో ప్రసాదాల నాణ్యతపై గతంలో ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లానని ఆయన పేర్కొన్నారు. గతంలో ఎన్నోసార్లు టీటీడీ ఛైర్మన్, ఈఓ దృష్టికి తీసుకెళ్లానని అన్నారు. కానీ తనది ఒంటరి పోరాటం అయిపోయిందని వాపోయారు. తోటి అర్చకులెవరూ వారి వ్యక్తిగత కారణాల వల్ల ముందుకురాలేదని చెప్పారు. దీంతో గత ఐదు సంవత్సరాలు నిరభ్యంతరంగా ఈ మహాపాపం జరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నెయ్యి పరీక్షలకు సంబంధించిన ల్యాబ్ రిపోర్టులు చూశానని రమణ దీక్షితులు తెలిపారు. పవిత్రమైన ఆవు నెయ్యిని కల్తీ చేసి శ్రీవారి ప్రసాదాల్లో వినియోగించడం అపచారమని అన్నారు. పరిశుభ్రమైన ఆవు పాలతో తయారైన నెయ్యిలో కొవ్వు పదార్థాలు కలిసేందుకు వీలు లేదని చెప్పారు. తిరుమలను ప్రక్షాళన చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని గుర్తు చేశారు. దీనికోసం సీఎం ఎన్నో చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. కర్ణాటకలోని నందిని డెయిరీ నుంచి నెయ్యిని వినియోగించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమని రమణదీక్షితులు చెప్పారు.

## తెలంగాణలో రుణ మాఫీ పేరుతో రైతులకు కాంగ్రెస్ టోకరా

కాంగ్రెస్ పార్టీ ఇవాళ గతంలోలా లేదని అన్నారు. ఇవాళ కాంగ్రెస్‌లో దేశభక్తి స్ఫూర్తి లోపించిందని అన్నారు. విదేశీ గడ్డపై కాంగ్రెస్ నేతలు వాడుతున్న భాషను చూస్తే బాధేస్తోందని చెప్పారు. సమాజాన్ని విచ్ఛిన్నం చేయడం, దేశ సంస్కృతిని అవమానపరచడం వంటి దేశ వ్యతిరేక అజెండాతో ముందుకెళుతున్నారని ఆరోపించారు. తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ వంటి వారితో ఇవాళ కాంగ్రెస్ పార్టీ నడుస్తున్నదని అన్నారు. ఇవాళ దేశంలో అత్యంత అవినీతి, నిజాయితీ లేని పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీయేనని మండిపడ్డారు. దేశంలో అత్యంత అవినీతి కుటుంబం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ రాజ కుటుంబమేనని ప్రధాని మోదీ ఆరోపించారు. అవినీతి, కుంభకోణాల్లో కాంగ్రెస్ పార్టీని మించిన వారెవరూ లేరని ప్రధాని ఎద్దేవా చేశారు.

## జమిలి ఎన్నికల నిర్వహణకు కమిటీ



న్యూఢిల్లీ: 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రనిచేస్తోందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. జమిలి ఎన్నికలు నిర్వహించాల ని నిర్ణయించడం స్వాగతించదగిన పరిణామమన్నారు. జమిలి ఎన్నికల విషయంలో కేబినెట్ నిర్ణయంపై దేశవ్యాప్తంగా చర్చకు ప్రోత్సహించడం, జమిలి ఎన్నికల నిర్వహణ అమలు కోసం కేంద్రం ఓ కమిటీని కూడా ఏర్పాటు చేస్తుందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం జమిలి ఎన్నికలను వ్యతిరేకిస్తున్న పార్టీలు కూడా త్వరలోనే దీనికి సహకరిస్తాయనే విశ్వాసం తనకుందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఐదేళ్లపాటు ఏదో ఒకచోట ఎన్నికలు జరుగుతున్నందున.. కోడ్ అమల్లో ఉండటం తద్వారా విధానపరమైన నిర్ణయాలు తీసుకోలేక ప్రభుత్వ నిర్ణయాలకు ఆటంకంగా మారాయన్నారు. కొన్నిసార్లు ప్రభుత్వాలు సాధారణ నిర్ణయాలు కూడా తీసుకోలేని పరిస్థితి ఉందని గుర్తు చేశారు. ఎన్నికల ర్యాలీలు, బహిరంగ సభల కారణంగా.. ధ్వని కాలుష్యం, ట్రాఫిక్ జామ్‌ల కారణంగా ప్రజలకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించడం కారణంగా అవుతున్న ఖర్చు రూ.4,500 కోట్ల పైమాటేనన్నారు. జమి లి ఎన్నికల ద్వారా జాతీయ అంశాలతోపాటుగా, ప్రాంతీయ సమస్యలపైనా సమానస్థాయిలో చర్చ జరుగుతుందని తెలిపారు. వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించడంతో ఓటర్లలో ఎన్నికల ప్రక్రియ పట్ల నిరాసక్తత పెరిగి.. ఓటరుశాతం తగ్గటం స్పష్టంగా కనబడుతోందన్నారు. దీనికి జమిలి ఎన్నికలు ఓ పరిష్కారాన్ని చూపుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. జమిలి ఎన్నికల కారణంగా, దేశంలో ద్రవ్యోల్బణంలో 1.1% తగ్గుతుందని రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ పేర్కొందన్నారు.

# పట్టాలు ముఖ్యం కాదు..నైపుణ్యం కావాలి

రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలు యూనివర్సిటీ పూర్తి స్థాయి నిర్వహణకు, కార్పస్ ఫండ్ ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. ఇకపై యూనివర్సిటీ బాధ్యతను బోర్డు చైర్మన్ ఆనంద్ మహీంద్రాకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. ఆయన స్కిల్స్ యూనివర్సిటీకి బ్రాండ్ ఇమేజీని తీసుకువస్తారనే నమ్మకం ఉందన్నారు. తమ ప్రభుత్వం ఇప్పటి నుంచి యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుపై దృష్టి సారిస్తుందని తెలిపారు. దాదాపు 200 ఎకరాల్లో స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పి, 2028 ఒలింపిక్స్‌లో ఇండియాకు గోల్డ్ మెడల్ తీసుకురావాలనే లక్ష్యంతో క్రీడాకారులకు శిక్షణ అందిస్తుందని చెప్పారు.

### పట్టాలు ముఖ్యం కాదు.. నైపుణ్యం కావాలి

డిగ్రీ, పీజీ పట్టాలు ఉంటే సరిపోదని, ఏటేటా లక్షలాది మంది యువకులు డిగ్రీలు, పీజీలు, ఇంజనీరింగ్ పూర్తి చేస్తున్నప్పటికీ, అందరూ ఉద్యోగాలు సాధించలేక పోతున్నారని ముఖ్యమంత్రి చెప్పారు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన లక్షలాది మంది యువకులు ఒక ఉద్యోగం ఇప్పించమని తన వద్దకు వస్తున్నారంటూ తనకు ఎదురైన కొన్ని అనుభవాలను వివరించారు. ఇదే సమయంలో పరిశ్రమలు మానవ వనరుల కొరతను ఎదుర్కొంటున్నాయని చెప్పారు. ఈ అంతరాన్ని తొలిగించేందుకు స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పాలని, తద్వారా యువత ఉపాధికి ఢోకా ఉండదని భావించినట్లు తెలిపారు.

### ప్రపంచ గమ్యస్థానంగా హైదరాబాద్:

### శ్రీధర్‌బాబు

స్కిల్స్ యూనివర్సిటీకి సంబంధించి పలు కీలక అంశాలను మంత్రి శ్రీధర్‌బాబు పారిశ్రామికవేత్తలకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి ఆకర్షణీయ గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకుందని అన్నారు. ఇందులో భాగంగా కొత్తగా ఫ్యూచర్ సిటీని నెలకొల్పుతోందని, ఇప్పటికే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని చెప్పారు. ముఖ్యమంత్రి స్వీయ ఆలోచనతో త్వరలోనే స్కిల్ యూనివర్సిటీ లో కొత్త కోర్సులు ప్రారంభమవటం ఆనందంగా ఉందన్నారు.



### సీఎం ఆలోచనలో దార్శనికత ఉంది ఆనంద్

### మహీంద్రా

తెలంగాణ నుంచి నైపుణ్యం కలిగిన యువతను ప్రపంచానికి అందించాలన్న ముఖ్యమంత్రి ఆలోచన గొప్పదని ఆనంద్ మహీంద్రా ప్రశంసించారు. ప్రభుత్వాలు సబ్సిడీలు, ఆకర్షణీయమైన పథకాలకు ఎక్కువగా ప్రాధాన్యమిస్తాయని, కానీ యువతను నిపుణులుగా తీర్చిదిద్దాలని భావించడంలో దార్శనికత ఉందని అన్నారు. అతి పెద్ద యూఎస్ కాన్సులేట్ తెలంగాణలో ఉందని, ఇక్కడి నుంచే అమెరికాకు ఎక్కువ మంది వెళుతున్నారని తెలిపారు. కాగా యూనివర్సిటీలో వచ్చే నెల దసరా పండుగ తర్వాత కోర్సులు ప్రారంభించనున్నట్లు బోర్డు తెలిపింది. ఈ సమావేశంలో బోర్డు కో చైర్మన్ శ్రీని రాజు, సభ్యులు పి.దేవయ్య, సుచిత్రా ఎల్లా, సతీష్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డితో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బోర్డు సభ్యులు మనీష్ సభర్వాల్, సంజీవ్ బిక్చందానీ, ఎంఎం మురుగప్పన్, డాక్టర్ కేపీ కృష్ణన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

# ఒకరి తరువాత మరొకరు



అమరావతి: వైసీపీకి సీనియర్లు షాక్ ఇస్తున్నారు. ఒకరి తరువాత మరొకరు పార్టీ వీడుతున్నారు. దీంతో..పార్టీ అధినేత జగన్ అలర్ట్ అయ్యారు. ముఖ్య నేతలతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. నష్ట నివారణ చర్యలు ప్రారంభించారు. అటు కూటమి ప్రభుత్వం నుంచి రాజకీయంగా వస్తున్న ఆరోపణల పైనా చర్చలు చేస్తున్నారు. పార్టీ నేతలకు కీలక సూచనలు చేసారు.

వరుస రాజీనామాలు

వైసీపీని ముఖ్య నేతలు వీడటంతో పార్టీలో అనిశ్చితి కొనసాగుతోంది. జగన్ కు సన్నిహిత నేతలుగా పేరున్న వారు పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. లిస్టులో మరి కొంత మంది ఉన్నారని ప్రచారం సాగుతోంది. దీంతో, జగన్ పార్టీ ముఖ్యులతో సమావేశాలు నిర్వహించారు. అటు పార్టీని తిరిగి యాక్టివ్ చేసే క్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులను నియమించారు. తాజాగా ఉత్తరాంధ్ర జిల్లాలకు కొత్త అధ్యక్షులను జగన్ ఖరారు చేసారు. బాలినేని పార్టీ వీడటంతో ఈ రోజు ప్రకాశం జిల్లా నేతలతో జగన్ సమావేశం కానున్నారు. ప్రకాశం జిల్లా అధ్యక్షుడిగా బూచేపల్లిని ఖరారు చేసే అవకాశం ఉంది.

కొత్త అధ్యక్షులు

ఉత్తరాంధ్ర జిల్లాల నేతలతో సమావేశం తరువాత శ్రీకాకుళం జిల్లా పార్టీ అధ్యక్షులుగా ధర్మాన కృష్ణదాస్ పేరు ఖరారు చేసారు. విజయనగరం జిల్లా పార్టీ అధ్యక్షులుగా జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)ను ప్రకటించారు. పార్వతీపురం మన్యం జిల్లా పార్టీ అధ్యక్షులుగా శత్రుచర్ల పరీక్షిత్ రాజు పేరును జగన్ ఖరారు చేసారు. శ్రీకాకుళం పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులుగా తమ్మినేని సీతారాం నియమితులయ్యారు. అంతకు ముందు రాజ్యసభ సభ్యులు, టీటీడీ మాజీ ఛైర్మన్ జగన్ తో సమావేశమయ్యారు.

తిరుమల నెయ్యి వివాదం

తిరుమల లడ్డూ ప్రసాదం పై చంద్రబాబు చేసిన వ్యాఖ్యల పైన చర్చించారు. నాలుగేళ్లు టీటీడీ ఛైర్మన్‌గా ఉన్న తాను, భక్తుల మనోభావాలు కాపాడుకుంటూ వచ్చానని వైవీ సుబ్బారెడ్డి వెల్లడించారు. వెంకటేశ్వర స్వామిపై అత్యంత నమ్మకం ఉన్న హిందువుగా.. తన హయాంలో టీటీడీలో ఎలాంటి అపచారాలు, అక్రమాలు, నీచమైన కార్యక్రమాలు జరగలేదని, ఆ స్వామి వారి పాదాల చెంత కుటుంబ సభ్యులతో ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నానని సుబ్బారెడ్డి ప్రకటించారు. ఇప్పుడు టీడీపీ ఒక లాబ్ రిపోర్టు ఆధారంగా నెయ్యిలో అపవిత్రమైనవి గుర్తించినట్లుగా ఆరోపిస్తోంది.

## తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు చిన్న విషయం కాదు

మొదటి పేజి తరువాయి



ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను జగన్ మోసం చేశారని విమర్శించారు. విశాఖలోని రుషికొండపై కూడా కబ్జాలు చేశారని మండిపడ్డారు. వైఎస్సార్ తో జగన్ కు ఏమాత్రం పోలిక లేదని అన్నారు. వైసీపీలో జగన్ తప్ప ఎవరూ మిగలరని జోస్యం చెప్పారు. సజ్జల, విజయసాయిరెడ్డి కూడా ఆ పార్టీ నుంచి బయటకు వచ్చేస్తారని అన్నారు. తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వును వినియోగించడం చిన్న విషయం కాదని షర్మిల అన్నారు. జగన్ హయాంలో ఎంపిక చేసిన కాంట్రాక్టరే ఇప్పటికీ నెయ్యి సరఫరా చేస్తున్నారని చెప్పారు. జంతువుల కొవ్వుతో లడ్డూలు తయారు చేసి కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారని మండిపడ్డారు. ఇంత పెద్ద విషయాన్ని సీఎం చంద్రబాబు ఎందుకు లైట్ గా తీసుకున్నారని ప్రశ్నించారు. లడ్డూ నాణ్యతపై రిపోర్ట్ వచ్చి చాలా రోజులు అవుతున్నా... దానిపై చంద్రబాబు ఎందుకు మాట్లాడలేదని అడిగారు. లడ్డూకు ఉపయోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందని ఆయన నిన్ననే చెప్పారని... ఈ విషయాన్ని ఇన్ని రోజులు చెప్పకుండా ఎందుకు ఆలస్యం చేశారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నివేదికను బయట పెట్టారా? అని నిలదీశారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఇప్పుడు నివేదిక గురించి మాట్లారా? అని ప్రశ్నించారు. లడ్డూ అంశంపై సీబీఐ చేత దర్యాప్తు చేయించాలని షర్మిల డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై రాష్టర గవర్నర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ నడిపిస్తున్నారు

### అత్యంత అవినీతి పార్టీ కాంగ్రెస్..

వార్ధా: కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు ప్రధాని మోదీ. తెలంగాణ రైతుల్ని కాంగ్రెస్ మోసం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. తెలంగాణలో ఎన్నికల సమయంలో రైతుల రుణం మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ పెద్ద పెద్ద వాగ్ధానాలు చేసిందని, కానీ రాష్ట్రంలో పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత రైతుల్ని పట్టించుకోలేదని మోదీ తెలిపారు. తెలంగాణ రైతులు ఇప్పుడు రుణమాఫీ కోసం పడిగాపులు కాస్తున్నారన్నారు. తెలంగాణ రైతుల్ని పట్టించుకునేవారే లేరని ఆయన అన్నారు. అత్యంత అవినీతికర పార్టీ కాంగ్రెస్ అని మోదీ సీరియస్ అయ్యారు. తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ ఆ పార్టీని నడిపిస్తన్నట్లు ఆయన ఆరోపించారు. ఈ రోజు చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి, మహాత్మా గాంధీ లాంటి వ్యక్తితో లింకున్న పార్టీ కాదు అని అన్నారు. పీఎం విశ్వకర్మ స్కీమ్‌కు ఏడాది పూర్తి అయిన సందర్భంగా మహారాష్ట్రలోని వార్ధాలో జరిగిన సభలో ప్రధాని మోదీ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో ద్వేషమనే దెయ్యం ఎంటరైనట్లు ఆయన తెలిపారు. నేటి కాంగ్రెస్ పార్టీలో దేశభక్తి అనే శ్వాస లేదన్నారు. కాంగ్రెస్ నేతలు యాంటీ ఇండియా ఎజెండాను కొనసాగిస్తున్నారని, రిజర్వేషన్ వ్యవస్థపై అమెరికాలో వ్యాఖ్యలు చేసిన ఆ పార్టీ నేతను స్వంత పార్టీ నాయకులే తప్పుపడుతున్నారని ఆరోపించారు. అవినీతమమైన పార్టీ ఏదైనా ఉందంటే, అది కాంగ్రెస్ పార్టీనే అని, ఆ పార్టీ కుటుంబీకులే .. అత్యంత అవినీతిపరులని మోదీ



విమర్శించారు. గణపతి పూజను కూడా కాంగ్రెస్ పార్టీ ద్వేషిస్తుందన్నారు. గణపతి పూజకు వెళ్తే కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. కర్నాటకలో గణపతి బప్పను చెరశాలలో వేశారని, ఓ విగ్రహాన్ని పోలీసు వ్యాన్‌లో పెట్టారని ఆయన పేర్కొన్నారు. గణపతి బప్పకు జరిగిన అవమానంపై మహారాష్ట్ర కాంగ్రెస్ నేతలు మాట్లాడడం లేదని, వాళ్లు తమ నోటిని కట్టేసుకున్నరాన్నారు.

మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, మోసాలు.. అబద్దాలు.. కాంగ్రెస్ పార్టీలో ఉన్నాయని, మహా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాజకీయాలు, అవినీతి కోసం కాంగ్రెస్ పార్టీ రైతుల్ని వాడుకున్నట్లు ఆరోపించారు. రైతుల్ని నాశనం చేసిన కాంగ్రెస్ పార్టీకి మరో ఛాన్సు ఇవ్వకూడదని మోదీ అన్నారు. తెలంగాణలో రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేదన్నారు. ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీల ఎదుగుదలను కాంగ్రెస్ అడ్డుకున్నదని, ఈ కులాలను తొక్కిపెట్టిన కాంగ్రెస్‌ను పారద్రోలాలన్నారు. లబ్ధిదారులు కేవలం కార్మికులే కాకూడదని, వాళ్లు ఔత్సాహిక వ్యాపారవేత్తలు కావాలన్నారు. టెక్స్‌టైల్ మార్కెట్‌ను ప్రపంచ వ్యాప్తం చేయాలన్న దీక్ష తమ ప్రభుత్వంలో ఉన్నట్లు చెప్పారు. భారతీయ సంప్రదాయ నైపుణ్యాన్ని దెబ్బీయాలని బ్రిటీష్ పాలకులు కుట్ర పన్నారని, కానీ మహాత్మా గాంధీ గ్రామీణ సంప్రదాయ స్కిల్స్‌కు ఊతం ఇచ్చారని, కానీ స్వాతంత్ర్యం తర్వాత దేశాన్ని పాలించినవాళ్లు విశ్వకర్మ వర్గీయులను విస్మరించినట్లు ప్రధాని మోదీ ఆరోపించారు. దీంతో ఆ రంగం కుదేలైందన్నారు. విశ్వకర్మ స్కీమ్‌తో గత ఏడాదిలో 20 లక్షల మంది లబ్ధి పొందారని, మరో 8 లక్షల మంది వివిధ స్కిల్స్‌లో శిక్షణ పొందినట్లు చెప్పారు. విశ్వకర్మ యోజన కేవలం ప్రభుత్వ పథకం కాదు అని, వేల సంవత్సరాల నైపుణ్యాన్ని దేశాభివృద్ధికి వాడుకోవాలన్నారు.

## అదే రోజున పార్టీ సింబల్ ఆవిష్కరణ..!

### అక్టోబర్ 27న విజయ్ దళపతి పార్టీ తొలి సమావేశం..



ఢిల్లీ: ప్రముఖ కోలీవుడ్ నటుడు దళపతి విజయ్ రాజకీయ పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం సినిమాలతో బిజీగా ఉన్న నటుడు.. త్వరలోనే షూటింగ్స్‌ని పూర్తి చేసి పూర్తిగా రాజకీయాల్లోకి రానున్నారు. ఈ క్రమంలో ఆయన పార్టీకి సంబంధించి తొలి సమావేశం, పార్టీ సింబల్‌కు సంబంధించిన వివరాలపై కీలక ప్రకటన చేశారు. పార్టీ తొలి రాష్ట్ర సదస్సు అక్టోబర్ 27న విల్లుపురం జిల్లాలో నిర్వహించనున్నట్లు తమిళగ వెట్రి కళగం దళపతి విజయ్ తెలిపారు. అదే సమావేశంలో పార్టీ గుర్తును సైతం ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. విల్లుపురం జిల్లా విక్రవాండి సమీపంలోని సలై గ్రామంలో సదస్సు జరుగుతుందని విజయ్ ఓ ప్రకటనలో వెల్లడించారు. ఆ రోజున పార్టీ కార్యాచరణ ప్రణాళిక సైతం వెల్లడించనున్నట్లు పేర్కొన్నారు. విజయ్ ఫిబ్రవరిలో రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన విషయం విధితమే, ఇటీవల ఎన్నికల సంఘం వద్ద పార్టీని పేరును నమోదు చేశారు. ఈ నెల 17న ద్రవిడ ఉద్యమ ప్రముఖుడు పెరియార్ ఈవీ రామస్వామికి విజయ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఎంకే పార్టీ వ్యవస్థాపకుడు సీఎన్ అన్నాదురైపై ప్రశంసలు కురిపించారు. తమిళగ వెట్రి కళగం ద్రవిడ భావజాలానికి కట్టుబడి విజయ్ పేర్కొన్నారు. పెరియార్, ఈవీఆర్‌ను అనుసరించకుండా తమిళనాడులో ఎవరూ రాజకీయాలు చేయలేరని వ్యాఖ్యానించారు.

## ఓటుకు నోటు కేసు రేవంత్‌రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట..

### బీఆర్ఎస్ నేతల పిటిషన్ ను తోసిపుచ్చిన కోర్టు



హైదరాబాద్: ఓటుకు నోటు కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఊరట లభించింది. కేసును వేరే కోర్టుకు బదిలీ చేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఆయన విజ్ఞప్తిని తోసిపుచ్చింది. జగదీశ్‌రెడ్డి పిటిషన్ కేవలం అపోహలపై ఆధారపడి దాఖలైందని న్యాయస్థానం అభిప్రాయపడింది. విచారణను ప్రభావితం చేశారనేందుకు ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. కాబట్టి ఈ దశలో పిటిషన్‌ను ఎంటర్‌టైన్ చేయడం కుదరదని తేల్చి చెప్పింది. ప్రతివాది రేవంత్‌రెడ్డి విచారణను ప్రభావితం చేస్తారనుకోవడం అపోహ మాత్రమేనని, అందుకు ఎలాంటి ఆధారాలు లేవని ధర్మాసనం పేర్కొంది. ఒకవేళ భవిష్యత్తులో కనుక అలాంటి పరిస్థితి వస్తే పిటిషనర్ తమను ఆశ్రయించవచ్చని పేర్కొంది. అలాగే, కేసు విచారణలో జోక్యం చేసుకోవద్దని రేవంత్‌రెడ్డిని ఆదేశించింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి పర్యవేక్షణలో ప్రాసిక్యూట్ చేయాలన్న అభ్యర్థనను కూడా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హోంమంత్రిగానూ ఉన్నారని, ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ఏసీబీ కూడా ఆయన పరిధిలోనే ఉంటుందన్న బీఆర్ఎస్ నేతల తరపు న్యాయవాదులు వాదించారు. సుప్రీంకోర్టు ధర్మాసనం స్పందిస్తూ హైకోర్టును మార్చినా దర్యాప్తు సంస్థ అదే ఉంటుంది కదా? అని ప్రశ్నించింది.

## కొనసాగుతున్న పీఎస్ఆర్ ట్రస్ట్ వరద సాయం



ఖమ్మం(**నేటి శుభోదయ**): రూరల్ : ప్రభుత్వ సాయానికి తోడు తమ వంతు సాయం కూడా అందించాలని సదుద్దేశ్యంతో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి చెందిన పీఎస్ఆర్ చారిటిబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన వరద సాయం శుక్రవారము కొనసాగింది. ఖమ్మం రూరల్ మండలం శ్రీరాం నగర్, ఎదులాపురం గ్రామాల్లో ఒక్కో కుటుంబానికి రూ.5000 చొప్పున ఆర్థికసాయంతో పాటు నిత్యవసరాలను సుమారు 45 కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాధబాబు, పాలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య సురేష్ నాయక్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి, చారి, రాజు, భుజంగరావు, రమేష్, శేషు రెడ్డి, సీపీఐ నాయకులు వెంపటి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక ఎలక్షన్స్ కోసం కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి... రవి గౌడ్

### బిజెపి మండల అధ్యక్షుడు తిరుమణి రవి గౌడ్.



తలకొండపల్లి **(నేటి శుభోదయ):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం తిరుమణి రవి గౌడ్. బిజెపి మండల అధ్యక్షుడు తలకొండపల్లి, మాట్లాడుతు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా,మండల నాయకులు,బూతు అధ్యక్షులు,కార్యకర్తలకు తెలియ జేయునది ఏమనగా రాబోయే స్థానిక ఎలక్షన్ కోసం మీయొక్క గ్రామ పంచాయతీ లో వార్డు ల ప్రకారం ఓటర్ జాబితా ఏర్పాటు చేయడం జరిగింది.కావున ప్రతి ఓటర్ తమ ఓటు మీయొక్క వార్డులో కుటుంబం మొత్తం ఒకే దగ్గర ఉందో లేదో తనిఖీ చేసుకోగలరు.ప్రతి 18 సంవత్సరా లు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోగలరు. కొత్తగా పెళ్ళైన వారు ఓటర్ అడ్రస్ మార్చుకోగలరు.ఈ అవకాశం ఈ రోజు నుండి అనగా 21-09-2024 నుండి ప్రారంభం కాబోతుంది.దయచేసి గమనించగలరని తెలిపారు.

## సీనియర్ సిటిజన్ అసోసియేషన్ వాలని కలిసిన

### పిర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్





పిర్జాదిగూడ(**నేటి శుభోదయ**): ప్రతినిధి నరేష్: బుద్ధనగర్ లో ఉన్నటువంటి సీనియర్ సిటిజన్ అసోసియేషన్ శాశ్వత భవన నిర్మాణాన్ని కోరుతూ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు తమ ఆఫీసులో నిర్వహించిన సమావేశంలో పిర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్ గారితో సీనియర్ సిటిజన్ భావన



నిర్మాణం కావాలని కోరుతూ వినతి పత్రం అందజేయడం జరిగింది, అందుకుగాను మేయర్ అమర్ సింగ్ గారు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ కష్టాలు ఎలా ఉంటాయో మాకు తెలుసు వాళ్లకి మా వంతు సహకారంగా నావల్ల అయినంత నేను చేస్తాను. కచ్చితంగా మీ ముందు ఉంటాను మీకు ఎప్పుడు ఏమి కావాలన్నా నన్ను అడగవచ్చు అని హామీ ఇచ్చారు, మీనిర్మాణానికి కచ్చితంగా నేను ముందు ఉండి సహకారం ఇస్తాను అని అన్నారు. ఇట్టి సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు, పి. నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి, పి. రవీందర్ రెడ్డి. గౌరవ అధ్యక్షులు, బి. కృష్ణారెడ్డి. కార్పొరేటర్, నవీన్ రెడ్డి. మాజీ కార్పొరేటర్, ప్రభాకర్ రెడ్డి.రంజిత్ రెడ్డి. కోశాధికారి సదానందం. అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, అశోక్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి కబడ్డీ, ఖో ఖో పోటీలకు వెల్జాల్ పాఠశాల విద్యార్థులు



తలకొండపల్లి(**నేటి శుభోదయ**): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు 68వ ఎస్.జి.ఎఫ్.ఐ జోనల్ స్థాయి పోటీలకు కబడ్డీ,ఖోఖో, వాలీబాల్ ఎంపికలలో బాల,బాలికలు పాల్గొన్నారు, తలకొండపల్లి,గట్టు ఇప్పలపల్లి,జరిగిన కబడ్డీ,ఖో ఖో ఆటల్లో 25 మంది క్రీడాకారులు ఎంపిక కావటం జరిగింది. ముద్వేన్,రవిచ్చేడ్ కబడ్డీ, ఖో ఖో బాల బాలికలు అడటం జరిగింది.కబడ్డీ జట్టులోప్రవీణ్,వంశీ,సింధు,ప్రియాంక,కీర్తి,పూజ.ఖో ఖో జట్టులో,సన్నీ,చిన్న, నాగేందర్,భాను,మణికంఠ, కిరణ్,చందు,శివ,బన్ని, విఘ్నేష్, శివశంకర్,పవన్, స్పందన,భవాని,అశ్విత, భార్గవి,దివ్యశ్రీ, తేజస్విని, శ్రీలక్ష్మి, లు ఎంపికైనట్టు ఫిజికల్ డైరెక్టర్ పరమేష్ తెలిపారు. జోనల్ జట్టుకు ఎంపికైన క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నసీమ,ఉపాద్యాయులు కేశవులు,వెంకటరమణ రెడ్డి, ఆదర్శ రావు,శేఖర్, శ్రీదేవి, కల్పన, ప్రసూన, పూర్ణిమ, ఆసియా,అనిత,శోభ.అభినందించారు.అలాగే ఒకే పాఠశాల నుండి ఎక్కువ మంది క్రీడాకారులు ఎంపిక కావడం వల్ల గ్రామ పెద్దలు, యువకులు,ఆనందం వ్యక్త పరచి మంచి పేరు తేవాలని అభినందించారు...

## చిట్టితల్లి పలకరింపు-అంతులేని ఆనందం

### బహుమతిగా!సైకిల్ అందించిన ప్రముఖ వైద్యులు జమాల్ ఖాన్



వి.ఆర్.పురం ప్రతినిధి చింతూరు డివిజన్(నేటి శుభోదయ)సెప్టెంబర్ 20:- తాతయ్య అంటూ పలుమార్లు ఆప్యాయంగా పిలిచిన చిన్నారి మాటలకు,ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్,ముగ్దులైనారు.చిన్నారి కోరిక మేరకు భద్రాచలం నుండి సైకిల్ ను కొని తన సొంతగా కారులో పెట్టుకొని వి.ఆర్.పురం,మండలం ఒడ్డుగూడెం,గ్రామానికి చేరుకుని చిన్నారిని ముద్దాడి సైకిల్ ను అందజేశారు.తాతయ్య పిలుపుతో పులకించిన, వైద్యులు జమాల్ ఖాన్, చిన్నారి ముద్దులొలికే మాటలకు ఆకర్షితుడై!ప్రేమతో సైకిల్ను కానుకగా అందజేయడం జరిగింది.గ్రామస్తులు జమాల్ ఖాన్ మంచి మనసును కొనియాడారు. చిన్నారి కుటుంబ సభ్యులు సంతోషం,వ్యక్తంచేస్తూ తమపిల్లల కోరికను తీర్చిన నందుకు అభినందనలు తెలిపారు.ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు ముత్యాల రామారావు,సర్పరాజ్అలీ,తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సరఫరాకు బదులు డ్రైనేజి నీరు

### పట్టించుకోని జలమండలి అధికారులు.

### అసలే పొంచిన్న డెంగ్యూ, మలేరియా, కలరా,

### వైరల్ ఫీవర్ లతో ప్రజలకు విషజ్వరాలు.



రాజేంద్రనగర్ ప్రతినిధి(**నేటి శుభోదయ**): రాజేంద్రనగర్ సర్కిల్ జలమండలి అధికారులకు ప్రజల ఆరోగ్యంపైన శ్రద్ధే లేదు అని చెప్పాలి. రోజువిడచి రోజు సరఫరా చేస్తున్న మంచినీటిలో డ్రైనేజి నీరు సరఫరా అవుతుంది. జలమండలి అధికారులకు ఎన్నిసార్లు పిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదు అని మైలర్ దేవ్ పల్లి, ఎన్టీఆర్ నగర్, వినాయక నగర్, దూర్గ నగర్ తదితర బస్తిలలో నిత్యం ఇదే తంతు



కొనసాగుతుంది అదేం పరిస్థితి అని సిబ్బందిని ప్రశ్నిస్తే అక్కడక్కడా పైపులు లికేజిల వల్ల అరగంట పాటు ఆలా వస్తున్నాయంటూ పొంతనలేని సమాధానం చెబుతున్నారంటు ప్రజలనుంచి తీవ్రవిమర్శలు వెల్లువత్తుతున్నాయి.ఇప్పటికే సర్కిల్ పరిధిలో డెంగ్యూ, టైపాడ్, కలరా డేంజర్ బేల్స్ మొగిస్తున్న అధికార యంత్రాంగంలో ఏంతమాత్రం చలనం కనిపించడం లేదు.ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతారా....? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.దుర్గంధంతో కూడిన నీరు సరఫరా అవుతుందంటే పట్టించుకోని అధికారులు ఇప్పుడు తాజాగా ప్రజలనుంచి ముక్కుపిండీ బిల్లులు వాసులు చేసే అనిలోపడ్డారు.కలుషితనీరు సరఫరా జరుగుతుందని ప్రజలు స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్ లకు పిర్యాదుచేసిన పట్టించుకున్న పాపాన పోవడంలేదని స్థానిక బస్తివాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జలమండలి అధికారులు నీటి సరఫరాలో డ్రైనేజి నీరు కలువకుండా స్వచ్ఛమైన కృష్ణ నీటిని అందించాలని ప్రజలు డీమండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో జలమండలి కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హేచ్చరిస్తున్నారు.

## టీడబ్ల్యు పిపిఏ - టిఏఎస్ ఎస్ చిత్రకారుల జేఏసీ ఆధ్వర్యంలో వరద బాధిత చిత్రకారులకు చేయూత




ఖమ్మం(**నేటి శుభోదయ**): పట్టణంలో మొన్న వచ్చినటువంటి వరదల కారణంగా అనేక కుటుంబాలు పూర్తిస్థాయిలో నష్టపోయారు . నష్టపోయిన కుటుంబాలలో ఖమ్మం పెయింటింగ్ చిత్రకారుల (ఆర్టిస్ట్) కుటుంబాలు అనేకంగా ఉన్నాయి . చిత్రకలనే నమ్ముకొని జీవనం సాగిస్తున్నటువంటి కళాకారుల బతుకుల్లో కన్నీరే మిగిలింది . ముంపు ద్వారా నష్టపోయిన చిత్రకారుల కుటుంబాలను ఆదుకోవడం కోసం రాష్ట్ర నలమూలల నుంచి చిత్రకారులు మేము సైతం నీకోసం అని కొంత విరాళాలను సేకరించి ప్రతి బాధిత కుటుంబానికి అర క్వింటా




బియ్యం , నెలరోజులకు సరిపడా నిత్యావసర సరుకులు ఆ చిత్రకారుల కుటుంబాలకు అందజేసి చేయూతను అందించారు . ఈ సందర్భంగా చిత్రకళ జేఏసీ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ భాగస్వామ్యంలో కీలకపాత్రను పోషిస్తున్నటువంటి మా చిత్రకళను ప్రోత్సహించడంలో ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని ఇతర వృత్తి కళాకారులను గుర్తించినట్లుగా వారికి కేటాయించిన కార్పొరేషన్ నిధులను ఎలాగైతే చేస్తున్నారో కళనే నమ్ముకుని జీవిస్తున్నటువంటి లక్షలాది కుటుంబాలు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నాయని కావున ఇకనైనా మా కళాకారులను గుర్తించి మాకంటూ ప్రత్యేకమైన కార్పొరేషన్ ఏర్పాటు చేసి మా సంక్షేమానికి తక్షణమే 1000 కోట్ల బడ్జెట్ను కళాకారులకు నిధులు విడుదల చేసి ఉపాధి కోల్పోతున్న చిత్రకళా కార్మికులకు తక్షణమే పని కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఇండ్లు లేని చిత్రకారులకు స్థలం కేటాయించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని , చిత్రకళా రంగంలో అనేక సేవలందించిన కళాకారులు వయసు మీద పడి పని చేయలేని పరిస్థితిలో ఉన్నారు 50 సంవత్సరాలు దాటిన కళాకారులకు పెన్షన్ రూపంలో ప్రభుత్వం ఆదుకోవాలని , చిత్ర కళాకారుల కుటుంబాల పిల్లలకు కార్పొరేషన్ స్థాయిలో ఉచిత విద్యను అందించాలని , విద్య హక్కు చట్టం ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాయింగ్ టీచర్లను భక్తి చేయాలని , ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో చిత్రకారులకు ఉన్న అవకాశాలను ప్రతిదీ గుర్తించి వారికి కల్పించి వారిని ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు . ప్రభుత్వాలు మమ్మల్ని గుర్తించని ఎడల మా జేఏసీ ఆధ్వర్యంలో ఉధృతమైన పోరాటాలు కొనసాగిస్తామని తెలియపరిచారు . ఇట్టి కార్యక్రమంలో చిత్రకళ జేఏసీ రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి రాజేశ్వర్ , గాజుల శ్రీరామ్ , మీసాల నాగేశ్వరరావు , గంజి వార్ రామకృష్ణ , దాసరి సీతారాములు , కొత్తూరి మోహన్ , మైదం మల్లేష్ , కొమ్ము ప్రకాష్ , మాడిశెట్టి




బాలకృష్ణ , దాసరి బిక్షం , జంగిలి భరత్ , యాదన్ రావు , మానుమల్ల కిరణ్ , ఉపేంద్ర చారి , కుటుంబరావు , కళ్యాణం రవి , శరత్ , వీరభద్రం, షఫీ , సాయి , రాయి విష్ణు , ఖమ్మం చిత్ర కళాకారులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు .

## జర్నలిస్ట్ సమ్మయ్య కుటుంబానికి ఐజెయు నేతల పరామర్శా

### సమ్మయ్య కుటుంబానికి ఆర్థిక సాయం



ఖమ్మం,(**నేటి శుభోదయ**): గుండెపోటుతో ఇటీవల మృతి చెందిన వార్త స్టాప్ రిపోర్టర్ అబ్బుగోని సమ్మయ్య కుటుంబ సభ్యులను టి యు డబ్ల్యూ జే (ఐ జే యు )నాయకులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రాంనారాయణ మాట్లాడుతూ పాత్రికేయుడుగా సమ్మయ్య సేవలు చిరస్మరణీయమని అన్నారు మొదటినుంచి ఒకే సంస్థలో పని చేస్తూ ఆ సంస్థ అభిమానాన్ని చూరగోన్నారని ఆయన ప్రశంసించారు. ఖమ్మం ముస్తఫా నగర్ లోని సమ్మయ్య ఇంట్లో కుటుంబ సభ్యులను కలిసి యూనియన్ తరపున రూ .13500 ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, కోశాధికారి జనతా శివ, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ , టి యు డబ్ల్యూ జే ఐజేయు నగర కమిటీ కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, నాయకులు జనార్ధనాచారి ,ఏలూరు వేణుగోపాల్ ,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

## నయబజార్ పాఠశాలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం...

### తుమ్మల యుగంధర్



ఖమ్మం(**నేటి శుభోదయ**): ఈ రోజు స్థానిక నయాబజార్ పాఠశాలలో తుమ్మల యుగంధర్ యువసేన ఆధ్వర్యంలో జరిగిన వరద బాధిత విద్యార్థులకు నోటు పుస్తకాలు మరియు వరదల్లో పూర్తి స్థాయిలో దెబ్బతిన్న కంప్యూటర్ల స్థానంలో కొత్త కంప్యూటర్లను పంపిణీ చేసే కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ ఇటీవల వరదల కారణంగా దెబ్బతిన్న నయాబజార్ పాఠశాలను జిల్లాకే తలమానికంగా తీర్చి దిద్దుతామని,పాఠశాల ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతామని,సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తానని,కూలిన ప్రహరీ గోడను వెంటనే నిర్మిస్తామని హామి ఇచ్చారు. అంతేకాకుండా వరద బాధిత విద్యార్థులకు అండగా వుంటానని,ఈ పోటీ ప్రపంచంలో





విద్యార్థులకు చదువే పరమావధి కావాలని, నీట్, ఐఐటి లాంటి పోటీ పరీక్షల్లో సత్తాచాటుకుని, సీట్లు సాధించి, కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులకు ఆసరాగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ వసతి గృహంలో వుంటున్న రెండు వందల యాభైమంది పెద్ద విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సుధారాణి, కళాశాల ప్రిన్సిపల్ కె.రామారావు,కార్పొరేటర్ రఫీదా ముస్తాప,నాళం సతీష్, తమ్మిశెట్టి పరుశురాం తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.....

## పాడి రైతులకు సకాలంలో పాల బిల్లులు అందే విధంగా చర్యలు

### రాష్ట్ర పాడి పరిశ్రమ సహకార సంఘం చైర్మన్ అమిత్ రెడ్డి



మిడ్జిల్(**నేటి శుభోదయ**): అతి త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా విజయ డైరీలో ఉన్న పాడి రైతుల సమస్యను పరిష్కరించి సకాలంలో పాల బిల్లులు రైతులకు వారిగా ఖాతాలో జమ చేసే విధంగా తగు చర్యలు చేపడతామని తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ అమిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో మిడ్జిల్ మండల విజయ డైరీ బి ఎం సి యు అధ్యక్షులు రవీందర్ రెడ్డి పెద్దదిరాళ్ల బిఎంసి అధ్యక్షులు రామలింగారెడ్డి తో పాటు మహబూబ్నగర్ జిల్లాకు చెందిన పలు డైరీల అధ్యక్షులు సహకార సంఘం చైర్మన్ అమిత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ప్రస్తుతం విజయ డైరీ లో పాలు పోస్తున్న పాడి రైతుల సమస్యలను బిల్లులు రాకపోవడంతో పాడి రైతులు పడుతున్న ఇబ్బందులను వివరించి వెంటనే సమస్యను పరిష్కరించి పాడి రైతులను ఆదుకోవాలని వినతి పత్రాన్ని అందించారు. దీంతో సానుకూలంగా స్పందించిన చైర్మన్ అమిత్ రెడ్డి త్వరలోనే పాడి రైతుల సమస్యను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి విజయ డైరీ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలోనే సమస్యను పరిష్కరించి సకాలంలో పాల బిల్లులు రైతుల వారిగా జమ చేసేందుకు కృషి చేస్తానని విజయదశమిలోగా పాడి రైతులకు బకాయి బిల్లులు అందే విధంగా కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మిడ్జిల్ బి ఎం సి యు అధ్యక్షులు ఎస్ రవీందర్ రెడ్డి పెద్ద ఆదిరాల బిఎంసి యు అధ్యక్షులు రామలింగారెడ్డి జిల్లాలోని వివిధ బిఎంసియుల చైర్మన్లు రైతులు తదితరులు ఉన్నారు.

## శంషాబాద్ మండలం రంగారెడ్డి జిల్లా

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



శంషాబాద్ ప్రతినిధి(**నేటి శుభోదయ**): శంషాబాద్ మండల పరిధిలో లబ్దిదారులు కల్యాణ లక్ష్మి, షాదిముబారక్, ఆర్థిక సహాయానికి ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. లబ్దిదారులందరు సుమారు 103మంది దరఖాస్తు చేసుకోగ ప్రభుత్వం వారందరికీ కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను మంజూరు చేసింది లబ్దిదారులకు కోటి మూడు లక్షల కార్యక్రమంలో శంషాబాద్ మండల్ 11వేల 948 రూపాయలను చెక్కురుపాలలో మంజూరు చేయగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ లబ్ధిదారులందరికీ చెక్కులను పంపిణీ చేశారు,ఈకార్యక్రమంలో శంషాబాద్ జడ్పీటీసీ నీరటి తన్వి రాజు ముదిరాజ్, మునిసిపల్ ఛైర్పర్సన్ షుస్మా మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్, ఎమ్మార్వో, సీనియర్ నాయకులు చంద్రా రెడ్డి, నీరటి రాజు ముదిరాజ్, మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, రెవెన్యూ అధికారులు, లబ్దిదారులకు చెక్కులను అందచేయడం జరిగింది.

## ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



రాథోడ్(**నేటి శుభోదయ**): బోనకల్ - సెప్టెంబర్ 20 :- భారత ప్రభుత్వం వారు ఇచ్చిన స్వచ్ఛత హై సేవ కార్యక్రమం లో భాగంగా, ది 20.9.2024 శుక్రవారం నాడు, ఖమ్మం రైల్వే రక్షక దళం ఇనస్పెక్టర్ సురేష్ బాబు గారి ఆధ్వర్యంలో మన పరిసరాల స్వచ్ఛత పై అవగాహన కార్యక్రమం బొనకాలు గ్రామ పంచాయితీ పరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ వారి ఇంటిని, పరిసరాలను, వారి గ్రామాలను శుభ్రంగా వుంచుకోవాలి అని, తద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చునని తెలిపినారు. అదే విధంగా పనికిమాలిన చెత్తను రైల్వే పరిసరాలలో వేయవద్దని అలా వేసినచో జరిమానా విధిస్తామని తెలిపారు. వెళ్తున్న రైలు బండ్ల పై రాళ్ళు విసరడం, రైలు పట్టాలపై రాళ్ళు మరియు ఇనుప వస్తువులు పెట్టడం చట్టప్రకారం నేరమని, అలాంటి వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్.పి.యఫ్ ఇనస్పెక్టర్ గారు స్వచ్ఛత పై ప్రతిజ్ఞ చేయించినారు. ఈ కార్యమంలో ఏ. ఎస్. ఐ లు శ్రీ. మొదింసా , ప్రసన్న కుమార్ మరియు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ మహేష్ పాల్గొన్నారు.

### సుల్తాన్ పల్లి గ్రామంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ





శంషాబాద్(**నేటి శుభోదయ**): శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్ పల్లి గ్రామంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. సుల్తాన్ పల్లి గ్రామస్థులు తాళపల్లి సువర్ణ, తాళపల్లి ఇందిరా ,ఏరాళ్ల లలిత ,బైండ్ల అనురాధ , (100116 ) కళ్యాణ లక్ష్మి చెక్స్ ని మాజీ సర్పంచ్ దండు ఇస్తారి అద్వర్యం లో అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులూ చంద్ర రెడ్డి మునిసిపల్ చైర్మన్ ,వైస్ చైర్మన్ ,మాజీ జడ్పీటీసీ నీరటి తన్వి రాజు , సర్పంచ్ లు, కౌన్సిలర్ లు , గ్రామా నాయకులూ మల్లికార్జున్ , ప్రభాకర్ గౌడ్ , సిద్దిఖ్ ,శివ గౌడ్ , రాజు గౌడ్ ,వెంకటేష్ గౌడ్ , హరిచ్చేందర్ ముదిరాజ్ తదిరులు పాల్గొన్నారు.





### గడువుముగిసిన సీతల పానీయాలు విక్రఇస్తే చర్యలు తీసుకుంటాం

**తహాసీల్దార్ ఎస్ సుబ్బారావు**



వి.ఆర్.పురం ప్రతినిధి చింతూరు డివిజన్(**నేటి శుభోదయ**): గడువు తీరిన పాలు,పెరుగు,వాటర్ బాటిల్స్,ఏఇతర తినే వస్తువులు విక్రహించరాధని అలా!అతిక్రమిస్తే విక్రయదారులపై కఠినచర్యలు తీసుకుంటామని తహాసిల్దార్,ఎస్ సుబ్బారావు, హెచ్చరించారు.శుక్రవారం,తహాసిల్ధార్ కార్యాలయం,ప్రెస్ నోట్,విడుదలచేశారు.ఈ సందర్భంగా ఎవ్వరైనా షాపుల్లో గడువు తీరిన,ఏ వస్తువులైనా! అమ్మితే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరిక జారీ చేశారు.దుకాణయజమానులు గ్రహించాలని,షాపులో నిల్వఉన్నా! నేరమేనని అన్నారు.

### శ్రీవారి లడ్డు ప్రసాదం కల్తీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**దవళగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థాన కమిటీ కార్యదర్శి శివాజీ.**



కేశంపేట్ (**నేటి శుభోదయ**): తిరుపతి శ్రీవారి లడ్డ ప్రసాదం కల్తీ చసిన వ్యక్తులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని మల్తుంకర్ శివాజీ అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేశంపేట్ శ్రీ దవళగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థాన కమిటీ కార్యదర్శి మల్తూంకర్ శివాజి మాట్లాడుతూ... పవిత్రమైన తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో జంతువుల కొవ్వును ఉపయోగించినట్లు టెస్టుల్లో నిర్ధారణ కావడం తో మనో భావాలు ఎంతగానో బాధపడ్డామని ఈ దురదృష్టకరమైన సంఘటన యావత్ హిందూ సమాజం ఖండిస్తుంది అని ఆవేదన వ్యక్తపరిచారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఈ విషయాన్ని వెలుగులోకి తీసుకురావడం అభినందనీయం అని అన్నారు. దీనిపై కేంద్రస్థాయిలో ప్రత్యేకమైన కమిటీ వేసి నిజాల నిగ్గు తేల్చాలి. హిందూ ధర్మ పరిరక్షణ కాపాడాలని అన్నారు. బాధ్యులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలి అన్నారు. ఈకార్యక్రమంలో శ్రీ దవళగిరి శ్రీవేంకటేశ్వర దేవస్థాన కమిటీ సభ్యులు ఎన్.జంగయ్య చారి, మరియు గడ్డమిద్ది రాములు, బాలస్వామి, ఇ.రాఘవేందర్ గుప్తా,సంధిప్, యాదయ్య ,శేఖర్, శివ తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి...

**సి ఐ టీ యు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్...**




పెద్దపల్లి ప్రతినిది(**నేటి శుభోదయ**): పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం రోజున మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ మంథని మున్సిపాలిటీ లో పని చేస్తున్న కార్మికులకు గత 5 సంవత్సరాలుగా సబ్బులు, నూనెలు, చెప్పులు,దుస్తుల కూలి డబ్బులు పెండింగ్ లో ఉన్నాయి అని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన 1000 రూపాయల వేతనాన్ని మంథని మున్సిపాలిటీ లో అమలు చేయటం లేదని అన్నారు.ఎన్ఎంఆర్ కార్మికులను కాంట్రాక్టు ఔటసోర్సింగ్ లో విలీనం చేయాలనీ రిక్షాలు ,ట్రాలీ ఆటోలను రిపేర్ చేయించాలని చనిపోయిన కార్మికుల కుటుంబానికి దహన సంస్కారాల కింద 30 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కార్మికులు చిప్పకుర్తి చందు, సింగరపు గట్టయ్య, ఎడ్ల పెల్లి రాజయ్య, బెజ్జల కమల, పోశమ్మ, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.




### అక్టోబర్ 24న జరిగే. పిడిఎస్యు 50 సంవత్సరాల

# అర్ధ శతాబ్దితోత్సవ సభను జయప్రదం చేయండి

**ఎస్ ఆర్ - బిజిఎన్ఆర్ , పి డి ఎస్ యు డిగ్రీ కళాశాల కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ**




ఖమ్మం(**నేటి శుభోదయ**): పిడిఎస్యు ఖమ్మం జిల్లా కార్యదర్శి జి. మస్తాన్ పాల్గొని మాట్లాడుతూలి. 50 ఏళ్ల విప్లవ ప్రస్థానంలో విద్యార్థుల పక్షాన పిడిఎస్యు నిలబడి విద్యార్థుల విద్యా హక్కుల కోసం వీరోచితంగా పోరాడిందని." దున్నేవారికే భూమి"నినాదంతో మన దేశంలో జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, నక్సల్బరి శ్రీకాకుళం, గోదావరిలోయ పోరాటాలతో ప్రభావితమైన ఉస్మానియా విద్యార్థులు కామ్రేడ్ జార్జి రెడ్డి నాయకత్వంలో పిడిఎస్యు ను ఏర్పరిచారని. అప్పటివరకు ఉస్మానియాకే పరిమితమైన పిడిఎస్యు జార్జిరెడ్డి వీరమరణంతో 1974లో కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ నేతృత్వంలో పిడిఎస్యు ఏర్పడిందని. 1974 అక్టోబర్ 12,13 మొదటి రాష్ట్ర మహాసభ హైదరాబాద్ లో జరుపుకుంది. సరిగ్గా 2024 అక్టోబర్ నాటికి 50 ఏళ్లు నిండుతున్నాయని వారు అన్నారు. దేశానికి అధికార మార్పిడి జరిగి 75 సంవత్సరాలు కావస్తున్న అయినా ఇంతవరకు పేదవారికి విద్య వైద్యం ఉపాధి దొరకడం లేదని అన్ని రంగాలలో అసమానతలు పెరుగుతున్నాయని పాలకులు మారుతున్న వారి స్వభావం వారి విధానాలు మారడం లేదని ముఖ్యంగా బీజేపీ గత 10 ఏండ్లుగా పచ్చి మతోన్మాద కార్పొరేట్ విధానాలను అవలంబించిందని. దేశ భవిష్యత్తును కార్పొరేట్ వ్యవస్థల చేతుల్లో పెట్టి విద్యను ప్రైవేటీకరణ కార్పొరేట్ కర్ణులకు నిచ్చెన వేసిందని వారు అన్నారు. ధ్వంశమవుతున్న ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు, కార్పొరేట్ ప్రైవేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం 2020 ను వ్యతిరేకించాలని, అందరికీ సమానమైన శాస్త్రీయమైన విద్య కోసం పోరాడాలని వారు అన్నారు. పిడిఎస్యు పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని , అమరవీరుల ఆశయాలను ఎత్తి పడుతూ సంస్థ ఆవిర్భవించి 50 ఏళు నిండిన సందర్భంగా 2024 అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో పిడిఎస్యు అర్థ శతాబ్ది ఉత్సవ సభను ఉభయ పిడిఎస్యు రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో జరుపుతున్నామని, ఈ సభకు విద్యార్థిని, విద్యార్థులు,పూర్వ పిడిఎస్యు నాయకులు, మేధావులు అధిక సంఖ్యలో హాజరై సభను జయప్రదం చేయాలని వారు అన్నారు. అలాగే ఈ సభ ద్వారా భవిష్యత్తులో విప్లవ విద్యార్థి సంస్థలు ఐక్యతకు నాంది పడకపోతున్నాయని వారు అన్నారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, శ్రీకాంత్,సాగర్, కమిటీ సభ్యులు పవన్,ఉదయ్, రాజశేఖర్ శ్రావ్య,అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# నర్సా బాయ్ కుంటను ఇంకెప్పుడు సుందరీ కరణ చేస్తారు

**మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ కురుమ డిమాండ్**



రాజేంద్రనగర్ ప్రతినిది(**నేటి శుభోదయ**): మైలార్ దేవ్ పల్లి డివిజన్ ని పట్టించుకోని ప్రజా ప్రతినిధులు సమస్యల తో కొట్టుకుంటాడుతున్న బస్తీ ప్రజలు సమస్యలు తెలిపితే అధికారులు ఈ సమస్య మాకు రాదు అంటే మాకు రాదు అని సమాధానం ఇస్తున్నారు. ఎవరికి చెప్పాలో తెలియక ప్రజలు నానా నరకయాత్రలు అనుభవిస్తున్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిధులే పట్టించుకోడం లేదు వర్గబేదాలతో తలలు పట్టుకుంటున్న అధికారులు నర్స బాయ్ కుంట సమీపంలో ప్రాథమిక పాఠశాలకు కూతవేటు



దూరంలో మురికి గుంట దాదాపుగా పది సంవత్సరాల నుండి మురికి నీరు ఏరులై పారుతున్న ఎవరికి పట్టనట్టుగా నాయకులు మరియు అధికారులు రావడం దాన్ని మేము సరి చేస్తామని చెప్పడం తూతూ




మంత్రంగా క్లీన్ చేసి చేతులు దులుపుకొని వెళ్లు ఉన్న అధికారులు ఇంతవరకు శాశ్వీత పరిష్కారం జరగలేదు వర్షాకాలం వచ్చిందంటే ఆ మురికికుంట నిండి ఇండ్లలోకి మోకాళ్ళ ఎత్తు నీళ్లలోనే అక్కడ ఉన్న వారు అరి చేతిలో ప్రాణాలు పెట్టుకుని బతుకుతున్నారని బాబుల్ రెడ్డి



నగర్ కౌన్సిలర్ ఎస్, వెంకటేష్ కురుమ ఆరోపించారు. ఎప్పుడైనా జరగరానిది ఏదైనా జరిగితే ప్రాణ నష్టం జరిగితే దీనికి ఎవరు బాధ్యులు నాయకుల ఉన్నత అధికారుల ఎందుకంటే ప్రాథమిక పాఠశాల మరియు ప్రైవేటు పాఠశాలలకు కూతవేటు దూరంలోనే ఈ మురికి గుంట ఉన్నది పిల్లలు ఆడుకుంటూ వెళ్లి అందులో పడితే లేదా స్కూల్ వదిలినప్పుడు వాన వచ్చినట్లయితే వారి పరిస్థితి ఏంటిఅని ప్రశ్నించారు.ప్రగతి కాలనీ నుండి టాటా నగర్ నుండి మరి మార్కండేయ నగర్ నుండి రామకృష్ణ హిల్స్ నుండి వరద నదిలా పరే వరదకు పెద్దవారికి ఇబ్బంది కలుగుతుంది. నర్సా బాయ్ కుంట ను సుందరి కరణ చేసేందుకు ఎప్పుడో నిధులు మంజూరైన నేటికీ ఒక్క అడుగు కూడా ముందుకు సాగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటప్పుడు అభం శుభం తెలియని చిన్నారులకు ఏమైనా జరిగితే ఏం సమాధానం చెబుతారు అని అయన అన్నారు ప్రజా ప్రతినిధులకు ఏమాత్రం చెత్తశుద్ధి ఉన్న సుందరికరణ చేసి డ్రైనేజీ నీరు నిలవకుండా చూడాలని ఆయన అధికారులను కోరారు. ప్రజా ప్రతినిధుల అధికారుల ఆలోచించాలి ఇప్పటికైనా వర్గ బేధాలు పక్కనపెట్టి బస్తి సమస్యలపై దృష్టి పెడితే బాగుంటుంది. వివిధ బస్తీలలో మెనల్స్ మూతలు పగిలిపోయి ప్రాణాలు కాబలించే పెద్ద గొయ్యిలా ఏర్పడ్డఈ దీనికి సంబంధించిన అధికారులు చూసి చూడనట్టే వెళ్తున్నారు. తప్ప ఆ మేనల్ మూతలు బాగు చేద్దాం అన్న సోయి ఎవరికీ లేదుఅన్నారు.మూడు సంవత్సరాల క్రితం వడ్డెర బస్తి (ఆదర్శనగర్) శివరెజ్ లైన్ గురించి రోడ్డు తోవడం జరిగింది కొంత పని చేసి ఇక్కడ పూర్తికాకముందే మిగతా పని వేరే బస్తిలో చెయడం జరిగింది ఆదర్శనగర్ లో నామమాత్రంగా కొన్ని పైపులు వేసి మిగతా పైపులు ఎగ్జిబిషన్లో అలంకార ప్రయంగా రోడ్లపైనే పైపులను వదిలేశారు. పైప్ లైన్ గురించి తవ్విన రోడ్డుపై కొన్ని వందల వెహికల్స్ డైలీ నడుస్తుంటాయి తవ్వినచోట ప్యాచ్ వర్క్ చేద్దామన్న ద్యాస కూడా ఎవరికి లేదు నర్సబయికుంట సుందరికరణ గురించి కోట్లరూపాలు శాంక్షన్ అయినా గాని నర్సబ ఈ కుంట పనిఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టుగానే ఉన్నది ఈ ఒక్క బస్తికి ఇన్ని సమస్యలు ఉంటే మిగతా బస్తిల విషయానికి వస్తే ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకొవాలి ఇప్పటికైనా సమస్యలపై దృష్టి పెట్టాలని ప్రజా ప్రతినిధులను కోరుకుంటున్నాము లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ తరఫున దుర్గా నగర్ లోని వాటర్ వర్క్ ఆఫీస్ ని మరియు రాజేంద్రనగర్ సర్కిల్ ఆఫీస్ ని ముట్టడించి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని టిఆర్ఎస్ తరపున హెచ్చరిస్తున్నాము అన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం.... మకుటం లేని ప్రభుత్వం

**ఇచ్చిన మాటకు కట్టుబడే ప్రభుత్వం**
**నిరుద్యోగ యువతకు అందగా నిలిచిన ప్రభుత్వం**
**తెలుగుదేశం పార్టీ - ఎన్.డీ.ఏ,కూటమి ప్రభుత్వం**

వి.ఆర్.పురం ప్రతినిధి చింతూరు డివిజన్(నేటి శుభోదయ) సెప్టెంబర్ 20, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, ఆదేశాలమేరకు మరియు రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి సూచనల మేరకు,మండల కేంద్రంలోని చిన్నమట్టపల్లి,పంచాయితీ,చిన్నమట్టపల్లిగ్రామంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం,ఘనంగా నిర్వహించడం జరిగిందని జడ్పీ.



టి.సీ.వాళ్ళ రంగారెడ్డి,తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బురకా కన్నారావు,తెలియజేశారు.శుక్రవారం ఎన్డీయే కూటమి ప్రభుత్వం





అధికారంలోకి వచ్చి(100)వంద రోజుల్లోసాధించిన సంక్షేమం, అభివృది గురించి ప్రజలకు వివరించామన్నారు.నిరుద్యోగ యువతకు అండగా!నిలబడుతూ మెగా డీఎస్సీ లో 16.437 పదహారువేల నాలుగు



వందల ముప్పైఏడు,ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేపట్టడం,పెన్షన్ ఒకేసారి1000 పెంచి 4000/-రూపాయలు పెన్షన్ ఇవ్వడం ఒకటైతే! మొదటి నెల ఒక్కొక్కరికి 7000 వేల రూపాయలు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికి వెళ్లి 4.408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనేఒక తిరుగులేని సంక్షేమంచరిత్ర తిరగరాయడం, ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు,కేసాధ్యమనివారు స్పష్టంచేశారు. ప్రతి నెలఒకటో తారీఖునజీతాలు ఇస్తున్నాం.1674.47 కోట్లు,ధాన్యంకొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతను ఆదుకున్నాం.స్థానిక సంస్థలకు రూ 1452 కోట్లు ఇచ్చి పంచాయితీలకు ప్రాణం పోశామని వారన్నారు. ప్రజలకు నిద్రలేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి ప్రజలఆస్తులకు భద్రత కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. 5/బిరూపాయలకే అన్నంపెట్టే 175 అన్న



క్యాంటీన్లు ప్రారంభించడం జరిగిందని అన్నారు.ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఉన్న అన్నీ పంచాయతీలను ఒక తాటి మీదకు తెచ్చి ఒకేసారి గ్రామసభ నిర్వహించి.రికార్డుసృష్టించారని గుర్తుచేశారు. విజయవాడనగరంవరదలలోవిలవిలలాడుతున్నప్పుడు పదిరోజులపాటు బస్సులో ఉండి నిద్రహారాలుమాని ప్రజలకుఓతండ్రిలాకాపాడుకున్నారని వారన్నారు.ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో ప్రజలకు ఇంటింటికీ తిరిగి చెప్పటం జరిగిందని తెలుగుదేశంపార్టీ ప్రజల ఆస్తి అని,ప్రజలకు అన్నీవేళలా తోడుగాఉంటుందనిస్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలోమాజీ జెడ్పీ.టీ.సీ,ముత్యాల రామారావు,అరకుపార్లమెంట్ రైతు విభాగ కార్యదర్శి కోట్ల బాలయ్య,బూత్ కన్వీనర్ రేవు సింహాచలం,స్పెషల్ ఆఫీసర్ కిషోర్ ఏ.పీ.ఎం,గ్రామ సెక్రెటరీ మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యార్థికి
# లాంగ్ జంప్ లో సిల్వర్ మెడల్



రాథోడ్ **(నేటి శుభోదయ):** బోనకల్,సెప్టెంబర్ 20, :- మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ కీ చెందిన విద్యార్థి డి.మధు వర్మ 19వ తేదీ గురువారం హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన తెలంగాణ స్టేట్ జూనియర్ అతేలేటిక్స్ చాంపియన్షిప్లో లాంగ్ జంప్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది.సిల్వర్ మెడల్ సాధించిన మధు వర్మను ఖమ్మం జిల్లా ఆర్సీఓ భూక్యా రాణి,కళాశాల ప్రిన్సిపాల్ సుష్మా అభినందలు తెలియజేశారు.ఇందుకు కృషిచేసిన కళాశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పేరబత్తిన వెంకట్రావుకి అధ్యాపక బృందం అభినందనలు తెలియచేశారు.

# మంత్రి శ్రీధర్ బాబు కు వినతిపత్రం అందజేసిన
## ఆర్జీ- 3 సివిల్ కాంట్రాక్టర్స్





పెద్దపల్లి జిల్లా ప్రతినిది**(నేటి శుభోదయ):** ఆర్ జి త్రీ కాంట్రాక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేశారు. కాంట్రాక్టర్స్ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య కాంట్రాక్ట్ కార్మికుడు డ్యూటీకి రాకపోతే ఆ పెనాల్టీ కాంట్రాక్టర్ బిల్లు నుండి రికవరీ చేసే విధానం రద్దు చేయాలని వారి దృష్టికి తీసుకెళ్లగా మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని కాంట్రాక్టర్స్ తెలియజేశారు. అలాగే సింగరేణి సీ అండ్ ఎండి బలరాం నాయక్ ను మరియు జీఎం సివిల్ సూర్యనారాయణ ను కలిశారు. ఈ కార్యక్రమంలో.. వనం రామచంద్రరావు, డి తిరుపతి, ఎన్.శంకర్, కే సదయ్య, ఎన్ సమ్మయ్య, ఈ ఓదెలు, కే శ్రీనివాస్, కే అశోక్, ఆసం సతీష్, రవి కిరణ్, కే తిరుపతి, కె సతీష్ పాల్గొన్నారు.



# స్వచ్ఛత హి సేవ పై వ్యాసరచన పోటీలు...
## విద్యార్థులకు బహుమతులు అందజేసిన మండల అభివృద్ధి అధికారి,నోడల్ అధికారి.





కేశంపేట్**(నేటి శుభోదయ):** స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని



కేశంపేట,వేముల నర్వ కొత్తపేట,సంతాపూర్,కొనాయి పల్లి పాఠశాలలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంపై స్వచ్ఛత హి సేవ అనే భావన పై పాఠశాల విద్యార్థులకు చిత్ర లేఖనం,వ్యాస రచన పోటీలు నిర్వహించారు.అనంతరం కొత్తపేట జిల్లా పరిషత్ పాఠశాలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి రవిచంద్ర కుమార్ రెడ్డి,నోడల్ అధికారి మరియు ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.అనంతరం కేశంపేట మండల కేంద్రంలో స్వచ్ఛత హి సేవ సెల్ఫీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు,గ్రామ పంచాయతీ అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు...

# బోనకల్ ఏఎస్ఐ సువర్ణ బాబు బదిలీ



రాథోడ్ **(నేటి శుభోదయ):** బోనకల్, సెప్టెంబర్ 20 :- మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న సువర్ణ బాబు బోనకల్ నుంచి వి ఎం బంజరకు బదిలీ అయినట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీపై వెళ్తున్న ఏఎస్ఐ సువర్ణ బాబును ఎస్సై మధుబాబు, పోలీస్ సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మధుబాబు మాట్లాడుతూ.. బోనకల్ పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా విధులు నిర్వహించిన సువర్ణ బాబు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కడగండ్ల మధుబాబు, హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ బాబు, సిబ్బంది రమేష్,జోగయ్య, సాయి, వెంకటేశ్వర్లు, నరసింహారావు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామ పంచాయతీ కో స్టీల్ బ్యాంకు




ముత్తారం మండల ప్రతినిది**(నేటి శుభోదయ):** ముత్తారం మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో ప్లాస్టిక్ ను నియంత్రించేందుకు అధికారులు స్టీల్ బ్యాంకులను ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీలో సమావేశాలు జరిగినప్పుడు టీ, మిఠాయిలు పంచేందుకు ప్లాస్టిక్ వస్తువులను ఉపయోగిస్తున్నారు. అలా ప్లాస్టిక్ పెరిగిపోతుండడంతో దానిని అరికట్టేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. గ్రామపంచాయతీ నిధులతో గ్లాసులు, పళ్లెలు, చెంచాలు ఇతర వస్తువులను కొనుగోలు చేశారు. ఆయా గ్రామ పంచాయతీల్లో శుక్రవారం వాటిని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ సతీష్ కుమార్, ఎంపీవో కిరణ్, గ్రామ కార్యదర్శి నరేష్, మండల కంప్యూటర్ ఆపరేటర్ సతీష్, గ్రామ కారోబార్ రజనీకాంత్ మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుపతిలో లడ్లు వ్యవహారంపై సిబిఐతో విచారణ జరిపించాలి,,,

## జగన్ చెప్పేవన్నీ అబద్ధాలే,, కమిషన్ల కోసం వైసిపి ప్రభుత్వం జంతువుల కొవ్వుతో లడ్లు? చంద్రబాబు 100 రోజుల పాలనల్లో ప్రజలు ఆనందంగా ఉన్నారు,,, టిడిపి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ....

## జంతువుల కొవ్వు ఉపయోగించి భక్తుల మనోభావాలు దెబ్బతీసిన వారిని శిక్షించాలి ...



విజయవాడ **(నేటి శుభోదయ):** ప్రపంచంలో అత్యంత పవిత్రంగా భావించే తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డూ తయారీలో జగన్ ప్రభుత్వం కమిషన్ల కోసం జంతువుల కొవ్వు పదార్థాలతో కలిపిన నెయ్యిని తెప్పించి లడ్లు తయారు చేశారని ఆ లడ్లు వ్యవహారంపై సిబిఐతో విచారణ జరిపించాలని. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ డిమాండ్ చేశారు. విజయవాడలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జరిగిన తిరుమలలో శ్రీవారి లడ్ల ప్రసాదాన్ని జగన్ కల్తీ చేశాడని పవిత్రమైన శ్రీవారి ప్రసాదములో కల్తీ నెయ్యి వాడారని కోట్లాదిమంది భక్తుల మనోభావాలను జగన్ దెబ్బతీశాడని ఆయన ఆరోపించారు జగన్ పాలనలో లడ్డు ప్రసాదంలో నాణ్యత లోపించిందని దీనిపైన ల్యాబ్ ఇచ్చిన నివేదికల ప్రకారం కల్తీ నెయ్యి వాడారని తెలిసిందని ఆయన ఆరోపించారు స్వచ్ఛమైన నెయ్యి ధర ఎక్కువగా ఉంటుందని తక్కువ ధరకు నెయ్యి వస్తుందని తప్పు వస్తుందని జంతువుల కొవ్వు పదార్థాలు కల్పించిన నెయ్యిని ఎలా కొంటారని ఆయన ప్రశ్నించారు ప్రజల మనోభావాలకు ఎవరు చెలగాటమాడవద్దని తిరుపతిలో లడ్డు వ్యవహారం పైన విచారణ జరిపించి లడ్డు కల్తీ కి పాల్పడిన వారు ఎంతటి వారైనా వారిపై చర్య తీసుకోవాలని వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని కమిషన్ల కోసం వైసీపీ నేతలు లడ్లు నాణ్యతలో రాజీ పడ్డారని జంతువుల కొవ్వు ఉపయోగించి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని ఆయన ఆరోపించారు పరమ పవిత్రమైన తిరుపతిలో ఇలాంటి ఘోరా అపచారానికి పాల్పడిన నీచులపైన కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు శ్రీవారి ఆలయ ప్రతిష్టకు భంగం కలిగించిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని భక్తుల మనోభావాలు భంగం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు తిరుమల లడ్డులో జంతువుల కొవ్వు కలిపారని దేవుడి దగ్గర జగన్ టీటీడీ మాజీ చైర్మన్ సుబ్బారెడ్డి రాజకీయాలు చేశారని ఆయన విమర్శించారు తిరుమల పవిత్రులను కాపాడేందుకు తమ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు తమ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామని జగన్ చెప్పేవి అన్నీ కూడా అబద్ధాలేనని ఆయన చెప్పారు కోట్లాదిమంది భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా కల్తీ నెయ్యిని లడ్డులో వాడటం దుర్మార్గమని ఆయన అన్నారు వైసిపి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిందని ఆయన ఆరోపించారు గత జగన్ పాలనలో తిరుమలలో దేవుడి ప్రసాదమైన లడ్లలో జంతువులకు పదార్థాలు కలిపి నెయ్యితో తయారు చేశారని ఆయన ఆరోపించారు గత ప్రభుత్వంలో కమిషన్ల కోసం రాష్ట్రంలో ఇతర దేశాలు ఇతర రాష్ట్రాల నుండి జంతువులను కొవ్వు పదార్థాలతో కలిపి నెయ్యిని తెప్పించే లడ్డులు తయారు చేశారని ఆయన విమర్శించారు 2023 ఫిబ్రవరిలో అప్పటి వరకు ఉన్న సరఫరాదారులు కాదని, 2023 ఫిబ్రవరిలో మహారాష్ట్రలోని అహమ్మద్ నగర్ కు చెందిన మల్ గంగ మిల్క్ అండ్ ఆగ్రో ప్రోడక్ట్ నుండి ఎవరు ఇవ్వని తక్కువ ధరకు నెయ్యి ఇస్తున్నారని అని చెప్పి వారిపై 10 లక్షల టన్నుల నెయ్యి ఆర్డర్ ఇచ్చారని ఇది వాస్తవం కాదా ? అని ఆయన ప్రశ్నించారు తిరుమలలో లడ్లపై కొంతకాలంగా ఫిర్యాదులే వస్తున్నాయని లడ్డు నాణ్యత ఉండాలంటే నెయ్యి నాసిరకంగా ఉందని కాంట్రాక్టర్లు బహిరంగ చెప్తున్నారని ఆయన తెలిపారు నెయ్యి నాణ్యత పై అధికారులు గతంలో పరీక్షలు చేయలేదని వైసీపీలో టిటిడి లో ఫుడ్ సేఫ్టీ అధికారులను అనుమతించే వారు కాదని . కొండ కింద నుంచి ముడి పదాల నాణ్యతను సరఫరా చేసేవారని తమ ప్రభుత్వం వచ్చాక ఫుడ్ సేఫ్టీ అధికారులు వచ్చిన తర్వాత మాత్రమే ఫుడ్ సేఫ్టీ అధికారులకు కొండపైకి అనుమతి లభించిందని ఆయన తెలిపారు చంద్రబాబు 100 రోజులు పాలనపై ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని తమ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల అమలు చేశామని జగన్ పాలనలో మూసివేసిన అన్నా క్యాంటీన్లను తెరిపించే పేదలకు ఐదు రూపాయలకే భోజనం పెడుతున్నామని తమ ప్రభుత్వం పై జగన్ విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు జగన్ పాలనలో ఉద్యోగులకు జీతాలు ఒకటో తారీకు వచ్చాయి కాదని జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి చంద్రబాబును విమర్శించటం దుర్మార్గం అన్నారు జగన్ రాష్ట్రాన్ని నాశనం చేసి చంద్రబాబు ఏమి చేయలేదని పచ్చి అబద్ధాలు చెప్పటం సిగ్గుచేటు అన్నారు జగన్ పాలనలో పరదాలు కట్టేవారని చెట్లు నరికే వారిని చంద్రబాబు పాలనలో చంద్రబాబు ప్రజలలో ఉండి ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ పాలన చేస్తున్నారని. సంక్షేమ పథకాల్లో పేదలకు అందించడంలోచంద్రబాబు దూసుకుపోతున్నారని ఆయన తెలిపారు ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రతినెల తేదిన పేదల సేవలో కార్యక్రమాలు పేదల ఇళ్లకు ఎమ్మెల్యేలు కలెక్టర్లు అధికారులు వెళుతున్నారని పేదల కష్టాలు తెలుసుకొని వారికి సహాయము ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు పేదలకు చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్ నుండి పింఛను పేదలకు అందిస్తున్నామన్నారు జగన్ దుర్మార్గంగా చంద్రబాబును విమర్శించటం సిగ్గుచేటు అన్నారు గతంలో శ్రీవారి చారిత్రక ఆభరణాలను దొంగిలించి వాటిస్థానంలో నకిలీలు పెట్టిన దుర్మార్గులపై చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇప్పుడు శ్రీవారికి పెట్టే మహా నైవేద్యంలో జంతువులకొవ్వుతో ఎముకలతో వ్యర్థాలతో తయారుచేసిన నూనెతో, చేపల నుండి తీసిన నూనెతో లడ్లు తయారుచేసి శ్రీవారికి అయిదేళ్లపాటు నైవేద్యాలు పెట్టారని వారిపై చర్యలు తీసుకుని వారిని అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు లడ్డూలను ప్రసాదంగా అమాయక భక్తులకు అమ్మి సొమ్ముచేసుకుని దోచుకున్నారని ఆయన ఆరోపించారు, జంతువుల కొవ్వు పదార్థాలతో కలిపిన నెయ్యితో తయారు చేసే లడ్లను తయారు చేసినా దుర్మార్గులను పశువులతో కూడా పోల్చడానికి ఏమాత్రం వీల్లేని ఆయన విమర్శించారు

# ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ లో శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

## మంత్రి కి పాలాభిషేకం చేసిన ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

ముత్తారం మండల ప్రతినిది**(నేటి శుభోదయ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఇంటింటికి ఫైబర్ కేబుల్ ఇంటర్నెట్ కల్పించే కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలో. మూడు గ్రామాలను ఎంపిక చేయడం అందులో అడవి శ్రీరాంపూర్ గ్రామాన్ని ఎంపిక కావడానికి కృషిచేసిన ఐటీ పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కి ధన్యవాదాలు తెలుపుతూ ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరీ సదానందం మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజిద్ పాషా,సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, మాజీ ఎంపీటీసీ దొడ్డ గీతారాణి, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్ యాదవ్, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, తాజా మాజీ సర్పంచులు. తూటీ రజిత రఫీ, శ్రీనివాస్,సంపత్ రావు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ కోలా విజయ్,చాంద్ పాషా,లకం



ప్రభాకర్,బియ్యాని శివకుమార్, బియ్యాని రాజబాబు మండల రవీందర్. గట్టు సదయ్య. ఆకోజ్ అశోక్. నాంసాని సదయ్య. తుమ్మల సదయ్య. జంగ సమ్మయ్య. బొనగాని రమేష్. తోడేటి శశి కుమార్. అణవేన తిరుపతి. గోస్కుల రమేష్. బర్ల రాజు. బందెల మల్లయ్య. రామ్ రాజయ్య. మారుపాక మధుకర్. కరుణాకర్. సతీష్. సల్పాల తిరుపతి. సందెల సదయ్య. మాదాసి రవి. మూగ సంపత్. చొప్పరి రోషాలు. రాజయ్య. తోట గట్టయ్య. ఉప్పు స్వామి. పునగుర్తి గట్టయ్య. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే ఎర్రజెండా బాట పట్టాలి

## మార్క్సిజమే ప్రతి సమస్యకు పరిష్కారం
## సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు
## అట్టహాసంగా ప్రారంభమైన సిపిఎం శాఖ మహాసభలు




ఖమ్మం**(నేటి శుభోదయ):** ప్రతినిధిలిఖమ్మం త్రీ టౌన్ , ప్రజా సమస్యల పరిష్కారం కావాలంటే ప్రతి ఒక్కరు ఎర్ర జెండా బాట లో నడవాలని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు గారు పిలుపునిచ్చారు స్థానిక ఖమ్మం త్రీ టౌన్ లో ఆదిలక్ష్మి కోల్డ్ స్టోరేజ్ లో 29వ డివిజన్ , మిర్చి ఎగుమతి, కోల్డ్ స్టోరేజ్ శాఖల మహాసభలు మేడబోయిన లింగయ్య ,మీనాల మల్లికార్జున్, ఎచ్చ బుజ్జి,ఎచ్చ పిరయ్య అధ్యక్షతన ప్రారంభమైనాయి ఈ మాసభల



ప్రారంభానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు గారు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు కనీసం పాలక పార్టీలు వారు సమస్యల వైపు కనీసం కన్నెత్తి చూడటం లేదని చెప్పారు ఎర్రజెండా పార్టీ మాత్రమే ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజల పట్ల నిలబడుతుందని తెలిపారు సిపిఎం పార్టీ ప్రజలకు ఎక్కడ ఏ సమస్య వచ్చిన ముందు ప్రజల పక్షాన నిలబడుతుందని వివరించారు ఈ దేశంలో విద్యార్థులు యువకులు మహిళలు రైతు కార్మికులు కష్టజీవుల పక్షాన న్యాయం కోసం నిలబడుతుందని తెలిపారు ఏ సమస్యలు పరిష్కారం కావాలని సిపిఎం నిర్వహించే పోరాటాలు ప్రజలు పాల్గొని సమస్యలు పరిష్కరించే దానికోసం అందరూ కలిసి రావాలని అని ఈ సందర్భంగా తెలిపారు అనంతరం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ గారు మాట్లాడుతూ సిపిఎం పార్టీ మహాసభలు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయని ఈ మహాసభలు గ్రామం ,వార్డు, స్థాయి నుంచి, మండలం, జిల్లా, రాష్ట్రం, జాతీయ,స్థాయిలో జరుగుతాయని గత మూడు సంవత్సరాలుగా పార్టీ చేసిన కార్యక్రమాలు, నిర్మాణం సమీక్షించుకొని భవిష్యత్తులో మరింత ముందుకు పోవడం కోసం అనేక చర్చలు ఈ మహాసభలో జరుగుతాయని భవిష్యత్తులో పార్టీ బలోపేతం కోసం చర్చలు జరుగుతాయని ఆయన తెలిపారు మహాసభల లో నూతన శాఖ కార్యదర్శులు గా 29వ డివిజన్ శాఖ కార్యదర్శిగా నూకల నాగేశ్వరరావు, మిర్చి ఎగుమతి శాఖ కార్యదర్శి ఎచ్చు బుజ్జి, కోల్డ్ స్టోరేజ్ శాఖ కార్యదర్శిగా మీనాల మల్లికార్జున్, ఏకగ్రీవ గా ఎన్నిక కావడం జరిగింది ఈ మహాసభ లో పాల్గొన్న నాయకులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ రావు, సీనియర్ నాయకులు బండారు యాకయ్య గారు, కార్యదర్శి వర్గ సభ్యులు శీలం వీరబాబు, నూకల నాగేశ్వరరావు, పి స్వామి, నల్లమాస వీరస్వామి, కుర్ర రవి తదితరులు పాల్గొన్నారు

# ఓడేడు గ్రామంలో పర్యటించిన ముత్తారం మండల వ్యవసాయ అధికారి



ముత్తారం మండల ప్రతినిధి(**నేటి శుభోదయ**): ముత్తారం మండలం ఓడెడ్ గ్రామంలోని వరి పంట పొలాలను పరిశీలించిన ముత్తారం మండల వ్యవసాయ అధికారి అనూష . రైతులకు పంట పొలాలపైన అవగాహన కల్పిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మరియు మోతాదు కంటే ఎక్కువ నత్రజని ఎరువుల వాడకం వల్ల వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు ఆశించడం జరుగుతుందని తెగులు ఎక్కువగా ఉంటే నత్రజని ఎరువులు తాత్కాలికంగా ఆపివేయాలి అని అదేవిధంగా పొలం నుంచి నీటిని రెండుసార్లు పూర్తిగా బయటకు పంపాలి, తెగులు వ్యాప్తిని అరికట్టడానికి అగ్రి మైసిన్ 0.4 గ్రాములు లీటర్ నీటికి లేదా ప్లాంటమైసిన్ 0.2 గ్రాములు లీటర్ నీటికి ఐదు నుంచి ఏడు రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించడం జరిగింది. అదేవిధంగా ఇప్పుడే కొన్ని పొలాలలో సుడిదోమను గుర్తించడం జరిగింది తొలి దశలో ఎసిఫేట్ 1.5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మనీషా, ఓడేడు గ్రామ రైతులు పాల్గొన్నారు

## నేవీ అధికారులు నివాసితుల ప్రదేశంలో కొండ చిలువ పాము హల్చల్



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): నేవీ అధికారులు నివాసితుల ప్రదేశంలో నాలుగున్నర అడుగుల కొండచిలువ పాము హల్చల్ వివరాలు ఈ విధంగా ఉన్నాయి. విశాఖ జిల్లా పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం నౌసన భాగ్ లో వాహనాలు పార్కింగ్ చేసే ప్రదేశం పక్కన శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో కొండచిలువ పాముని చూసి భయభ్రాంతులకు గురయ్యారు స్థానికులు. వెంటనే నేవీ అధికారులు స్థానికంగా ఉన్న స్నేక్ క్యాచర్ నాగరాజు కి సమాచారం ఇవ్వగా ఆయన వచ్చి పామును పట్టుకోవడంతో ఊపిరి పీల్చుకున్నారు స్థానిక ప్రజలు. అనంతరం పాములు పట్టే నేర్పరి మాట్లాడుతూ పాములు వన్యప్రాణులు కనిపిస్తే వెంటనే చంపకండి మాకు సమాచారం ఇవ్వండి వాటిని సంరక్షించే బాధ్యత మాది అని ఆయన కొనియాడారు. o91 75691 35128 ఈ నెంబర్ కి సమాచారం ఇస్తే విశాఖపట్నం పరిధిలో ఎక్కడికైనా వచ్చి పాముని పట్టుకుంటామని ఆయన తెలియజేశారు.

## కళ్యాణం కమనీయం శివపార్వతుల కళ్యాణం

### వైభవంగా కొనసాగుతున్న చండీ సహిత సుదర్శన యాగం



విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): ఎన్ని దుర్గ మాంబ ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న చండీ సహిత సుదర్శన యాగం మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా శుక్రవారం మహా రుద్రాభిషేకం తో



పాటు గోవు విశిష్టతను తెలియజేస్తూ పూజ చేయించారు. సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. సాయంత్రం అత్యంత వైభవంగా శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. బ్రహ్మశ్రీ రేజేటి రామాచార్యులు, సుసరాపు చంద్రశేఖర శర్మ, జోష్యుల గోపి బాబు ఆధ్వర్యంలో ఈ కళ్యాణ కమనీయంగా సాగింది. భక్తులు ఈ కళ్యాణాన్ని వీక్షించి తరించారు. అనంతరం ప్రసాద వితరణ చేపట్టారు.

## ఓడెడ్ లో వైద్య శిబిరం నిర్వహణ



ముత్తారం మండల ప్రతినిధి(**నేటి శుభోదయ**): ముత్తారం మండలం ఓడెడ్ గ్రామం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా అమరేందర్ రావు గ్రామం లో జ్వరాలు వస్తున్నాయి అని తెలిసి తన సిబ్బంది తో కలిసి గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. వైద్యాధికారి అమరేందర్ రావు మాట్లాడుతూ ఓపీ గా 106 మందికి చూడగా 8 మందికి మామూలు జ్వరాలు ఉండగా బాడీపైన్స్ 68 .బాక్ పెయిన్ 8. కోల్డ్ 6. కఫ్ 9. ఉండగా వ8 మందికి రక్తనమూనాలు తీయగా . షుగర్ టెస్టు 32. చూడడం తో పాటు అందరికీ ఆరోగ్య విద్యా బోధన పరిసరాల పరిశుభ్రత మీద అవగాహన కల్పించడం తో పాటు శానిటేషన్ . దోమల నివారణ వ్యక్తిగత పరిశుభ్రత పరిరక్షణ గురించి అవగాహన కల్పిస్తూ. మందులు ఇవ్వడం జరిగినది. దీనిలో. పిహెచ్ఎన్ గ్రెసిమని . హెల్త్ అసిస్టెంట్ స్. పి శ్రీనివాస్ . ఎం శ్రీనివాస్ . ఎంఎల్హెచ్పి. దీప్తి . ఎఎన్ఎం. సునీత . సుజాత. సరిత . ఉన్నారు.

## జిల్లాలో ముగిసిన రాష్ట్ర గవర్నర్ పర్యటన

### ఘనంగా వీడ్కోలు పలికిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు,అధికారులు





విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ విశాఖ జిల్లాలో రెండు రోజుల పర్యటన శుక్రవారంతో ముగిసింది. ఏయూలో ఏర్పాటుచేసిన దివ్య కళా మేళా ప్రారంభోత్సవం కోసం గురువారం రాష్ట్ర గవర్నర్ జిల్లాకు విచ్చేసిన సంగతి విదితమే. పర్యటన ముగియడంతో విశాఖ విమానాశ్రయంలో శుక్రవారం సాయంత్రం ఆయనకు కేంద్ర, రాష్ట్ర మంత్రులు అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత భాగ్చి, జీవిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్, రెవిన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్, పోలీస్, ఎయిర్ పోర్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# 29 వార్డ్ లో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో పాల్గొన్న

### స్థానిక దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ కార్యక్రమంలో పాల్గొన్న , టీడీపీ ఇన్చార్జి సుధాకర్ జోనల్ కమిషనర్ నాయుడు , పార్టీ శ్రేణులు





విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): విశాఖపట్నం జిల్లా టౌన్ 29 వార్డ్ దండు బజార్ లో ఇది మంచి ప్రభుత్వం ఈ కార్యక్రమంలో గౌరవ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్



పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజలకు కలిగిన లబ్ధిని అదేవిధంగా రాబోయే రోజులలో జరిగే అభివృద్ధి పై పలు అంశాలను ప్రజలకు వివరించారు. 100 రోజులలో ప్రజల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరిచిన సిఎం, డిప్యూటీ సిఎం వారికి ధన్యవాదాలు తెలిపారు. సంక్షోభం లో ఉన్నప్పటికీ అభివృద్ధి లో ముందుకు వెళు న్నామని అన్నారు. అనంతరం ప్రజల వద్దకు స్వయంగా వెళ్లి కరపత్రాలను అందజేశారు. రానున్న కాలంలో దక్షిణ నియోజకవర్గం లో చేపట్టబోయే అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. అనంతరం విజయవాడ లో వరద బాధితులకు సహాయ సహకారాలు అందించిన ప్రభుత్వ సిబ్బందిని సన్మానించారు. అన్న క్యాంటీన్లు ప్రారంభం, ఉద్యోగస్తులకు జీతాలు, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ ,పంచాయతీ అభివృద్ధి వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అతి తక్కువ కాలంలో చేపట్టిన ఘనత కూటమి ప్రభుత్వానిది అని అన్నారు. కార్యక్రమంలో టిడిపి సౌత్ ఇంచార్జ్ సుధాకర్ , జోనల్ కమిషనర్ నాయుడు , జనసేన పార్టీ సౌత్ ఇంచార్జ్ శివప్రసాద్ రెడ్డి , బిజెపి నాయకులు రామ్ కుమార్ , స్థానిక కార్పొరేటర్ నారాయణ, మాజీ కార్పొరేటర్ అనురాధ,కూటమి వార్డు అధ్యక్షులు గణేష్, శ్రావణ్ ,శేఖర్ , ఏపిడి పుణ్యవతి , టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

# అట్టహాసంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

### అత్యధిక మెజార్టీ ఇచ్చారు అభివృద్ధి చేసి చూపిస్తా హోం మంత్రి వంగలపూడి "అనిత

విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): అనకాపల్లి జిల్లా పాయకరావుపేట రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం పాయకరావుపేట నియోజకవర్గంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించారని గుర్తు చేసుకున్నారు. వందరోజుల పాలనపై ఇది మంచి ప్రభుత్వం అని కార్యక్రమం నిర్వహిస్తున్నామని,ఒక పండగ వాతావరణంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించాలని సూచించారు.గతంలో ఫించను విషయంలో వృద్ధులను రోడ్లపై నిలబెట్టారని, వాలంటీర్ లేకపోతే ఫించన్లు పంపిణి చేయలేమనే భావనలో గతంలో అధికారులు ఉన్నారన్నారు. ఇప్పుడు సచివాలయం సిబ్బంది ఒక్కరోజులో 90 శాతం ఫించన్లు ఇస్తున్నారని చెప్పారు. ఆదివారం సెలవు వస్తే,శనివారమే ఫించన్ పంపిణి చేసారని గుర్తుచేశారు. ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ ను రద్దు చేయడమే కాకుండా పోలవరం ప్రాజెక్ట్ కు అత్యధిక నిధులు తీసుకువచ్చిన ఘనత ఎన్డియే కూటమిది అన్నారు. పాయకరావుపేట మేజర్ పంచాయితీకి అన్నా క్యాంటీన్ మంజూరు చేస్తామని,సీఎం హామి ఇచ్చారని,రేషన్ డిపోలో పంచధార ఇవ్వమని చంద్రబాబు అధికారులను ఆదేశించారని తెలిపారు. గత ప్రభుత్వంలో పంచాయితీలను భ్రష్టు పట్టించారని ఆవేదన వ్యక్తం చేసారు. గ్రామ పంచాయితీలకు పూర్వ వైభవం తీసుకువస్తున్నామని స్పష్టం చేసారు. ప్రతీ గ్రామంలో సమస్యలు



పరిష్కరించే దిశగా,గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని, సోమవారం ఫిర్యాదుల బాక్స్ లు ప్రారంభిస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం- ప్రజా ప్రభుత్వమని, ప్రతి పౌరుడు గౌరవంగా జీవించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. విజయవాడ వరదలలో 74 సంవత్సరాల వయస్సులో చంద్రబాబు నాయుడు గారు ఎంతో కష్టపడ్డారని, ప్రజల కోసం నిత్యం ఆలోచించే నాయకుడు చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వం గ్రామ వాలంటీర్లను 2023 తర్వాత రెన్యువల్ చేయలేదని, మొన్న క్యాబినెట్ లో చర్చ జరిగిందని, త్వరలోనే గ్రామ వాలంటీర్లకు న్యాయం చేస్తామని చెప్పారు. ఎన్డియే కూటమి ప్రభుత్వం వందరోజులు పూరైన సందర్భంగా నక్కపల్లి మండలం సారిపల్లిపాలెం మంత్రి నివాసం వద్ద హోం మంత్రి వంగలపూడి అనిత కేక్ కట్ చేసి,శుభాకాంక్షలు తెలిపారు.రానున్న రోజుల్లో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం కేసులో విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు సంచలన తీర్పు

**నిందితుడికి 20సం.ల కఠిన కారాగార శిక్ష మరియు రూ.10,000/- జరిమానా , బాధితురాలికి ప్రభుత్వం నుండి రూ.5,00,000/- నష్ట పరిహారంగా ఇవ్వాలని తీర్పు వెలువరించిన న్యాయస్థానం.**

విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): విశాఖపట్నం జిల్లా 2023 సంవత్సరం నందు బాధిత బాలిక మామ అయిన నిందితుడు గుడ్ల వెంకట రమణ , బాధిత బాలిక (14 సంవత్సరాలు) ఉంటున్న నివాసానికి వెళ్లి, ఆమె గురించి యజమానిని అడిగాడు. ఆ సమయంలో ఆమె దుకాణానికి వెళ్ళినది అని చెప్పగా, అక్కడికి వెళ్లి, బాధిత బాలిక ను బలవంతంగా తీసుకెళ్లి పెద గంట్యాడ గ్రామ శివారులోని ఓ షెడ్డులో రాత్రంతా ఉంచి బలవంతంగా లైంగిక దాడికి పాల్పడ్డాడు. శుక్రవారం ఈ కేసులో విశాఖపట్నం గౌరవ స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి శ్రీ ఆనంది వారు న్యూ పోర్టు పోలీసు స్టేషన్, Cr.No.37/2023 U/sec 376(2)(f)(3),342, 323 IPC, సెక్షన్ 6 r/w 5(n) పోకసో యాక్ట్ నందు విచారణ ముగిసిన తర్వాత నిందితుడు గుడ్ల వెంకట రమణ(30yrs) కు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000/- జరిమానా, బాధితురాలికి ప్రభుత్వం నుండి రూ.5,00,000/- నష్ట పరిహారంగా ఇవ్వాలని తీర్పు వెలువరించిన గౌరవ న్యాయస్థానం.

## 28న మన ఇల్లు - మన గౌరవం పేరుతో ప్రత్యేక సదస్సులు

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



విశాఖపట్టణం జిల్లా (**నేటి శుభోదయ**): ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్, గ్రామీణ పథకంలో లబ్ధిదారులను చైతన్య పరుస్తూ సెప్టెంబర్ 28వ తేదీన ఆయా లేఅవుట్ల పరిధిలో మన ఇల్లు - మన గౌరవం పేరుతో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం జీవీఎంసీ మీటింగు హాలులో జరిగిన మన ఇల్లు - మన గౌరవం ప్రాథమిక సమావేశంలో కార్యక్రమ షెడ్యూల్ ను వివరించారు. పీఎం ఆవాస్ యోజన 1.0లో భాగంగా రాష్ట్రంలో మంజూరైన వాటిలో లక్షల ఇళ్లను మార్చి 2025 నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యానికి అనుగుణంగా అందరూ పని చేయాలన్నారు. దీనిలో భాగంగా ఈ నెల 24 లేదా 25వ తేదీన లేఅవుట్ స్థాయి, గ్రామ స్థాయి అధికారులతో మండల, జోనల్ స్థాయి అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని సూచించారు. 26వ తేదీన గ్రామ స్థాయి అధికారులు లేఅవుట్, కార్యదర్శి స్థాయి అధికారులతో, క్షేత్రస్థాయి సిబ్బంది, సెర్ప్ సిబ్బందితో సమావేశం పెట్టి ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన వివిధ అంశాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసుకుంటూ ఈ నెల 28వ తేదీన అన్ని లేఅవుట్ల పరిధిలోని లబ్ధిదారులతో మన ఇల్లు - మన గౌరవం పేరుతో ప్రత్యేక సదస్సులు నిర్వహించాలని చైతన్యం తీసుకురావాలని.. ఇళ్ల నిర్మాణాల ప్రగతిలో మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ నిర్దేశించారు.

## జోన్ -2 జెడ్ సి సింహాచలం కు అభినందనలు తెలిపిన తిలక్



విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): జీవీఎంసీ జోన్ -2 జోనల్ కమిషనర్ గా ఇటీవల నియమితులైన సింహాచలంను శుక్రవారం ది కన్స్యూమర్ రైట్స్ ఫోరం దక్షిణ భారత విభాగం కోఆర్డినేటర్, ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ నగర ప్రధాన కార్యదర్శి ఎం వి ఎస్ జి తిలక్ కలసి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో శుక్రవారం అభినందనలు తెలిపారు. జోనల్ కమిషనర్ గా నియమితులైన సింహాచలం గతంలో జోన్-5 జోన్ -6 కమిషనర్ గా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ జీవీఎంసీలో పలు విభాగాల్లో విధులు నిర్వహించిఎంతో అనుభవం కలిగిన సింహాచలం విధి ర్వహణలో నిబద్ధత, అంకితభావంతో అందరి ఆదరాభిమానాలు పొందారని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలు అధిష్టించాలని కోరుకుంటున్నానని తిలక్ ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమం లో వెంకట నాయుడు హేమ కుమార్ లు పాల్గొన్నారు..

## నిలిచిపోయిన అభివృద్ధిని తిరిగి పునరుద్ధరిస్తున్నాం

### "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో రెండు నియోజకవర్గాల్లోవర్గాల్లో పాల్గొన్న ఎంపీ శ్రీభరత్



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే శ్రీమతి కోళ్ల లలిత కుమారి మరియు ఎమ్మెల్యే శ్రీ విష్ణు కుమార్ రాజు వారితో కలిసి "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో శుక్రవారం శృంగవరపు కోట నియోజకవర్గంలో మరియు విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా, ఎంపీ శ్రీభరత్ రాష్ట్రంలో నిలిచిపోయిన అభివృద్ధిని తిరిగి పునరుద్ధరించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రస్తావించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా, ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. "మా ప్రభుత్వ పథకాలను దశలవారీగా అమలు చేయడం ద్వారా, అభివృద్ధి మరియు ప్రగతి రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం," అని శ్రీభరత్ చెప్పారు. ఈ 100 రోజుల్లో కొత్త ప్రభుత్వానికి చెందినటువంటి కీలక చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు, ప్రజల సంక్షేమాన్ని మెరుగుపరచేందుకు అనేక ప్రారంభాలు ఇప్పటికే సానుకూల ఫలితాలను ఇస్తున్నాయి అని ఆయన అన్నారు..

## తిరుమల లడ్డు పవిత్రత ను గత ప్రభుత్వం దెబ్బతీసింది

### నందిని సంస్థ ను ఎందుకు పక్కకు తప్పించారో చెప్పాలి - ఎంపీ శ్రీభరత్ తిరుపతి తరహా ఘటనలతో మిగిలిన ఆలయాల్లో కూడా పరిక్షలు జరపాల్సిన పరిస్థితి ఉంది. - ఎంపీ శ్రీభరత్



విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): విశాఖపట్నం తిరుమల లడ్డూల నాణ్యతపై తీవ్రమైన ఆరోపణలు వచ్చిన నేపధ్యంలో, విశాఖపట్నం ఎంపి శ్రీభరత్ ఆందోళన వ్యక్తం చేస్తూ, తిరుమల పవిత్రత ను వైసీపీ ప్రభుత్వం దెబ్బతీసింది అని పేర్కొన్నారు.. "నేషనల్ డైరీ రిపోర్ట్ ఆధారంగా ఐదు వేర్వేరు పరీక్షలు చేయగా, లడ్డూల్లో స్వచ్ఛమైన నెయ్యి కాకుండా పామాయిల్ మరియు ఇతర నూనెలు వాడినట్లు తేలింది. ఇది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే విషయం," అని శ్రీభరత్ పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో నందిని సంస్థ ద్వారా లడ్డూల తయారీకి అవసరమైన నెయ్యి సరఫరా చేయడాన్ని అడ్డుకోవడం ఈ పరిస్థితికి దారితీసిందని ఆయన ఆరోపించారు. " వైసిపి ప్రభుత్వం పెద్దలు దీనిపై సమాధానం చెప్పాలి. ఇది చాలా దురదృష్టకర పరిణామం. సీబీఐ విచారణ జరిపితే నిజాలు బయటకు వస్తాయి," అని ఆయన చెప్పారు. ప్రభుత్వ మార్పు అనంతరం ఈ విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో కేవలం తప్పులు చేయడమే కాదు, ఆ తప్పులను దాచిపెట్టే ప్రయత్నాలు కూడా జరిగాయని విమర్శించారు. "తిరుపతి తరహా ఘటనలతో మిగిలిన ఆలయాల్లో కూడా పరిక్షలు జరపాల్సిన పరిస్థితి ఉంది," అని శ్రీభరత్ వ్యాఖ్యానించారు

## వీధి లైట్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

### 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత

### జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ పి.సంపత్ కుమార్ కు వినతి



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** విశాఖపట్నం జిల్లా టౌన్ మధురవాడ జీవీఎంసీ 5వ వార్డ్ పరిధిలో వీధిలైట్లు లేక, వెలగక ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని,నగర శివారు ప్రాంతాలు అయిన కొండవాలు ప్రాంతాలలో చాలా చోట్ల కరెంట్ స్తంబాలకు వీధి దీపాలు లేక ప్రజలు రాత్రి సమయాల్లో చాలా అవస్థలు పడుతున్నారుని, కొత్త విద్యుత్ స్తంభాలకు వార్డు మొత్తంగా దాదాపు 70వాట్స్ లైట్లు: 80, 40వాట్స్ లైట్లు: 30,20 వాట్స్ లైట్లు:200 అమర్చవలసి ఉందని వివరించారు. సంబంధిత అధికారులను ఆదేశించి త్వరితగతిన వీధి దీపాలు మంజూరు చేసి ప్రతీ స్తంభానికి వీధి దీపాలు అమర్చే విధంగా చర్యలు చేపట్టగలరని జీవీఎంసీ కమిషనర్ పి సంపత్ కుమార్ ను కార్పొరేటర్ మొల్లి హేమలత కోరారు.మరియు పి.పి-1,పి.పి-2,ఎన్.టి.ఆర్ హుద్ హుద్ కాలనీ, మారికవలస జే.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్. కాలనీ,వై.ఎస్.ఆర్.కాలనీ, రాజీవ్ గృహకల్ప కానీలలోని ప్రధాన కూడళ్లలో ప్రజల రాకపోకలకు అనువుగా 5 రింగ్ పోల్ విద్యుత్ స్తంబాలు ఏర్పాటుకు సహకరించి 5వ వార్డు అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.

## ముఖ్యఅతిథిగా 74 వ వార్డు కార్పొరేటర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశి రెడ్డి

### భారీ అన్నసంతర్పణ సుమారు 10,000 మంది

### సిద్దేశ్వరం యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** విశాఖపట్నం జిల్లా గాజువాక పెదగంట్యాడ సిద్దేశ్వరం గ్రామంలో యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుమారు పదివేల మందికి అన్నసంతర్పణ జరిగినది దీనికి ముఖ్యఅతిథిగా 74 వ వార్డు కార్పొరేటర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశి రెడ్డి పాల్గొని ముందుగా గణపతి దేముడిని పూజించుకొని అనంతరం అన్నసంతర్పణ ప్రారంభోత్సవం చేసి వంశి రెడ్డి మాట్లాడుతూ సిద్దేశ్వరం గ్రామంలో ప్రతి సంవత్సరం అన్నసంతర్పణ అయితేనేమి కుంకుమ పూజలు దీపారాధనలు మన గాజువాక నియోజకవర్గానికే భారీగా చేస్తున్నారు భక్తుల్ని ఉత్సాహపరిచి ఆలికి అనుకూలంగా అన్ని ఏర్పాట్లు చేసి పూజా కార్యక్రమాలు చక్కగా చేస్తున్నారు. 10.000 మందికి అన్నసంతర్పణ అంటే ఆశ మాస కాదు ప్రతి సంవత్సరం ఊరేగింపు కూడా భారీ సంఖ్యలో ఊరేగించి అణుపు కార్యక్రమం చేస్తున్నారు. గణపతి లడ్డు కూడా ప్రతి సంవత్సరం 50.000 కి పైగే పాట అవుతుంది ఇలా చేయడం నాకు ఎంతో సంతోషంగా ఉంది ప్రతి సంవత్సరం సిద్దేశ్వరం యూత్ ఇలాగే చేయండి నా పూర్తి సహకారం మీకు ఉంటాయని తెలుపుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో సిద్దేశ్వరం యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్. గ్రామ పెద్దలు. రామాలయం కమిటీలు. మహిళలు. యువకులు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పోలీసు సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు

### పోలీస్ గ్రీవెన్స్ డే" నిర్వహించిన జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఐపీఎస్.



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** అనకాపల్లి జిల్లా పోలీసుశాఖలో వివిధ హెరీదాల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక ఐపిఎస్ వారు తన కార్యాలయంలో "పోలీస్ గ్రీవెన్స్ డే" నిర్వహించి, సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారు మాట్లాడుతూ - పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. "పోలీస్ గ్రీవెన్స్ డే" నిర్వహించుటలో భాగంగా సిబ్బంది వ్యక్తిగత, వృత్తిపరమైన, శాఖాపరమైన సమస్యలను తెలుసుకొని, వారి నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించి, అర్హమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## వైసీపీకి సామినేని ఉదయభాను రాజీనామా



### వైసీపీలో నాకు అన్యాయం జరిగింది

విశాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** వైసీపీలో నాకు సరైన గుర్తింపు లేదు-సామినేని ఆత్మాభిమానాన్ని కాపాడు కోవడానికే రాజీనామా- సామినేని ఎల్లుండి జనసేనలో చేరనున్న సామినేని ఉదయభాను

## వచ్చే నెల 3వ తేదీ వరకు జానీ మాస్టర్‌కు రిమాండ్ ..




విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** కొరియోగ్రాఫర్ షేక్ జానీ బాషాకు 14 రోజుల రిమాండ్ విధించిన ఉప్పరపల్లిలోని ఫోక్సో కోర్టు.. వచ్చే నెల 3వ తేదీ వరకు జానీ మాస్టర్‌కు రిమాండ్ .. జానీ మాస్టర్ ను చర్లపల్లి జైలుకు తరలింపు..

## తిరుమల లడ్డూ ప్రసాదంపై హైకోర్టులో వైసీపీ లంచ్ మోషన్ పిటిషన్..



విశాఖపట్నం జిల్లా(నేటి శుభోదయ): సీఎం చంద్రబాబు చేసిన ఆరోపణలపై సిట్టింగ్ జడ్జి లేదా హైకోర్టు కమిటీతో విచారణ జరిపించాలని కోరిన న్యాయవాది వైసీపీ పిటిషన్ పై వచ్చే బుధవారం హైకోర్టు విచారణ.

## ఏపీలో నేటి నుంచి 'ఇది మంచి ప్రభుత్వం' పేరుతో ప్రచారం




విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఏపీలో ఎన్ డి ఏ ప్రభుత్వం వందరోజుల్లో సాధించిన విజయాలపై శుక్రవారం నుంచి 26 వరకు వారం రోజుల పాటు 'ఇది మంచి ప్రభుత్వం' పేరుతో గ్రామ, వార్డు స్థాయిలో పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నారు. ప్రభుత్వం అమలుచేసిన ముఖ్యమైన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను సీ.ఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ జారీ చేశారు.

## రూ.99కే క్వార్టర్ మద్యం'పై స్పష్టత కోరిన లిక్కర్ కంపెనీలు



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఏపీలో నూతన మద్యం పాలసీలో భాగంగా మంచి బ్రాండ్లు క్వార్టర్ రూ.99కే అందిస్తామని ప్రభుత్వం చేసిన ప్రకటనపై గందరగోళం నెలకొంది. ఇది అన్ని బ్రాండ్లకూ ఎలా వర్తిస్తుందని కంపెనీలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. ఈ రేటుకు సరఫరా చేయటం సాధ్యం కాదంటున్నాయి. అన్ని రకాల మద్యం తక్కువ ధరకే వస్తుందని వినియోగదారులు భావిస్తున్నారని, దీనిపై స్పష్టత ఇవ్వాలని లిక్కర్ సరఫర దారుల సంఘం అధ్యక్షుడు కామేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు.

## ఏపీలో త్వరలో ప్రతినెలా మహిళల ఖాతాలో రూ.1,500



విశాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** ఏపీలో మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో గుడ్ న్యూస్ అందించనుంది. ఆడబిడ్డ నిధి పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధం అవుతోంది. దీని ద్వారా 18-59 ఏళ్ల మహిళల ఖాతాలో ప్రతి నెలా రూ.1,500 చొప్పున జమ చేయనుంది. ఈ పథకానికి సంబంధించి మార్గదర్శకాలను రూపొందించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మరోవైపు డ్వాక్రా సంఘాలకు సున్నా వడ్డీకి రూ.10 లక్షల వరకు రుణాలు ఇవ్వడం పైనా విధి విధానాలు ఖరారు చేయాలన్నారు.

## కొత్త బుల్లెట్ వేరియెంట్ తీసుకొచ్చిన ఎన్ఫీల్డ్



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** బెటాలియన్ బ్లాక్ పేరిట రాయల్ ఎన్ఫీల్డ్ బుల్లెట్లో కొత్త వేరియెంట్ను తీసుకొచ్చింది. గోల్డ్ పిన్ స్ట్రైపింగ్, బెంచ్ సీట్, పెద్ద సైజు నేమ్ బ్యాడ్జిలతో వింటేజ్ బుల్లెట్ను గుర్తుచేసేలా దీన్ని డిజైన్ చేసింది. 349సీసీ సింగిల్ సిలిండర్, 5 స్పీడ్ గేర్ బాక్స్, ముందు 300 ఎంఎం ఫ్రంట్ డిస్క్, సింగిల్ ఛానల్ ఏబీఎస్ అందిస్తోంది. దీని ధర రూ.1.75 లక్షలుగా ఉంది.

## ఐపీవో కు న్ టీపీసీ గ్రీన్ ఎనర్జీ




విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** భారత దేశంలో అతిపెద్ద విద్యుదుత్పత్తి సంస్థ ఎన్టీపీసీకి చెందిన పునరుత్పాదక ఇంధన విభాగం 'ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ' పబ్లిక్ ఇష్యూకు రాబోతోంది. ఐపీఓలో తాజా ఈక్విటీ జారీ ద్వారా రూ.10,000 కోట్ల సమీకరణకు అనుమతి కోరుతూ సెబీకి కంపెనీ ప్రాథమిక ముసాయిదా పత్రాలు సమర్పించింది. పబ్లిక్ ఇష్యూ ద్వారా సమీకరించిన నిధుల్లో రూ.7,500 కోట్లను రుణాల తిరిగి చెల్లింపుల కోసం ఉపయోగించనున్నట్లు తెలిపింది.

## జనసేనలోకి తోట త్రిమూర్తులు



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** వైసీపీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు జనసేనలో చేరే అవకాశం ఉంది. తన సంబంధీకుడైన సామినేని ఉదయభాను ద్వారా ఆయన ప్రయత్నాలు చేస్తున్నారని తెలుస్తోంది. జనసేన పెద్దల వద్ద సామినేని ఈ విషయాన్ని ప్రస్తావించారని ఆ పార్టీ వర్గాలంటున్నాయి.అయితే, కూటమిలో మూడు పార్టీలకు ఆమోదమైతేనే చేర్చుకునే అవకాశం ఉందని పేర్కొన్నాయి. గత వారం వైఎస్ జగన్ పిఠాపురంలో పర్యటించి నప్పుడూ తోట త్రిమూర్తులు దూరంగా ఉండటం ఈ వార్తలకు బలం చేకూరుస్తోంది.

## శాండ్ మేనేజ్మెంట్ సిస్టం పోర్టల్ ను ప్రారంభించిన సీఎం



విశాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** ఏపీలో ఉచిత ఇసుకపథకానికి మరో ముందడుగు పడింది. ఏపీ శాండ్ మేనేజ్మెంట్ సిస్టం పోర్టల్ ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. దీని ద్వారా ఇకపై ఇసుక స్టోరేజీ డిపోల వద్ద వాహనాలు మరియు వినియోగదారులు ఎక్కువ సేపు వెయిట్ చేయకుండా స్లాట్ లను కేటాయించ నున్నారు. రవాణా వాహనాలకు వెయిటింగ్ చార్జీల మినహాయింపు కోసం కూడా ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.

## టీటీడీ లడ్డూ ప్రసాదం పై సంచలన రిపోర్ట్



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): తిరుమలకు లడ్డూ తయారీ కోసం సరఫరా అయ్యే నెయ్యి తయారీలో బీఫ్, టాలో, జంతువుల కొవ్వు, పంది కొవ్వు,చేపనూనెను వాడినట్లు ల్యాబ్ రిపోర్ట్ లు ధ్రువీకరిస్తున్నాయని చెప్పారు. దీనికి సంబంధించి గుజరాత్లోని నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డు ఇచ్చిన రిపోర్ట్ ను విడుదల చేశారు. టీటీడీ నుంచి పంపించిన నమూనాలను వీరు పరీక్షించారని చెప్పారు.

## ఏపీలో పెన్షన్లపై ప్రభుత్వం శుభవార్త



### 50 ఏళ్లకే పెన్షన్ మంజూరు చేసే అంశంపై చర్చించాం.

విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): ఏపీలో అర్హులకు పెన్షన్లు అందేలా చూసేందుకు త్వరలోనే సబ్ కమిటీని ఏర్పాటు చేస్తామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. 'పెన్షన్లు అందని వారికి పెన్షన్లు ఇస్తాం. 50 ఏళ్లకే పెన్షన్ మంజూరు చేసే అంశంపై చర్చించాం. 50-60 ఏళ్ల మధ్య ఉన్న వారు 15 లక్షల మంది ఉన్నారు. త్వరలోనే వారికి పెన్షన్లు ఇవ్వడం పై కావల్సిన మార్గదర్శకాలు రూపొందిస్తాం' అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు.

## ఒక అపురూపమైన జ్ఞాపకం .

### సరిగ్గా నిన్నటికి 121 సంవత్సరాలు అయిన చరిత్రాత్మక కట్టడం ..



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** విశాఖపట్నం జిల్లా రాజమండ్రి .. కొవ్వూరు కు మధ్య నిర్మించిన మొట్ట మొదటి హేవ్ లాక్ బ్రిడ్జి ! " ఆ మహనీయుల కు వందనం ! ఈ వంతెన నిర్మాణానికి ఐన ఖర్చులు వివరాలు తెలుసా . ? !! శంకు స్థాపన : 11-11-1897 తొలి రైలు ప్రయాణం : 6-8-1900 ప్రారంభించిన వారు : మద్రాసు గవర్నర్ హేవ్ లాక్ తొలిరైలు : హౌరా మెయిల్ వర్క్ ఇంజనీర్ : ఎఫ్.టి.జి. వార్షన్ విస్తీర్ణం : 23 వేల చ " అ " వెయ్యి చ " అ " రెండు సార్లు ఐన రంగు ఖర్చు : 11 రూపాయల 5 అణాల 9 పైసలు బ్రిడ్జి నిర్మాణానికి అంచనా : రూ .50,40,457 అయిన ఖర్చు : రూ .46,89,849 మిగులు : రూ .3,56,698 !! బ్రిడ్జి పొడవు : 9,096 అడుగులు స్థంభాలు : 54 అదండీ కథ !!

## హైదరాబాద్‌లో మళ్లీ దంచికొట్టిన వాన రోడ్లపైకి వరద, భారీగా ట్రాఫిక్ జామ్



హైదరాబాద్ నగరంలోని చాలా ప్రాంతాల్లో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఉరుములు మెరుపులతో కూడిన వాన పడింది. దీంతో లోతట్టు ప్రాంతాలు, రహదారులు జలమయమయ్యాయి. ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఒక్కసారిగా భారీ వర్షంతో వరదనీరు రావడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. బాలానగర్, జీడిమెట్ల, నాంపల్లి, హిమాయత్ నగర్, ఆర్టీసీ క్రాస్ రోడ్, తార్నాక, కోఠి, సరూర్ నగర్, రామాంతపూర్, ఉప్పల్, ఎల్బీనగర్, హయత్ నగర్, పెద్దఅంబర్ పేట తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. మలక్ పేట, దిల్‌సుఖ్‌నగర్, సైదాబాద్, చంపాపేట, చాదర్ ఘాట్ పరిసరాల్లో భారీ వర్షం కురుస్తోంది. కూకట్‌పల్లి, చందానగర్, మియాపూర్ పరిసర ప్రాంతాల్లో వర్షం దంచికొడుతోంది. సికింద్రాబాద్, బోడుప్పల్ పీర్జాదిగూడ ప్రాంతాల్లోనూ వాన పడుతోంది. ఇక, శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, మాదాపూర్, యూసుఫ్‌గూడ, అమీర్‌పేట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో కుండపోత వర్షం పడింది. రహదారులపైకి వరద రావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఈ క్రమంలో రంగంలోకి దిగిన జీహెచ్‌ఎంసీ, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది రోడ్లపై నిలిచిన వరదనీటి తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రాకూడదని జీహెచ్‌ఎంసీ అధికారులు సూచిస్తున్నారు. మరోవైపు, కొమురంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, సిరిసిల్ల, నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, ములుగు, నల్గొండ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి.

## హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలివే



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. సమావేశం అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్‌లో చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు ఏర్పాటు చేసిన హైడ్రాను బలోపేతం చేయడం, వాల్టా చట్టంతో పాటు హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, మెట్రో వాటర్ బోర్డుకు ఇప్పుడున్న అధికారాలను హైడ్రా కమిషనర్‌కు అప్పగించాలని నిర్ణయం. హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ ఉండేలా నిబంధనలు సడలించాం. హైడ్రాకు అవసరమైన సిబ్బందిని వివిధ విభాగాల నుంచి డిప్యూటేషన్ పై రప్పిస్తున్నాం. 169 మంది అధికారులు, 964 మంది ఔట్ సోర్సింగ్ సిబ్బంది కేటాయింపు చేసినట్లు మంత్రులు తెలిపారు. ఓఆర్ఆర్ లోపల 27 అర్బన్, లోకల్ బాడీలు ఉన్నాయి. 51 గ్రామ పంచాయతీలను కోర్ అర్బన్‌లో విలీనం చేస్తున్నట్లు తెలిపారు. ఆర్ఆర్ఆర్ దక్షిణభాగం అలైన్మెంట్ ఖరారుకు కమిటీ ఏర్పాటు. ఆర్అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో 12 మందితో కమిటీ. కమిటీ కన్వీనర్‌గా ఆర్అండ్ బీ ప్రిన్సిపల్ సెక్రటరీ వ్యవహరించనున్నారు. మనోహరాబాద్ లో 72 ఎకరాల్లో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడించారు.

### 3 వేలకుపైగా పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్

8 మెడికల్ కాలేజీల్లో బోధన, బోధనేతర సిబ్బంది నియామకం, 3 వేలకుపైగా పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ చేయనున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో 58 ఎకరాల్లో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. ఏటూరు నాగారం ఫైర్ స్టేషన్ కు 34 మంది సిబ్బంది మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కోస్గి ఇంజినీరింగ్ కాలేజీ, హకీంపేటలో జూనియర్ కాలేజీలు మంజూరుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు మంత్రులు వెల్లడించారు. రాష్ట్రంలోని మూడు యూనివర్సిటీల పేర్ల మార్పునకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. కోఠి మహిళా వర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు, తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు, టెక్స్ టైల్ అండ్ హ్యాండ్లూమ్ వర్సిటీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టేందుకు రేవంత్ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులకు రూ. 4637 కోట్లు మంజూరు చేయడంతోపాటు రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని ఏజెన్సీకి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మరోవైపు, ఈ ఖరీఫ్ నుంచి ఎంఎస్పీకి అదనంగా రూ. 500 చెల్లించి సన్నాలు కొనుగోలు చేయాలని నిర్ణయం. ఈ ఖరీఫ్‌లో 1.43 లక్షల టన్నుల పంట వస్తుందని అంచనా వేశారు. ఇక, అక్టోబర్ నుంచి కొత్తగా తెల్ల రేషన్ కార్డుల జారీ చేయడంతోపాటు జనవరి నుంచి అన్ని రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం ఇస్తామని మంత్రులు వెల్లడించారు.

## ఆయుధాలు వీడకపోతే.. ఆలౌట్ ఆపరేషన్ మొదలుపెడతాం



మావోయిస్టులు హింసను, ఆయుధాలను వదిలేసి లొంగి పోవాలని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా విజ్ఞప్తి చేశారు. లేకుంటే ఆపరేషన్ నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈనేపథ్యంలో 2026 మార్చి నాటికి దేశంలో నక్సలిజం తుడిచిపెట్టుకుపోతుందని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. హింసను వీడి లొంగిపోవాలని మావోయిస్టులకు సూచించారు. ఛత్తీస్ గఢ్ లో నక్సల్స్ హింసాకాండలో 55 మంది బాధితులను ఉద్దేశించి ఆయన శుక్రవారం ఈమేరకు వ్యాఖ్యానించారు. దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని నరేంద్ర మోడీ నిర్ణయించుకున్నారని అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టులు ఒకప్పుడు నేపాల్ నుంచి పశుపతినాథ్ నుంచి తిరుపతి వరకు కారిడార్ ఏర్పాటుచేయాలని భావించారని కానీ, మోడీనేతృత్వంలో దాన్ని ధ్వంసం చేశామన్నారు. ఈసందర్భంగా హింసను, ఆయుధాలను వదిలేసి లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు.

## చిత్తూరు జిల్లాను అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటా..



**అమరావతి,:** రాబోయే ఐదేళ్లలో చిత్తూరు జిల్లాను సమగ్రాభివృద్ధి చేసి ఇక్కడి ప్రజల రుణం తీర్చుకుంటాను అన్నారు మంత్రి నారా లోకేష్.. యువగళం 100 కిలో మీటర్లు పూర్తయిన సందర్భంగా ఇచ్చిన తొలి హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే గ్రామప్రజల ఆనందోత్సాహాల నడుమ చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో కిడ్నీ డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించారు మంత్రి నారా లోకేష్.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువగళం పాదయాత్ర సందర్భంగా జిల్లా ప్రజలు తనపై చూపిన అభిమానాన్ని జీవితంలో మరువలేను అన్నారు.. యువగళాన్ని అడ్డుకునేందుకు ఆరోజున ఇదే బంగారుపాళ్యంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోని పోలీసులు ఎంత అరాచకం సృష్టించారో మీరంతా కళ్లారా చూశారు. నా పాదయాత్రను అడ్డుకునేందుకు జీవో 1 విడుదలచేసి, ఇదే బంగారుపాళ్యంలో నా ప్రచారరథాన్ని నాటి పోలీసులు అడ్డుకుని నా గొంతునొక్కాలని విఫలప్రయత్నం చేశారు. కానీ, వారి ప్రయత్నాలు విఫలం అయ్యాయి.. యువగళం దిగ్విజయం అయ్యిందన్నారు.. యువగళం అన్నది నా ఒక్కడి గొంతు కాదు 5 కోట్ల మంది ప్రజల గొంతుక అని వారికి తర్వాత అర్థమైంది. ఎన్ని అడ్డంకులు సృష్టించినా యువగళాన్ని ఆపడం వారి తరం కాలేదని వ్యాఖ్యానించారు మంత్రి నారా లోకేష్. కాగా, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. తొలిసారి చిత్తూరు జిల్లాలో పర్యటిస్తున్నారు మంత్రి నారా లోకేష్.. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేర్చడం భాగంగా రాష్ట్ర మానవ వనరులు, ఐటి, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్.. బంగారుపాలెం మండలం సామాజిక ఆరోగ్య కేంద్రం నందు డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించారు. దీని తో పాటు రెడ్ క్రాస్ సొసైటీ వారు ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ను, నూతనంగా నిర్మించిన ఔట్ పేషెంట్ విభాగంను ప్రారంభించారు. డయాలసిస్ పేషంట్లతో మాట్లాడి వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసు కుంటున్నారు లోకేష్.. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు, సెకండరీ హెల్త్ డైరెక్టర్ సిరి, జిల్లా కలెక్టర్ సుమిత కుమార్, ఎస్పీ మణికంఠ చందోలు, జేసీజీ విద్యాధరి, కంచర్ల శ్రీకాంత్, పూతలపట్టు, పలమనేరు, నగరి, చంద్రగిరి శాసన సభ్యులు కె.మురళి మోహన్, ఎన్.అమరనాథ్ రెడ్డి, జి. భాను ప్రకాష్, పులివర్తి నాని, అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మరో అల్పపీడనం.. ఏపీకి భారీ వర్ష సూచన..!



**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి భారీ వర్షాలు కురుస్తాయా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది.. ఉత్తర అండమాన్ సముద్రంలో అల్పపీడన ప్రాంతం ఉండగా.. 23 నాటికి మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనంగా మారుతుందని ఐఎండీ అంచనా వేస్తోంది.. అల్పపీడనం బలపడి దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్రల తీరానికి చేరుతుందని అంచనా వేస్తున్నారు అధికారులు.. అయితే, ఇది రుతుపవనాలు ముగింపు సీజన్‌లో ఆఖరి అల్పపీడనంగా అంచనా వేస్తున్నారు.. దీని ప్రభావంతో.. ఇవాళ ఉత్తరాంధ్రలో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి, రెండు చోట్ల కురిసే అవకాశముంది.. ఈ సమయంలో 30–40 కిలోమీటర్ల వేగంతో ఉపరితల గాలులు వీస్తాయని వెల్లడించారు అధికారులు.. ఇక, ప్రస్తుతం తూర్పు మధ్య బంగాళాఖాతం వరకు రుతుపవన ద్రోణి వ్యాపించి ఉండగా.. 21వ తేదీన ఉత్తర అండమాన్ సముద్రం, పరిసరాల్లో ఉపరితల ఆవర్తనం ఏర్పడుతుందని పేర్కొంది.. ఇది వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని.. ఆవర్తనం ప్రభావంతో ఈ నెల 23 నాటికి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అంచనా వేసింది ఐఎండీ.. ఈ క్రమంలో 23వ తేదీ వరకు కోస్తా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.. ఏలూరు, పశ్చిమ గోదావరి, కాకినాడ, ఎన్టీఆర్, శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, కోనసీమ, అనకాపల్లి జిల్లాలలో భారీ వర్షాలు పడే అవకాశం ఉంటుందని అంచనా వేసింది అమరావతి వాతావరణ కేంద్రం.. అయితే.. ఇప్పటికే రాష్ట్రాన్ని భారీ వర్షాలు.. వరదలు అతలాకుతలం చేశాయి.. బుడమేరు సృష్టించిన బీభత్సంతో విజయవాడ అతలాకుతలం అయిన విషయం విదితమే.. కాగా, మరోసారి వాతావరణశాఖ హెచ్చరికలు టెన్షన్ పెడుతున్నాయి.

## దసరా సెలవులు.. ఎప్పటి నుంచో తెలుసా...




**హైదరాబాద్, :** తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు సర్కార్ శుభవార్త అందించింది. తాజాగా రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలకు దసరా పండుగ సెలవులు ఇస్తున్నట్లు ప్రకటించింది. అయితే ఈ ఏడాది దసరా సెలవులు 13 రోజులు. అంటే అక్టోబర్ 2వ తేదీ నుంచి 14వ తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. అక్టోబర్ 15 నుంచి పాఠశాలలు పునఃప్రారంభమవుతాయని విద్యాశాఖ ప్రకటించింది. అక్టోబర్ 2 గాంధీ జయంతి కావడంతో అప్పటి నుంచి బతుకమ్మ, దసరా సెలవులు ఉంటాయని విద్యాశాఖ అధికారులు తెలిపారు. లేకుంటే రాష్ట్రంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలకు అక్టోబర్ 1 నుంచి సెలవులు ఇస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించగా.. అక్టోబరు 15న పునఃప్రారంభం అవుతుందని విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా సమాచారం అందించినట్లు తెలుస్తోంది. దీంతో సెలవులు రాగానే అన్నీ విద్యార్థులు ఆనందంగా పట్టణాలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. కాగా.. రాష్ట్రంలో దసరా సెలవుల అనంతరం మళ్లీ విద్యాసంస్థలకు డిసెంబర్ 23 నుంచి 27 వరకు క్రిస్మస్ సెలవులు ఉంటాయని, ఆ తర్వాత వచ్చే ఏడాది జనవరి 13 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులు ఉంటాయని పేర్కొంది. ఏప్రిల్ 23, 2025 పాఠశాలలు కొనసాగుతాయని, ఆపై పదో తరగతి ప్రీ–ఫైనల్ పరీక్షలు ఫిబ్రవరి 28 నాటికి పూర్తవుతాయని తెలిపింది. పదో తరగతి వార్షిక పరీక్షలు 2025 మార్చిలో నిర్వహిస్తామని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

## వైసీపీకి కేతిరెడ్డి గుడ్‌బై..! క్లారిటీ ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే..



**అమరావతి,:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వలసల పర్వం కొనసాగుతోంది.. నిన్నటికి నిన్నే సీనియర్ నేత, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి.. వైసీపీకి గుడ్‌బై చెప్పి.. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో సమావేశం అయ్యారు.. ఇక, మాజీ ఎమ్మెల్యే ఉదయభాను కూడా జనసేనలో చేరేందుకు సిద్ధం అయ్యారు.. ఈ తరుణంలో.. మరికొందరు నేతల పేర్లు కూడా వినిపిస్తున్నాయి.. పార్టీలో కీలకంగా ఉన్న నేతలు సైతం.. వైసీపీని వీడుతారనే ప్రచారం సాగుతోంది.. అందులో భాగంగా.. అనంతపురం జిల్లా ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి కూడా పార్టీ మారుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.. అయితే, పార్టీ మార్పు ప్రచారంపై సోషియల్ మీడియా వేదికగా స్పందించారు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి.. తాను పార్టీ మారడం లేదని స్పష్టం చేశారు వైసీపీ నేత కేతిరెడ్డి. 35 ఏళ్లుగా వైఎస్ ఫ్యామిలీతోనే ఉంటున్నామని.. ఇకపై కూడా ఆ కుటుంబంతోనే కలిసి నడుస్తామని పేర్కొన్నారు కేతిరెడ్డి. రాజకీయాల్లో ఉన్నంతవరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ వెంటే ఉంటానంటూ క్లారిటీ ఇచ్చారు.. ఎల్లవేళలా జగన్ కుటుంబానికి తోడుగా ఉంటాం. వైఎస్ జగన్ కుటుంబ సభ్యులే బయటకు వెళ్లారు.. కానీ, మా ప్రయాణం మాత్రం జగన్‌తోనే అన్నారు.. పదవుల కోసం రాజకీయాల్లోకి రాలేదు.. నన్ను నమ్ముకున్న వారి కోసమే రాజకీయాలు చేస్తున్నాను అంటూ స్పష్టం చేశారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి.

# సమాజాన్ని సర్జరీ చేసే పని.. నిరంతరంగా జరగాల్సిందే!




ఆర్.జి కర్ ఆసుపత్రిలోని అరాచకత్వం దేశం మొత్తం ప్రజల్ని కదిలించింది. ప్రపంచాన్ని కదిలించింది. బాధితురాలి మీద జరిగిన ఘోర హింస సమస్త ప్రజానీకం గుండెల్ని పిండి చేసింది. క్రూరమైన, పాశవికమైన దాడి సభ్య సమాజాన్ని సిగ్గుపడేలా చేసింది. ఈ నేరానికి శిక్ష పడాల్సిందే. అందులో సందేహం లేదు. అయితే ఈ మొత్తం చర్య వెనుక మనిషి వ్యక్తిగతంగా మాత్రమే కారణం అవుతాడని ఎలా చెప్పగలం? వ్యక్తి కోణం నుండి బయటకు జరిగి, కాస్త సమాజం ఫ్రేమ్‌లో అతికించి చూస్తే, ఆయా వ్యక్తుల వెనుక వ్యవస్థాగత వైఫల్యాలు ఎంతవరకు ప్రభావితం చేస్తున్నాయో అర్థం అవుతుంది. ఈ కేస్‌లో అరెస్ట్ అయిన నిందితుడు ఒక సైకోగా తెలుస్తోంది. పోర్న్ వీడియోలకు పూర్తిగా బలైపోయాడని తెలుస్తోంది.. ఆ మధ్య ఒక 12వ తరగతి అమ్మాయి ట్యూషన్ నుండి వస్తోంది. పక్కనే అమ్మాయి తల్లి కూడా ఉంది. తన ప్రేమ ప్రపోజల్ని తిరస్కరించిందని ఆ అమ్మాయి మీద అబ్బాయి అత్యంత దారుణంగా కత్తితో ఎటాక్ చేసాడు. రక్తపాతంతో చావు బతుకుల మీద అమ్మాయి రోడ్డు మీద అందరి ఎదురుగా విలవిల్లాడుతోంది. అమెరికాలో అయితే, పిల్లలు మరింత ముందుకు ఎదిగారు. ఏకంగా తుపాకీ తీసుకొని మాస్ షూటింగ్‌కి పాల్పడుతున్నారు. పిల్లల్లో పెరుగుతున్న ఈ అగ్రెసివ్‌నెస్‌కి కారణం ఏమిటి?

### హింసను ఎంజాయ్‌మెంట్‌గా చేస్తే..

డిజిటల్ ప్రపంచంలో వస్తున్న విపరీతమైన మార్పు పిల్లలలోనూ, యువతలోనూ అనూహ్యమైన ప్రభావం చూపుతోంది. గేమింగ్ పరిశ్రమ ఒకవైపూ, పోర్న్ పరిశ్రమ మరో వైపూ సున్నితమైన మానవతా విలువలని ఛిద్రం చేస్తున్నాయి. పిల్లలు హింసాత్మక వీడియో గేమ్స్ ఆడుతున్నారు. వివిధ రకాల ఆయుధాల వాడకం ఆ గేమ్స్‌లో నడు స్తుంది. గేమ్‌లో నిలదొక్కుకోవాలంటే అవతలి వ్యక్తిని చంపాలి. అవతలి వ్యక్తి మీద విపరీతమైన ఆయుధాలు ప్రయోగించి అవ తలి ప్రత్యర్థిని చంపాలి. అలా చంపుతూ ఉంటేనే వారికి రివార్డ్స్ దొరుకుతుంటాయి. చంపడం అన్నది ఒక పాజిటివ్ లక్షణంగా ఈ వీడియో గేమ్‌లో ఈ అబ్బాయిలు, అమ్మాయిలు చూస్తున్నారు. అంతేకాదు. ఇంగ్లిషులో తిట్లు కూడా నేర్చుకుంటారు. వీలైనంత ఎక్కువ హింసను ఎక్కువ తీవ్రతలో ఎంజాయ్ చేస్తున్నారు. %వీ% రేటెడ్ గేమ్స్ (పెద్దవాళ్లు మాత్రమే చట్టపరంగా ఆడగలిగేవి) కూడా టీనేజీ పిల్లలు ఆడడంలో నియంత్రణ కనిపించడం లేదు. గేమింగ్ పరిశ్రమలో కూడా విపరీతంగా లాభాలు ఉండ టం కారణంగా, ఈ గేమ్స్ మొదటికంటే రియలిస్టిక్‌గా ఉండడానికి టెక్నాలజీతో అందంగా ప్యాక్ చేస్తున్నారు. ఆయా దేశాల పిల్లలు వాడే అవాంఛనీయమైన పదాలు, ప్రవర్తన, భాషతో పిల్లలు ప్రభావితం అవుతున్నారు. దీంతో పిల్లలు విద్యాలయాల్లో అగ్రెసివ్‌గా ప్రవర్తిస్తున్నారు. వర్చువల్ ప్రపంచంలో వీరు చూసేదే నిజ జీవితంలో ప్రయోగం చేస్తున్నారు. వీడియో గేమింగ్ పరిశ్రమ సాధారణ పరిశ్రమ కాదు. వేల కోట్ల వ్యాపారం ఇందులో ఉంది. 2022లో 347 బిలియన్ల డాలర్ల వ్యాపారం ఒక్క గేమింగ్ పరిశ్రమ నుండే ఉంది.

### వారే హింస కోరుకుంటున్నట్టు..

జుగుప్సాకరమైన పోర్న్ ప్రపంచంలోకి వస్తే, అమ్మాయిలని ఎలా ప్రొజెక్ట్ చేస్తున్నారు అంటే తమపై అత్యాచారం చేయమని అమ్మాయిలే కోరుతున్నట్టు గ్లోరిఫై చేసే పోర్న్ ప్రపంచం ఇప్పుడు, ప్రజల, యువత చేతి వేళ్ల మీద ఉంది. 'అమ్మాయిల మీద లైంగిక హింస ఇలా సరైనదే. అమ్మాయిలు ఇలానే కోరుకుంటున్నారు' అన్నట్టు తప్పుడు విలువలు ఈ ప్రపంచం అందిస్తుంది. లైంగిక తృప్తి అనేది హింసతో వస్తుందనీ, అవతలి మహిళను ఎంతగా హింసిస్తే అంత గా ఆనందం వస్తుందనీ తప్పుడు విలువల్ని ఈ పోర్న్ ప్రపంచం అందిస్తుంది. దంపతుల మధ్య ఉండాల్సిన ప్రేమపూర్వకమైన, సున్నితమైన, అత్యంత సహజమైన లైంగిక సంబంధం బదులు వర్చువల్ ప్రపంచం అందుకు భిన్నంగా లైంగిక సంబంధాలలో హింసను గ్లోరిఫై చేస్తోంది. అదే సరైనది అని నమ్మేంతగా బ్రెయిన్ వాష్ చేస్తోంది. పోర్న్ ప్రపంచానికి బానిసగా మారిన భర్తల చేతుల్లో ఎంతమంది స్త్రీలు నిశ్శబ్దంగా నలిగిపోతున్నారో? అందుకు బలైన యువత వాస్తవ జీవితంలోకి వచ్చేటప్పుడు వాస్తవ జీవితానికి, వర్చువల్ జీవితానికి మధ్య తేడా మరిచిపోయి వారు మరింత మానసిక రోగులుగా మిగులుతున్నారు. సున్నితత్వం పోయి కర్కశత్వం పెరుగుతోంది. ఇదంతా వ్యవస్థాగతమైన వైఫల్యం కాదంటామా?

### అంతర్జాలం చేతివేళ్లలో..

ప్రపంచీకరణ పవనాల రాకతో ఈ రుగ్మత మరింత పెరిగింది. 1990ల నుండి మన దేశం విదేశీ పెట్టుబడులకు స్వాగత గీతం పలికింది. ఆర్థిక సరళీకరణలతో పెట్టుబడులతో పాటు, విదేశాల టెక్నాలజీ కూడా అడుగుపెట్టింది. డిజిటల్ టెక్నాలజీతోపాటు సాఫ్ట్‌వేర్ రంగం అభివృద్ధితో సేవల్లో ఎన్నో ప్రయోజనాలు ప్రజలు పొందారు. ఇదో ప్లస్ పాయింట్. ఉదయాన్నే బ్యాంకుల తలుపు తట్టకుండానే మొబైల్‌నే బ్యాంకుగా మార్చేసుకొని ఆర్థిక లావాదేవీలను నిరాటంకంగా చేసుకోగలుగుతున్నాం. జియో ఉచిత సేవల తో అంతర్జాలం కొత్త ప్రపంచం నేడు ప్రజల చేతుల్లోకి వచ్చింది. ఎక్కడో ఆడుకున్న వీడియో గేమ్స్ నేడు మొబైల్‌లోకి వచ్చాయి. ఎక్కడో ఉన్న నీలి చిత్రాలు నేడు చేతి వేళ్ల మధ్య ఉన్న మొబైల్‌లోకి ప్రవేశించాయి. మూడు దశాబ్దాలలోనే మొత్తం సంస్కృతి, సామాజిక వ్యవస్థ తారుమారు అయింది. కొత్త జనరేషన్‌నీ విపరీతంగా ప్రభావితం చేసింది. సందిగ్ధంలో పడేసింది. తల్లిదండ్రులు కూడా నిస్సహాయంగా మిగలడం బాధాకరం.

### చట్టం పని చట్టం చేసినా..

ఇలా చూస్తే అటు గేమింగ్ పరిశ్రమ, ఇటు పోర్న్ పరిశ్రమ వ్యాపార ప్రపంచంలో విపరీతమైన లాభాలను సంపాదిస్తూ వారి ప్రపంచాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లేలా చేసుకుంటూ మన దేశ ప్రజల యువతని, పిల్లల్ని వధ్య శిల మీదకు పంపించేస్తున్నారు. కాబట్టి ఏదైనా ఒక నేరం జరిగినప్పుడు నిందితుడికి శిక్ష వేయమనడం అన్నది ఒకానొక డిమాండ్. అయితే, చట్టం దగ్గర మాత్రమే ఆగిపోతే సమాజంలో మార్పు రాదు. అనారోగ్యకరమైన సమాజం మాత్రమే నేరస్తులను సృష్టిస్తుంది. ఈ సమాజాన్ని ఆరోగ్యకరంగా మార్చాల్సిన అవసరం ఉంది. అప్పుడే నేరస్తులు కూడా తగ్గుతారు. చట్టం పని చట్టం చేసుకోనిద్దాం. కానీ దాని పక్కనే సమాజాన్ని సర్జరీ చేసే పని నిరంతరంగా జరగాల్సిందే.

# ఆర్థిక నష్టంలో పెన్షనర్లు!

పింఛను పొందే సమయంలో సాధారణంగా ఉద్యోగులు తమ పింఛనులో 40% మొత్తాన్ని కమ్యూట్ చేస్తారు. దానికి బదులుగా ఒక ఏక మొత్తాన్ని పొందుతారు. కమ్యూట్ చేయబడిన మొత్తం ప్రస్తుత నిబంధనల ప్రకారం ప్రతి నెలా ఉద్యోగి పెన్షన్ నుండి 15 సంవత్సరాల పాటు, అంటే 180 నెలల పాటు ప్రభుత్వం వెనక్కి రాబట్టుకుంటుంది. ఈ 15 సంవత్సరాల రికవరీ కొన్ని అంశాలైన ద్రవ్యోల్బణం, మోర్టాలిటీ రేటు, జీవన ప్రమాణం, కమ్యూటేషన్ కారకం ఆధారంగా ఉంటుంది. 2008లో భారత ప్రభుత్వం దీర్ఘకాలంగా ఉన్న కమ్యూటేషన్ పట్టికలను సవరించింది. ఈ పట్టికలను 2010లో తెలంగాణ (అప్పటి ఏపీ)లో అనుసరించింది. 2010 జనవరి వరకు కమ్యూటేషన్ కారకం 10.46 ఉండగా, 2010 ఫిబ్రవరి నుండి అది 8.371కి తగ్గింది. కమ్యూటేషన్ కారకం తగ్గినప్పటికీ, రికవరీ కాలం మాత్రం అలాగే ఉంది. 2010 కు ముందు పదవీ విరమణ చేసిన వారు, 2010 తర్వాత పదవీ విరమణ చేసిన వారి కంటే ఎక్కువ కమ్యూటేషన్ కారణంగా ఎక్కువ మొత్తం పొందుతారు. కానీ వారి పింఛను నుండి వసూలు కాలం అలాగే ఉంది. ఇద్దరి రికవరీ కాలం మాత్రం 15 సంవత్సరాలే. నిజానికి పింఛను నుండి కమ్యూట్ చేయబడిన విలువ వడ్డీతో సహా 128 నెలలలోనే వసూలు చేయబడుతున్నా, ప్రభుత్వం 180 నెలల దాకా వసూలు చేస్తున్నారు. ఇది అన్యాయమైనది, అహేతుకమైనది. అనేక రాష్ట్రాల్లో ఈ రికవరీ 12 నుండి 13 సంవత్సరాల మధ్యలో ఉంటుంది. కేరళలో 12 సంవత్సరాలు, మధ్యప్రదేశ్, గుజరాత్‌లో 13 సంవత్సరాలు. ప్రత్యేకంగా కేరళలో 12 సంవత్సరాల రికవరీ కొన్ని దశాబ్దాల క్రితం నుండి ఉంది. 5వ కేంద్ర వేతన కమిషన్ దశాబ్దాల క్రితమే రికవరీ కాలం 12 సంవత్సరాలు మాత్రమే ఉండాలని సిఫార్సు చేసింది.

### హైకోర్టు ఉత్తర్వులిచ్చినా...

దురదృష్టవశాత్తు ఇప్పటి వరకు భారత ప్రభుత్వం దీనిపై ఏ ఉత్తర్వులు వెలువరించలేదు. ఇటీవల సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఇతర సభ్యుల నేతృత్వంలోని రెండవ న్యాయ సంఘం కూడా రికవరీ కాలం 12 సంవత్సరాలు ఉండటం సమంజసమైనది, సహేతుకమైనది అని అభిప్రాయం వ్యక్తం చేసింది. ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా, కొంతమంది పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ మధ్య కాలంలో చండీగఢ్ హైకోర్టు 10 సంవత్సరాలు రికవరీ పూర్తిఅయిన పెన్షనర్స్ విషయాల్లో తదుపరి రికవరీ చేయడాన్ని నిలిపివేసే తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసింది.



దీనిని ఆధారం చేసుకొని హర్యానా, పంజాబ్ ప్రభుత్వాలు 10 సంవత్సరాలు రికవరీ పూర్తి అయిన వారి పెన్షన్ నుండి తదుపరి ఉత్తర్వులు యిచ్చువరకు రికవరీని నిలుపుదల చేస్తూ సంభందిత అధికారులకు సూచనలు జారీ చేసింది.

### రికవరీ పీరియడ్ తగ్గించాల్సిందే!

మన రాష్ట్రంలో కూడా మన పెన్షన్ సంఘం జేఏసీతో పాటు చాలా ఉద్యోగ, ఉపాధ్యాయ, సంఘాలు కూడా ప్రస్తుత రెండవ తెలంగాణ పే రివిజన్ కమిషనర్ గారికి పై వాస్తవ విషయాలను నివేదించడం జరిగింది. అట్లే సంబంధిత అధికారులకు, పెన్షనర్, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల గ్రూపులలో కమ్యూటేషన్ రిస్టోరేషన్ రికవరీ పీరియడ్ తగ్గింపు విషయమై ఆయా రాష్ట్రాల్లోని కోర్టు కేసులు, మధ్యంతర ఉత్తర్వులు, దానిపై ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిం చడం జరుగుతున్నది. ఇది సహేతుకమైన డిమాండ్. అట్లే ప్రభుత్వంపై భారం పడనిది కూడా. కనుక అందరూ ఏకతాటిపై నిలబడి సానుకూలంగా సమస్యను పరిష్కరించుకోవలసి ఉంటుంది.

# త్యాగాల కుటుంబంపై ఇన్ని నిందలా

మీరే దేవత... మీ వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది.. అంటూ ఆనాడు కుటుంబ సమేతంగా ఢిల్లీ వెళ్లి సోనియాగాంధీ కాళ్లమీద పడిన కేసీఆర్.. గంటల్లోనే మాట మార్చేశారు. దళితుడిని సీఎం చేస్తా.. అంటూ ప్లేటు ఫిరాయించారు. అందుకే కేసీఆర్‌ను తెలంగాణ ప్రజలు అది నోరా... మూసీలో కలిసే మోరా?.. అంటూ శాపనార్థాలు పెట్టారు. అధికారంలో ఉన్న పదేళ్లు అహంకారంతో విర్రవీగారు. తండ్రి సీఎం.. కొడుకు మంత్రి, బిడ్డ ఎంపీ, మేనల్లుడు మంత్రి. సడ్డకుని కొడుకు రాజ్యసభ ఎంపీ.. ఇలా కుటుంబంలో అరడజను పదవులు తీసుకున్నారు. కానీ దేశం కోసం ప్రాణాలను, పదవులను త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని విమర్శిస్తున్నారు. సచివాలయం ముందు రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పెడితే జీర్ణించుకోలేకపోతున్నారు. ఆయన ప్రధాని అయ్యే టైంకు కేటీఆర్ వయసెంత?... ఆయన స్థానమేంటి?.. ఇప్పుడు తెలంగాణతో ఆయనకేం సంబంధమని విమర్శిస్తున్నారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీకి ఆద్యుడు రాజీవ్‌గాంధీయే అంటూ తన తండ్రి ఓపెన్‌గా చేసిన కామెంట్లను చూసైనా బుద్ధి తెచ్చుకోవాలి. రాష్ట్రాన్ని ఇస్తే చాలు... నాకు ఇంకేం అక్కర్లేదు... అంటూ కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీని వేనోళ్లతో కేసీఆర్ పొగిడిన మాటల్ని గుర్తుకు తెచ్చుకోవాలి. అధికారం పోగానే కాంగ్రెస్‌ను, గాంధీ కుటుంబాన్ని తిట్టడం మొదలు పెట్టారు. వారికి ఆ స్థాయి, అర్హత ఉన్నదా? ప్రధాని స్థాయిలో రాజీవ్‌గాంధీ ఐటీ టెక్నాలజీని దేశంలో ఎంకరేజ్ చేయకుంటే కేటీఆర్ ఐటీ మంత్రి అయ్యేటోడా?

### త్యాగం... గాంధీ కుటుంబం డీఎన్ఏ!

దేశ స్వాతంత్ర్యం కోసం నెహ్రూ కుటుంబీకులు స్వంత ఆస్తుల్ని వదులుకున్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ రక్తాన్ని చిందించి ప్రాణాలను బలిపెట్టారు. రాజీవ్‌గాంధీ మరణం తర్వాత పదవులు తీసుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నా గడ్డిపోచలాగా వదిలేసుకున్నారు. తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావుకు అవకాశం ఇచ్చారు. 1990వ దశకం నుంచీ సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలు పదవులకు దూరంగానే ఉన్నారు. త్యాగం అనేది గాంధీ కుటుంబం డీఎన్ఏ. అబద్ధాలు, మోసం, అవినీతి కేసీఆర్ ఫ్యామిలీ డీఎన్ఏ. గాంధీ కుటుంబాన్ని విమర్శించే స్థాయి ఈ కుటుంబానికెక్కడిది? దశాబ్దాల పాటు దేశాన్ని ఏలినా గాంధీ కుటుంబానికి సొంతిల్లే లేదు. పదేండ్లు రాష్ట్రంలో పవర్‌లో ఉన్న కేసీఆర్ కుటుంబానికి వందలాది ఎకరాల్లో ఫామ్ హౌజ్‌లు ఎట్లొచ్చాయి?

### ఇవన్నీ రాజీవ్‌గాంధీ క్రెడిట్!

మహిళలకు స్థానిక సంస్థల్లో 50% రిజర్వేషన్లు, 21వ శతాబ్దపు అవసరాలకు అనుగుణంగా ఐటీ రంగాన్ని ప్రోత్సహించడం,



పంచాయతీరాజ్ చట్టాన్ని పటిష్టం చేసి గ్రామ పంచాయితీలకు నేరుగా నిధులు పొందేలా చట్టబద్ధత కల్పించడం, 18 సంవత్సరాల యువతకు ఓటు హక్కు కల్పించడం.. ఇవన్నీ రాజీవ్‌గాంధీ క్రెడిట్. దేశ సమగ్రత కోసం ప్రాణాలిచ్చాడు. అలాంటి మహనీయుడి విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠిస్తే తొలగిస్తామని, గాంధీభవన్‌కు పంపిస్తామని కేటీఆర్ అంటున్నాడు. ఆ విగ్రహాన్ని టచ్ చేసే దమ్ముందా? కేటీఆర్ లాగనే గులాబీ లీడర్లు కారుకూతలు కూస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులారా! తెలంగాణ ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో మీ స్థాయి ఏంటో చూయించారు. పార్లమెంట్ ఎన్నికల్లో మీ ఔకాత్ (స్టేటస్) చూపించి కనీసం డిపాజిట్ కూడా రాకుండా చేసి గుండు సున్నా సీట్లు ఇచ్చారు. అయినా ఇంకా మీకు సిగ్గు రాలేదా?

### ఆ నైతిక హక్కు మీకేది?

దళితుడే తొలి ముఖ్యమంత్రి అంటూ బీరాలు పలికి మొదటి రోజే మోసం చేసిన కేసీఆర్ పదేండ్లూ దానికే అలవాటుపడ్డారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీ లు, ఎమ్మెల్సీ.. ఇలా పదవులు పొంది రాష్ట్ర సంపదను నిలువునా దోచుకున్నారు. వేల కోట్ల రూపాయలు పోగేసుకున్నారు. వేలాది ఎకరాలను దిగమింగారు. వందలాది ఎకరాల్లో ఫామ్ హౌజ్‌లు కట్టుకున్నారు. రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారు. భూమి లేని పేద దళిత కుటుంబాలకు మూడెకరాల సాగుభూమి అని మాట తప్పారు. పేదలకు ఇంది రమ్మ పంచిన లక్షల ఎకరాల అసైన్డ్ భూములనూ లాగేసుకున్నారు. రియల్టర్లకు క్విడ్ ప్రో క్రింద వాటిని అమ్ముకున్నారు. సాగునీటి ప్రాజెక్టుల పేరుతో కేసీఆర్, ఆయన వంద మాగధులు, కొంతమంది అధికారులు కలిసి అవినీతికి పాల్పడ్డారు. ఇన్ని ఘోరాలకు పాల్పడి ఇప్పుడు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ కుటుంబాన్ని విమర్శించే నైతిక హక్కు వీరికి ఎక్కడిది?

### అందుకే ప్రజలు గడ్డి పెట్టారు..

నిఖార్సయిన తెలంగాణ వాదులు, ఆస్తులు పదవులు త్యాగం చేసిన నాలాంటి వారినెంతో మందిని నడి మధ్యలోనే గొంతు కోసి రాజకీయాల నుంచి గెంటే శారు. నీ కుటుంబ సభ్యుల కాళ్లు పట్టి నీ బాంచెన్.. అన్నవాళ్లనే పట్టించుకున్నావ్. ఉద్యమకారుల్ని దూరం పెట్టావు. కేసీఆర్... అందుకే నీకు ఈ గతి పట్టింది. తెలంగాణను జాగీర్ అనుకున్నావ్.. ఇష్టారాజ్యంగా పాలన సాగించావ్... ఎల్లకాలం నీవు, నీ కుటుంబమే పాలిస్తామనుకొన్నావ్... హైదరాబాద్ ప్రగతి భవన్ గడీ మొదలు అన్ని జిల్లాల్లో ఎస్సీ/ఎస్టీల అసైన్డ్ ల్యాండ్స్‌తో సహా అన్ని ప్రభుత్వ భూములనూ కబ్జా చేసుకుని ఫామ్ హౌజ్‌లు నిర్మించుకున్నావ్... అధికారాన్ని నీ స్వార్థానికే వాడుకున్నావ్...

### విగ్రహాన్ని టచ్ చేయి చూద్దాం!

రాజకీయాల్లో నేను నీకంటే సీనియర్‌ని. 1978లోనే నేను ఎంఎల్ఏను, ఆ తర్వాత మంత్రిని. మళ్లీ 1983లో నేను ఎమ్మెల్యేగా గెలిచాను. నువ్వేమో ఫుల్ వేవ్‌లో ఉన్న తెలుగుదేశం పార్టీ టికెట్ మీద పోటీచేసి ఓడిపోయావు. అప్పుడు నీ పరిస్థితి ఇప్పటి తరానికి తెలియకున్నా నాలాంటి చాలా మందికి తెలుసు. ఈ రోజు ఇన్ని లక్షల కోట్ల సొమ్ము, వేలాది ఎకరాల భూములు నీకెక్కడినుండి వచ్చాయి? ఉద్యమం తర్వాత దశాబ్దకాలంగా నాలాంటివాళ్లకు, ఉద్యమకారులకు నిద్రాహారాలు లేకుండా చేశావ్. ఇప్పుడు ఎన్నికల్లో ఓటమితో ఫామ్ హౌజ్‌కు పరిమితమయ్యావు. తెలంగాణ పీసీసీ చీఫ్‌గా రేవంత్‌రెడ్డి మూడేండ్ల క్రితం బాధ్యతలు తీసుకున్ననాడే కేసీఆర్‌ను గద్దె దింపుతానంటూ గజ్వేల్ వేదికగా ఛాలెంజ్ చేశారు. రేవంత్ పీసీసీ చీఫ్ అయిననాడే కేసీఆర్‌కు సరైన మొనగాడు అని ఓపెన్‌గానే అన్నాను. ఇప్పుడు అదే నిజమైంది. దాన్ని 2023 డిసెంబరులో సాకారం చేశారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని టచ్ చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలే చూసుకుంటారంటూ తాజాగా హెచ్చరించారు. దీన్ని కేసీఆర్, కేటీఆర్ గమనంలోకి ఉంచుకుంటారనే ఆశిస్తున్నా..

నేటి శుభోదయ తెలుగు దినపత్రిక

సంపాదకీయం

# అంతరిక్షంలో పైపైకి...

## (విశ్లేషణ)

అంతరిక్ష రంగంలో మన శాస్త్రవేత్తలు సాధిస్తున్న విజయపరంపర వాణిజ్యపరంగా కాసుల వర్షం కురిపించటం కొత్తేం కాదు. అంతరిక్షంలో మనకన్నా చాలాముందే అనేక విజయాలు నమోదు చేసుకున్న దేశాలకు సైతం ఈ విషయంలో మన ఇస్రో సంస్థ దీటుగా నిలిచిన వైనం కూడా పాత కథే. మరోసారి దీన్ని అంతర్జాతీయ అంతరిక్ష సలహా సంస్థ నోవాస్పేస్ నివేదిక ధ్రువపరిచింది. గత పదేళ్లలో అంతరిక్ష రంగంలో భారత్ కొచ్చిన ఆదాయం 6,300 కోట్ల డాలర్లని నివేదిక తెలిపింది. అంటే మన జీడీపీ వృద్ధిలో ఇస్రో పాత్ర ఎనలేనిదన్న మాట. ఈ రంగం నానాటికీ విస్తరిస్తోంది. అవసరాలు పెరుగుతున్న కారణంగా అవకాశాలు కూడా ఊహకందని రీతిలో విస్తరిస్తున్నాయి. మన అంతరిక్ష రంగంలో ప్రత్యక్షంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో 96,000 మంది సిబ్బంది పనిచేస్తుండగా... మొత్తంగా లక్షలాదిమంది ఉపాధి పొందుతున్నారు. రానున్న కాలంలో ప్రైవేటు రంగ పెట్టు బడులు మరింతగా పెరిగే అవకాశాలున్నాయన్న అంచనాలను గమనిస్తే ముమ్ముందు ఉద్యోగావ కాశాలు ఏ స్థాయిలో ఉండబోతున్నాయో ఊహించవచ్చు. అంతరిక్ష రంగంలో ప్రైవేటు పెట్టుబడు లను పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిరుడు నిర్ణయించింది. పర్యవసానంగా 2020లో 54 స్టార్టప్‌లుండగా ఇప్పుడవి 200కు చేరుకున్నాయి. మన దేశం మాత్రమే కాదు... లాభదాయకమని తేలడంతో పలు దేశాలు సైతం అంతరిక్ష రంగ పెట్టుబడులపై శ్రద్ధ పెడుతున్నాయి. ఆ రంగాన్ని విస్తరించ టానికి కృషి చేస్తున్నాయి. వచ్చే పదేళ్లలో ప్రపంచ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ 18 లక్షల కోట్ల డాలర్లకు చేరవచ్చని ఆమధ్య వరల్డ్ ఎకనామిక్ ఫోరం లెక్కేసింది. పెట్టుబడుల రీత్యా మన అంతరిక్ష రంగం ప్రస్తుతం ఎనిమిదో స్థానంలో ఉంది.అంతిమంగా అతి పెద్ద విజయం సాధించటానికి ముందు తప్పులు దొర్లటం అతి సహజమనీ, ఏ విజయానికైనా ఇలాంటి చరిత్రే ఉంటుందనీ ప్రముఖ అణు శాస్త్రవేత్త నీల్స్ బోర్ ఎప్పుడో చెప్పారు. మన అంతరిక్ష రంగం కూడా ఎన్నో ఆటుపోట్లు చవిచూసింది. 1975లో ఆర్యభట్ట ఉప గ్రహ ప్రయోగం తర్వాత మన అంతరిక్ష కార్యక్రమం పట్టాలెక్కడానికి పదేళ్లు పట్టిందంటే ఆశ్చర్యం కలుగుతుంది. ఏ సమస్య అయినా అత్యంత క్లిష్టమైనదని చెప్పడానికి రాకెట్ సైన్స్‌తో పోలుస్తుంటారు. ఒక రాకెట్ అంతరిక్షంలోకి దూసుకుపోవాలన్నా, నిర్దిష్ట కక్ష్యలో ఉపగ్రహాన్ని ఉంచాలన్నా ఎన్నో సూక్ష్మ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి.సాంకేతికంగా రాకెట్‌లోని వ్యవస్థలూ, ఉప వ్యవస్థలూ ఒకదానితో ఒకటి సమన్వయం చేసుకోవాలి. చిన్న లోపమైనా చోటుచేసుకోకూడదు. ఒక ఉపగ్రహాన్ని పంపటానికే ఇంత సంక్లిష్ట ప్రక్రియ అవసరం కాగా, ఒకేసారి బహుళ ఉపగ్రహాలను ప్రయోగించటం అంటే మాటలు కాదు. ఇస్రో ఇలాంటి విన్యాసాలను అవలీలగా పూర్తి చేయగలిగిందంటే దాని వెనకున్న దశాబ్దాల కృషి సామాన్యమైనది కాదు.పైగా అగ్రరాజ్యాలు ఉపగ్రహాలనుపంపటానికి వసూలు చేసే సొమ్ముతో పోలిస్తే ఇస్రో ధర ఎంతో చవక. అందువల్లే అనేక దేశాలు తమ ఉపగ్రహాల ప్రయోగానికి ఇస్రోను ఎన్నుకుంటున్నాయి. వేరే అంతరిక్ష ప్రయోగ సంస్థలతో పోలిస్తే ఇస్రో చేసే వ్యయం అతి తక్కువ. మన దేశం గత దశాబ్దంలో 1,300 కోట్ల డాలర్లు వ్యయం చేయగా 6,300 కోట్ల డాలర్ల ఆదాయం రావటం ఇందుకే. 2014లో ఈ ఆదాయం కేవలం 3,800 కోట్ల డాలర్లని గుర్తుపెట్టుకుంటే మనవాళ్లు సాధించిన ఘనతేమిటో అర్థమవుతుంది.అంతరిక్ష పరిజ్ఞానం మన నిత్య జీవితంతో అనేక రకాలుగా పెనవేసుకుపోయింది. టెలికాంరంగం ప్రస్తుతం 6జీ వైపుగా అడుగులేస్తున్నదంటే అది మన ఉపగ్రహాల సమర్థత వల్లనే. రిసోర్స్ శాట్, కార్టోశాట్ వంటివి పంట భూమి స్వభావం, మట్టిలో తేమ శాతం, పంటల తీరుతెన్నులు తది తర అంశాల్లో ఎప్పటికప్పుడు రైతుకు అవసరమైన సమాచారాన్ని అందిస్తున్నాయి. వారు తగిన ప్రణాళికలు రూపొందించుకునేందుకు, సరైన నిర్ణయాలు తీసుకునేందుకు తోడ్పడి సాగు దిగుబడిని పెంచటానికి దోహదం చేస్తున్నాయి.ప్రకృతి వైపరీత్యాల సమయంలో అప్రమత్తం చేయటానికి, ఏదైనా అనుకోని దుర్ఘటన సంభవిస్తే తక్షణం సహాయ సిబ్బంది రంగంలోకి దిగటానికి ఉపగ్రహాలు సమాచారమిస్తున్నాయి. నిత్యం దేశంలో 8 లక్షలమంది మత్స్యకారులు ఈ ఉపగ్రహాలు అందించే సమాచారంతో లబ్ధి పొందుతున్నారు. పట్టణప్రాంత ప్రణాళికలకూ, మౌలిక సదుపాయాల పర్య వేక్షణకూ ఇస్రో పంపిన ఉపగ్రహాల సమాచారం ఉపయోగపడుతోంది. ఇస్రో అంతరిక్ష రంగ కార్య కలాపాలను రానున్నకాలంలో మరింత విస్తృతం చేయదల్చుకుంది.ప్రపంచ అంతరిక్ష రంగ ఆర్థిక వ్యవస్థలో ఇస్రో వాటా ప్రస్తుతం 2 శాతం. దీన్ని 2034 నాటికి 10 శాతానికి పెంచాలన్నది ఇస్రో లక్ష్యం. అంతరిక్ష సాంకేతికతల్లో స్వావలంబన సాధించే దిశగా ఇప్పటికే అనేక చర్యలకు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం ఉపగ్రహాలకు అవసరమైన హార్డ్‌వేర్ కోసం విదేశాలపై ఆధారపడవలసి వస్తున్నది. ఆ విషయంలో సాగుతున్న పరిశోధన, అభివృద్ధి పర్యవసానంగా ఇప్పటికే ఎన్నో కొత్త సాంకేతికతలు అందుబాటులోకొచ్చాయి.అయితే అంతరిక్షంలో ఆధిపత్యాన్ని సాధించి అందరినీ శాసించేందుకు ఇప్పటికే అమెరికా తన ప్రయత్నాలు తాను చేస్తోంది. తనకు అనుకూలంగా అంతర్జాతీయ అంతరిక్ష న్యాయనిబంధనలు రూపొందేలా పావులు కదుపుతోంది. కనుక మనం అప్రమత్తంగా ఉండటం, అందుకు తగిన వ్యూహ రచన చేయటం ముఖ్యం. ఇస్రో ఏర్పడిన ఈ అర్ధ శతాబ్దపు కాలంలో ఆ సంస్థ చేసిన కృషి అసాధా రణమైనదీ, అనుపమానమైనదీ. దాన్ని మరింత విస్తృతపరుచుకుంటేనే గగనవీధుల్లో విజయపరంపర నిరంతరం సాగుతుంది.

# జమ్మూకశ్మీర్లో భారీ ఓటింగ్.. ఎన్నికలు చెల్లవంటూ మరోసారి భారత్ పై విషం కక్కిన పాక్..



ఢిల్లీ : భారత్‌పై పాకిస్థాన్ విషం చిమ్ముతూనే ఉంది. జమ్మూకశ్మీర్‌లో జరుగుతున్న ఎన్నికలపై స్పందిస్తూ తన అక్కసుని మరోసారి వెళ్ళగక్కింది. పదేళ్ల తర్వాత జమ్మూకశ్మీర్‌లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు హాస్యాస్పదమని పాకిస్థాన్ అభివర్ణించింది. తొలి దశ ఎన్నికల్లో బంపర్ ఓటింగ్ జరిగిన తర్వాత పాకిస్థాన్ ఈ ప్రకటన చేసింది. జమ్మూ కాశ్మీర్‌లోని 24 అసెంబ్లీ స్థానాలకు సెప్టెంబర్ 18న తొలి దశ పోలింగ్ జరిగింది. తొలి దశలో 60 శాతానికి పైగా ఓటింగ్ జరిగింది. జమ్మూకశ్మీర్‌లో జరిగిన తొలి దశలో భారీ ఓటింగ్ నమోదు చేసుకుంది. ఈ ఓటింగ్ పై పాకిస్థాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ముంతాజ్ జహ్రా బలోచ్ మాట్లాడుతూ భారత్ అక్రమంగా ఆక్రమించిన జమ్మూ కాశ్మీర్ (%××ూజీఖ%)లో జరిగిన ఈ ఎన్నికలకు అంతర్జాతీయ స్థాయిలో ఎలాంటి విలువ లేదని అన్నారు. అంతర్జాతీయ చట్టాల దృష్టిలో ఈ ఎన్నికలకు చట్టపరమైన విలువ లేదని భారత్‌కు గుర్తు చేయాలనుకుంటున్నామని బలూచ్ అన్నారు.

### ఐక్యరాజ్యసమితి తీర్మానాన్ని గుర్తు చేస్తోన్న పాక్

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాన్ని పాక్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి భారత్‌కు గుర్తు చేశారు. ఐక్యరాజ్యసమితి పర్యవేక్షణలో రిఫరెండం ద్వారా జమ్మూ కాశ్మీర్ వివాదానికి తుది పరిష్కారం కాశ్మీర్ ప్రజల కోరిక మేరకు జరుగుతుందని ఐక్యరాజ్యసమితి తీర్మానంలో స్పష్టంగా వ్రాయబడిందని బలూచ్ చెప్పారు. దశాబ్దాలుగా ప్రజలు ఆక్రమణలకు గురవుతున్నారన్నారు. కాశ్మీరీ రాజకీయ ఖైదీల సంఖ్య వేలల్లో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.జమ్ముకాశ్మీర్ లో భయం, బెదిరింపు వాతావరణం నెలకొందని.. కనుక ఇప్పుడు జరిగిన ఈ ఎన్నికలకు ఎటువంటి చెల్లుబాటు లేదన్నారు. ఐక్యరాజ్యసమితి ప్రకారం జమ్మూ కాశ్మీర్ వివాదం న్యాయమైన, శాంతియుత పరిష్కారం కోసం కాశ్మీరీ సోదరులకు, సోదరీమణులకు పాకిస్తాన్ రాజకీయ, దౌత్య , నైతిక మద్దతును అందిస్తుందని వెల్లడించారు. భద్రతా మండలి తీర్మానాలకు మద్దతు కొనసాగుతుందన్నారు.

### కాశ్మీర్ అంతర్జాతీయంగా వివాదాస్పద అంశం –పాక్

గతంలో కూడా జమ్మూ కశ్మీర్ వివాదంపై బలూచ్ ఇదే విధమైన ప్రకటన చేశారు. జమ్మూ కశ్మీర్ వివాదాన్ని ఏకపక్షంగా పరిష్కరించలేమని ఆయన ఇటీవలే ప్రకటించారు. ఈ అంశం అంతర్జాతీయ స్థాయిలో వివాదాస్పదమైంది. భద్రతా మండలి తీర్మానాలు, కాశ్మీర్ ప్రజల కోరికల ప్రకారం ఈ సమస్యను పరిష్కరించాలన్నారు.దక్షిణాసియాలో శాంతి, సుస్థిరతలకు ఈ అపరిష్కృత వివాద పరిష్కారం చాలా ముఖ్యమని ఆయన అన్నారు. దౌత్యం, చర్చలకు పాకిస్థాన్ కట్టుబడి ఉందని.. అయితే ఎలాంటి శత్రు చర్యకైనా గట్టిగా సమాధానం చెబుతామని బలూచ్ చెప్పారు.

### తొలి దశలో 61.11 శాతం ఓటింగ్ నమోదు

మొదటి దశలో జరిగిన ఓటింగ్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. కొన్నిసార్లు భయం, హింస నీడలో ఎన్నికలు జరిగిన చోట.. మొదటి సారి మొదటి దశలో శాంతియుత పద్ధతిలో ఎన్నికలు నిర్వహించారు. తొలి దశలో 61.11 శాతం ఓటింగ్ జరిగింది. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రజాస్వామ్యం, శాంతి, ప్రగతిపై ప్రజలకు ఉన్న దృఢ విశ్వాసాన్ని ఇది తెలియజేస్తోంది.2019లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూ కాశ్మీర్‌లో తొలిసారిగా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. జమ్మూకశ్మీర్‌లో చివరిసారిగా 2014లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. రెండో, మూడో దశ పోలింగ్ సెప్టెంబర్ 25, అక్టోబర్ 1న జరగనుంది. అక్టోబర్ 8న ఫలితాలు రానున్నాయి.

# కేరళను వణికిస్తున్న మంకీపాక్స్.. నిఫా వైరస్‌లు..

ఒకే వ్యక్తిలో రెండు వైరస్‌లు గుర్తింపు.. సరిహద్దు రాష్ట్రాల్లో హైఅలెర్ట్




కేరళను వైరస్‌లు వణికిస్తున్నాయి. ఇప్పటికే.. మంకీ పాక్స్ కేరళను షేక్ చేస్తుండగా.. నిఫా వైరస్ మళ్లీ కలకలం సృష్టిస్తోంది. అంతేకాదు.. ఒకే వ్యక్తిలో అటు నిఫా.. ఇటు మంకీపాక్స్ లక్షణాలు బయటపడుతుండడం కేరళను మరింత కుదిపేస్తోంది. మంకీ పాక్స్.. నిఫా వైరస్ వ్యాప్తితో కేరళతోపాటు సరిహద్దు రాష్ట్రాలు అలెర్ట్ అయ్యాయి. తమిళనాడు- కేరళ బోర్డర్‌లో హైఅలెర్ట్ ప్రకటించి తనిఖీలు ముమ్మరం చేయడం కలకలం రేపుతోంది.

యూఏఈ నుంచి వచ్చిన 38 ఏళ్ల వ్యక్తి

కరోనా తగ్గిందిలే అనుకునే లోపే.. వరుస వైరస్‌లు ప్రపంచాన్ని వెంటాడుతున్నాయి. ప్రస్తుతం వరల్డ్ వైడ్‌గా పలు దేశాలను వణికిస్తోన్న నిఫా వైరస్, మంకీపాక్స్ మనదేశంలోనూ హడలెత్తిస్తున్నాయి. ప్రధానంగా.. కేరళను ఆ రెండు వైరస్‌లు కలవరపెడుతున్నాయి. ఇటీవల యూఏఈ నుంచి వచ్చిన 38 ఏళ్ల వ్యక్తికి మంకీపాక్స్ వైరస్ సోకినట్లు కేరళ వైద్య ఆరోగ్యశాఖ వెల్లడించింది. కేరళలోని మలప్పురం జిల్లాకు చెందిన ఆయన మంకీపాక్స్ లక్షణాలతో ఆస్పత్రిలో చేరినట్లు తెలిపింది. మంజేరీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అతని శాంపిల్స్‌ను కోజికోడ్ వైరాలజీ ల్యాబ్‌కు పంపగా.. పాజిటివ్‌గా తేలింది. దాంతో.. దేశంలో రెండో మంకీపాక్స్ కేసు రికార్డ్ అయింది. అలెర్ట్ అయిన కేరళ అధికారులు.. దుబాయ్ నుంచి వచ్చిన ఆ వ్యక్తి ఎవరెవర్ని కలిశారో వారిని ట్రేస్ చేసే పనిలో పడ్డారు. 16మందిని గుర్తించి ఐసోలేషన్ సెంటర్‌కు తరలించారు. ఈనెల 9న తొలి మంకీపాక్స్ కేసు నమోదు అయింది.

మళ్లీ తెరపైకి నిఫా వైరస్

ఒకవైపు కేరళను మంకీపాక్స్ వణికిస్తుండగా.. ఇప్పుడు నిఫా వైరస్ మళ్లీ తెరపైకి వచ్చింది. తాజాగా.. ఒక వ్యక్తికి నిఫా వైరస్ నిర్ధారణ కావడం కలకలం రేపుతోంది. అప్రమత్తమైన అధికార యంత్రాంగం.. అతనితో కలిసి ఉన్న 268 మందిని ఐసోలేషన్‌లో ఉంచారు కేరళ అధికారులు. వారిలో 81 మంది హెల్త్ కేర్ వర్కర్స్, 177మంది ప్రైమరీ కాంటాక్ట్ ప్రజలు, 90మంది సెకండరీ కాంటాక్ట్ ప్రజలుగా గుర్తించారు. అయితే.. ప్రైమరీ కాంటాక్ట్ లిస్టులోని 134మందిని వైద్యులు హైరిస్క్ కేటగిరిలో ఉంచారు. ఇద్దరికి నిఫా లక్షణాలు ఉన్నట్లు తేలడంతో స్థానిక మంజేరి మెడికల్ కాలేజ్‌కు తరలించారు. వీళ్లిద్దరితోపాటు మొత్తం ఎనిమిది మందికి అక్కడ చికిత్స అందిస్తున్నారు. మరో 21మందిని పేరింతల్‌మన్నా ఆస్పత్రిలో జాయిన్ చేశారు.

సరిహద్దు రాష్ట్రాల్లో హైఅలెర్ట్

ఇదిలావుంటే.. కేరళలోని మలప్పురంలో నిఫా వైరస్‌తోపాటు.. మంకీ పాక్స్ లక్షణాలున్న వ్యక్తులను గుర్తిస్తున్నారు అధికారులు. దానిలో భాగంగా.. తమిళనాడు- కేరళ సరిహద్దు జిల్లాల్లో అలెర్ట్ ప్రకటించారు. కేరళ నుంచి కన్యాకుమారి ద్వారా తమిళనాడుకు వస్తున్న వాహనాలపై నిఘా పెంచారు. పూర్తి వైద్య పరీక్షల తర్వాతే కేరళ నుంచి తమిళనాడులోనికి ప్రజల్ని అనుమతిసతున్నారు. 24 గంటలపాటు తనిఖీలు నిర్వహించాలని, వైరస్ లక్షణాలున్న వారిని గుర్తించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని తమిళనాడు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. దాంతో.. నాగర్‌కోయిల్‌లో ప్రత్యేక మెడికల్ క్యాంప్స్ కూడా ఏర్పాటు చేశారు. అలాగే.. సరిహద్దు జిల్లాల్లో వైద్య సదుపాయాలు మెరుగుపరచాలని సూచించారు.

తొలిసారి నిఫా వైరస్‌ను 1999లో గుర్తింపు

నిఫా వైరస్ జంతువుల నుంచి నేరుగా మనుషులకు సోకుతుందని ఇప్పటికే అధికారికంగా తేలింది. తొలిసారి నిఫా వైరస్‌ను 1999లో గుర్తించారు. గబ్బిలాలు తిన్న పండ్లను తీసుకోవడం ద్వారా నిఫా వైరస్ మనుషుల్లోకి ప్రవేశిస్తుంది. ఇక.. వైరస్‌ల వ్యాప్తితో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటికే హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించింది. అన్ని దేశాలను అలెర్ట్ చేసింది. మరోసారి లాక్‌డౌన్ లాంటి పరిస్థితులు రాకుండా చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. మొత్తంగా.. ఇటు మంకీపాక్స్.. అటు నిఫా వైరస్ వ్యాప్తితో కేరళ గజగజలాడుతోంది. వరుస కేసుల నమోదుతో భయపడిపోతోంది. అందులోనూ.. ఒకే వ్యక్తిలో రెండు రకాల వైరస్‌ల లక్షణాలు బయటపడుతుండడం మరింత భయాందోళనకు గురి చేస్తోంది.

# ‘ఒకే దేశం-ఒకే ఎన్నికలు’పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు.. ఏమన్నారంటే..?

ఢిల్లీ: కేంద్ర మంత్రివర్గం ఏకకాల ఎన్నికలకు ఆమోదం తెలపడం అభినందనీయమైన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. దీని వల్ల ఖర్చును ఆదా చేయడంతోపాటు దేశాభివృద్ధి మెరుగుపరుస్తుందన్నారు. ‘ఒకే దేశం-ఒకే ఎన్నికలు’ ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం బుధవారం(సెప్టెంబర్1 8) ఆమోదం తెలిపింది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ మార్చిలో లోక్‌సభ ఎన్నికల ప్రకటనకు ముందు నివేదికను సమర్పించింది. దీనిపై మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల డబ్బుతోపాటు వనరులను ఆదా చేయడం, అభివృద్ధి, సామాజిక ఐక్యతను ప్రోత్సహించినట్లు అవుతుందన్నారు భారతదేశ ఆకాంక్షలను సాకారం చేయడంలో ప్రజాస్వామ్య పునాదిని బలోపేతం చేయడానికి సహాయపడుతుందని పేర్కొన్నారు. ఏకకాల ఎన్నికలు మోడల్ ప్రవర్తనా నియమావళి (%వీజజ%) విధించడం వల్ల విధాన పక్షవాతం కారణంగా అభివృద్ధి పనులకు అంతరాయం కలిగించడమే కాకుండా, ఎన్నికల సమయంలో మోహరించిన కీలకమైన సిబ్బందిపై ఓటరు అలసత్వం, భారానికి దారితీస్తుందని అభిప్రాయపడ్డారు. ఏకకాల ఎన్నికలతో పోల్చితే దాదాపు 1.5 శాతం ఎక్కువ వాస్తవ జాతీయ వృద్ధి సాధ్యమవుతుందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఏకకాల ఎన్నికల సమయంలో ద్రవ్యోల్బణం తగ్గుదల ఎక్కువగా ఉంటుంది. ద్రవ్యోల్బణంలో 1.1 శాతం పెద్ద పతనం ఉంటుందని కిషన్ రెడ్డి అంచనా వేశారు. విడివిడిగా ఎన్నికలు నిర్వహించడం వల్ల ఖజానాపై గణనీయమైన ఆర్థిక భారం పడిందన్న కేంద్ర మంత్రి, గత పార్లమెంట్, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఖర్చులు రూ. 4,500 కోట్లకు మించాయన్నారు.కేబినెట్ ముందు రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ నివేదికను సమర్పించడం న్యాయ మంత్రిత్వ శాఖ 100 రోజుల ఎజెండాలో భాగం. లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని ఉన్నతస్థాయి కమిటీ సిఫార్సు చేసింది. ఆ తర్వాత 100 రోజుల్లోగా ఏకకాలంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సిఫార్సు చేసింది. సిఫార్సుల అమలును పర్యవేక్షించేందుకు కమిటీ ఏర్పాటు చేయాలని కమిటీ ప్రతిపాదించింది. ఏకకాల ఎన్నికలతో, దేశంలో రెండు దశల్లో ఎన్నికలు జరుగుతాయి. మొదటిది, పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీలకు, తరువాత 100 రోజుల్లో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని కమిటీ సిఫార్సు చేసింది. సంప్రదింపులు జరిపిన 47 రాజకీయ పార్టీలలో 32 ఏకకాల ఎన్నికల కాన్సెప్ట్‌పై సానుకూలంగా స్పందించాయి. అన్ని పార్టీలను సంప్రదించిన తర్వాతే రామ్ నాథ్ కోవింద్ కమిటీ నివేదికను రూపొందించినట్లు మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే ఏకకాల ఎన్నికలతో అయ్యే ఖర్చు తగ్గుతుంది. గత నవంబర్‌లో తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు అయిన ఖర్చు రూ. 701 కోట్లు. లోక్‌సభ ఎన్నికలకు అయిన ఖర్చు రూ. 622 కోట్లు. మొత్తం రూ. 1323 కోట్లు ఖర్చు పెట్టింది ఎలక్షన్ కమిషన్. దేశవ్యాప్తంగా జరిగిన జనరల్ ఎలక్షన్స్‌కు ఎన్నికల సంఘం పెట్టిన ఖర్చు 10వేల కోట్ల రూపాయలు. ఒకవేళ.. వన్ నేషన్-వన్ ఎలక్షన్ జరిగితే ఈ ఖర్చు భారీగా తగ్గుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఇదిలావుంటే, ఏకకాలంలో ఎన్నికలు నిర్వహిస్తే, మ్యాన్ పవర్ కూడా కలిసొస్తుంది. రెండు ఎన్నికలను ఒకేసారి నిర్వహిస్తే.. ఎన్నికల ఖర్చు, సిబ్బంది వినియోగం, నిర్వహణ భారం అన్నీ తగ్గుతాయనేది ఓ ఆలోచన. పైగా ఓటింగ్ శాతం కూడా పెరుగుతుంది. ఓటు వేయడం కోసం రెండుసార్లు, రెండు రోజులు పనులు మానుకుని రానక్కర్లేదు. ఒకసారి బూత్‌లోకి వెళ్తే.. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు ఓటు వేసి రావొచ్చు..!



## రూ.35 లక్షల కోట్ల పన్ను వసూళ్లకు ప్రభుత్వం సిద్ధం.. సరికొత్త పథకం




ఢిల్లీ : ఆదాయపు పన్ను చెల్లింపుదారుల నుంచి రూ. 35 లక్షల కోట్ల పన్ను వసూలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికను రూపొందించింది. అక్టోబర్ 1 నుంచి ఈ పథకం ప్రారంభం కానుంది. దీనికి సంబంధించిన సర్క్యులర్‌ను శుక్రవారం విడుదల చేసింది. పన్ను వివాదాలకు సంబంధించిన ఈ పథకం పేరు 'వివాద్ సే విశ్వాస్ 2.0'. పెండింగ్‌లో ఉన్న ఆదాయపు పన్ను వివాదాలను పరిష్కరించడానికి ఇది ఒక పథకం. జూలైలో సమర్పించిన 2024-25 బడ్జెట్‌లో ఈ పథకాన్ని ప్రకటించారు.

బడ్జెట్‌లో ప్రకటన:

ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక నోటిఫికేషన్‌లో, కేంద్ర ప్రభుత్వం వివాద్ సే విశ్వాస్ 2.0ః పథకానికి అక్టోబర్ 1, 2024 తేదీగా నిర్ణయించింది. దాదాపు రూ.35 లక్షల కోట్ల విలువైన 2.7 కోట్ల ప్రత్యక్ష పన్ను క్లెయిమ్‌లు వివిధ కోర్టుల్లో వివాదంలో ఉన్నాయి. అందువల్ల వివాదాన్ని పరిష్కరించేందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో ఈ పథకాన్ని ప్రకటించారు. పన్నులను సరళీకరించడం, పన్ను చెల్లింపుదారుల సేవలను మెరుగుపరచడం, పన్ను ఖచ్చితత్వాన్ని అందించడం, ఆదాయాన్ని పెంచడంతోపాటు వ్యాజ్యాలను తగ్గించడం వంటి చర్యలను ప్రభుత్వం కొనసాగిస్తుందని ఆ సమయంలో ఆమె తెలిపారు.

రూ. 50 లక్షల కంటే పెద్ద కేసులు అవసరం

పన్ను వివాదాలకు సంబంధించిన కేసులను తగ్గించేందుకు, ప్రభుత్వం 2024-25 బడ్జెట్‌లో 'వివాద్ సే విశ్వాస్' పథకం-2ను ప్రవేశపెట్టింది. ఆదాయపు పన్ను కేసుల రీవాల్యుయేషన్ కోసం ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగం ప్రకారం.. అసెస్‌మెంట్ సంవత్సరం ముగిసిన తర్వాత 3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాల వరకు ఆదాయపు పన్ను సంబంధిత కేసులను తిరిగి తెరవవచ్చు. కానీ ఈ కేసులు రూ.50 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ ఉండాలనే షరతు ఉంది.

## పేలుళ్లతో మళ్లీ దద్దరిల్లిన లెబనాన్.. రేడియో, ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్స్ పేలుడు.. 20 మంది మృతి, 450 మంది కి గాయాలు



ఢిల్లీ : లెబనాన్ ప్రజలు ఇప్పుడు ఏ పేజర్‌లో ఏ బాంబ్ ఉందో తెలియక హడలిపోతున్నారు. ఎందుకంటే వరుసగా జరుగుతున్న పేలుళ్లు అక్కడి ప్రజల వెన్నులో వణుకుపుట్టేలా చేశాయి. డివైజ్‌లు డైనమేట్లలా పేలడంతో వాటిని ముట్టుకోవాలంటేనే భయపడిపోతున్నారు. లెబనాన్‌లో వరుసగా రెండో రోజు పలు పేలుళ్లు సంభవించాయి. మంగళవారం పేజర్లు, బుధవారం వాకీటాకీలు పేలాయి. కొన్ని ప్రాంతాల్లో ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలైన ల్యాప్‌టాప్, వాకీ-టాకీ, మొబైల్ పేలాయని తెలుస్తోంది. బీరూట్‌లో కొన్ని ప్రాంతాల్లో సోలార్ పరికరాలు పేలాయని ప్రకటించారు. ఇలాంటి పేలుడు ఘటనలు చాలా నగరాల్లో జరిగినట్లు వెలుగు చూస్తున్నాయి. బుధవారం జరిగిన పేలుళ్లలో 20 మంది మరణించారు. 450 మందికి పైగా గాయపడ్డారు. స్థానిక మీడియా నివేదికల ప్రకారం బీరుట్, బెకా, నబాతిహ్, దక్షిణ లెబనాన్‌లలో గంట వ్యవధిలో వందలాది మంది గాయపడ్డారు. ఇళ్లలో మొబైల్ ఫోన్లతో పాటు ఇతర ఉపకరణాలు కూడా పేలిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. కొన్ని భవనాల్లో మంటలు చెలరేగాయి. దక్షిణ లెబనాన్, బీరుట్ దక్షిణ శివారు ప్రాంతాలలో పేలుళ్లు సంభవించాయి. పేజర్ పేలుడు ఘటనల్లో మరణించిన హిజ్బుల్లా బాలురు, పిల్లల అంత్యక్రియల సమయంలో కూడా అనేక పేలుళ్లు వినిపించాయి. ఈ దాడులను ఇజ్రాయెల్ నిర్వహించిందని హిజ్బుల్లా మంగళవారం ప్రకటించింది. లెబనాన్, సిరియాలో పేలిన పేజర్లను హంగేరియన్ కంపెనీ తయారు చేసింది. తైవాన్‌కు చెందిన గోల్డ్ అపోలో కంపెనీ ఇదే చెప్పింది.

అమెరికా అధికారి షాకింగ్ వాదన

మరో బుడాపెస్ట్ కంపెనీ ఈ పేజర్లను తయారు చేసిందని గోల్డ్ అపోలో పేర్కొంది. అయితే డెలివరీకి ముందే పేజర్‌లో పేలుడు పదార్థాలను పెట్టి ఉండొచ్చు అంటూ నిపుణులు చెబుతున్నారు. మంగళవారం జరిగిన ఈ పేలుడులో ఇద్దరు చిన్నారులు సహా 12 మంది చనిపోయారు. 3 వేల మందికి పైగా గాయపడ్డారు. ఇజ్రాయెల్ ఈ దాడులకు పాల్పడిందని హిజ్బుల్లా, లెబనీస్ ప్రభుత్వం రెండూ చెబుతున్నాయి. మరోవైపు అమెరికా అధికారి ఒకరు షాకింగ్ న్యూస్ వెల్లడించారు. దాడి తర్వాత ఇజ్రాయెల్ అమెరికాకు సమాచారం అందించిందని ఆయన చెప్పారు. పేజర్‌లో తక్కువ మొత్తంలో పేలుడు పదార్థాలు ఉన్నాయి.

పేలుళ్ల వెనుక ఇజ్రాయెల్ హస్తం ఉంది

అల్ మనార్ నివేదిక ప్రకారం లెబనాన్‌లోని పలు ప్రాంతాల్లో బుధవారం పేలుళ్లు సంభవించాయి. ఈ పేలుళ్లు వాకీ టాకీలలో జరిగాయి. పేలిన హిజ్బుల్లా ఉపయోగించిన పేజర్లు హంగేరియన్ కంపెనీ తయారుచేసింది. ఈ పేలుళ్ల వెనుక ఇజ్రాయెల్ హస్తం ఉంది. ఈ పేలుళ్ల తర్వాత ఇజ్రాయెల్, హిజ్బుల్లా మధ్య వివాదం మరింత పెరిగింది.

## ఏపీలో రైతులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పిన సర్కార్..




అమరావతి: ఏపీలో రైతులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. అక్టోబర్ 1 నుంచి ధాన్యం కొనుగోలు ప్రారంభిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. 10 జిల్లాల జాయింట్ కలెక్టర్లతో సమావేశం నిర్వహించామన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే రైతుల భరోసా కేంద్రాల్లో పనిచేసే సిబ్బందితో చర్చించామన్నారు. ముందస్తుగా లారీలను, గన్ని బ్యాగులకు ఇబ్బందులు లేకుండా సిద్ధం చేశామన్నారు మంత్రి నాదెండ్ల. ప్రతి వాహనానికి జీపీఎస్ అనుసంధానం చేస్తున్నట్లు చెప్పారు నాదెండ్ల. మరోవైపు ప్రభుత్వం వంద రోజుల పాలనపై జగన్ చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇచ్చారు మంత్రి నాదెండ్ల. నిజంగా జగన్‌మోహన్‌రెడ్డికి నిజాయితీ ఉంటే రబీ పంటను కొనుగోలు చేసి 1674 కోట్లు ఎందుకు చెల్లించలేదని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 30రోజుల్లో రైతులకు చెల్లించాల్సిన 1674 కోట్ల రూపాయలను వారి ఖాతాల్లో జమచేశామన్నారు. వరదలతో నష్టపోయిన రైతులకు క్షేత్రస్థాయిలో ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారాన్నిమూడు నాలుగు రోజుల్లో అందిస్తామన్నారు. ఇన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ.. సంక్షేమం, అభివృద్ధి విషయంలో ఏమాత్రం తగ్గకుండా సీఎం చంద్రబాబు అధ్యక్షతన కష్టపడుతున్నామన్నారు మంత్రి.

## కవిత పొలిటికల్ రీ ఎంట్రీ గ్రాండ్ గా ప్లాన్ చేస్తున్న కేసీఆర్.. ఎప్పుడంటే!



హైదరాబాద్ :తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ తనయ, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాజకీయాలలో మళ్ళీ దూకుడు చూపించడానికి ముహూర్తం ఫిక్స్ చేశారా? రాజకీయాలలో మళ్ళీ కవిత యాక్టివ్ కావడం కోసం గ్రౌండ్ వర్క్ వేగంగా జరుగుతోందా? వచ్చే లోకల్ బాడీ ఎన్నికల కోసం కవితా సన్నద్ధమవుతున్నారా? ఇది ప్రస్తుతం తెలంగాణ రాజకీయాలలో ఆసక్తికర చర్చకు కారణంగా మారింది.

మళ్ళీ రాజకీయాల్లో కవిత రీ ఎంట్రీ

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ లిక్కర్ కుంభకోణం లో జైలుకు వెళ్లడం కారణంగా తిరిగి వచ్చిన తర్వాత మళ్లీ రాజకీయాలలో యాక్టివ్ కావాలని భావిస్తున్నారు. దీనికోసం అధినేత కేసీఆర్ నుంచి కూడా సానుకూల సంకేతాలు వచ్చాయని పార్టీ శ్రేణులలో చర్చ జరుగుతుంది. అయితే రానున్న లోకల్ బాడీ ఎన్నికలను కవిత చాలా చాలెంజింగ్ గా తీసుకుంటున్నట్టు, దానికోసం ఇప్పటినుంచే ఆమె వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్టు కూడా చర్చ జరుగుతుంది.

తన నివాసంలో పార్టీకి చెందిన కీలక నేతలతో మంతనాలు

మళ్లీ పొలిటికల్ గా బలంగా చాలా గ్రాండ్ గా రీఎంట్రీ ఇవ్వాలని భావిస్తున్న కవిత అందుకు తన సెంటిమెంటును నమ్ముకున్నారన్న వార్తలు కూడా వస్తున్నాయి. రాజకీయాలలో మళ్ళీ యాక్టివ్ కావాలని భావిస్తున్న కవిత ఈ క్రమంలోనే గత వారం రోజులుగా తన నివాసంలో పార్టీకి చెందిన కీలక నేతలతో మంతనాలు సాగిస్తున్నారని సమాచారం.

బతుకమ్మ పండుగతో రంగంలోకి కవిత

ఇక పార్టీ శ్రేణుల నుంచి సానుకూల స్పందన రావడంతో, మళ్లీ రాజకీయాల్లో యాక్టివ్ కావడానికి ఎప్పుడు బరిలోకి దిగాలి అన్న అంశం పైన కవిత రంగం సిద్ధం చేసుకున్నట్టు సమాచారం. పార్టీ అధినేత కేసిఆర్ తో చర్చించిన తర్వాత తన సెంటిమెంట్ అయిన బతుకమ్మ పండుగ తో రంగంలోకి దిగాలని కవిత భావిస్తున్నట్లుగా తెలుస్తుంది.

కవిత గ్రాండ్ ఎంట్రీ అప్పుడే

ప్రపంచవ్యాప్తంగా బతుకమ్మ పండుగను విశేషంగా ప్రచారం చేసిన కవిత తాను మళ్ళీ పొలిటికల్ గా రీ ఎంట్రీ ఇవ్వడానికి కూడా బతుకమ్మ పండుగను ఉపయోగించుకోవాలని ఆలోచన చేస్తున్నట్టు సమాచారం. ఈ క్రమంలోనే అక్టోబర్ 1 లేదా 2వ తేదీన కవిత పొలిటికల్ రీ ఎంట్రీని గ్రాండ్ గా ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం.

మహిళలను ఆకట్టుకునేలా కవిత వ్యూహం

తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కారు వచ్చిన తర్వాత మహిళలను తమ వైపుకు తిప్పుకోవడానికి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని గృహలక్ష్మి పథకాన్ని అందించి రేవంత్ సర్కార్ శతవిధాల ప్రయత్నం చేస్తుంది. ఈ క్రమంలో కవిత రీ ఎంట్రీ తో ముఖ్యంగా మహిళ లోకాన్ని ఆకట్టుకోవాలని, బతుకమ్మ సంబరాల పేరుతో ప్రజలలోకి కవిత వెళ్లి రాష్ట్రవ్యాప్తంగా వేడుకలను నిర్వహించి తద్వారా మహిళలను తమ వైపుకు తిప్పుకునేలా కవిత చేయాలని భావిస్తున్నట్లు సమాచారం.

రానున్న ఎన్నికల్లో కీలక భూమిక పోషించనున్న కవిత

ఇక పొలిటికల్ గా రీ ఎంట్రీ తో లిక్కర్ స్కాం లో తనను ఇరికించిన విధానాన్ని, బిజెపి, కాంగ్రెస్ ల అసమర్ధ పాలనను కవిత టార్గెట్ చేస్తారని చెబుతున్నారు. రానున్న లోకల్ బాడీ ఎన్నికల నేపథ్యంలో కవిత కీలక భూమిక పోషిస్తారని కూడా చర్చ జరుగుతుంది.

## సింగరేణి కార్మికులకు దసరా బోనస్.. కాంట్రాక్ట్ కార్మికులకు కూడా



హైదరాబాద్: సింగరేణి సంస్థ ఉద్యోగులకు బంపర్ బొనాంజా ప్రకటించింది తెలంగాణ ప్రభుత్వం. దసరా సందర్భంగా గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ బోనస్ ప్రకటించింది. 2023-24 ఏడాదిలో సింగరేణికి 4,701 కోట్లు లాభం వచ్చింది. ఇందులో సింగరేణి కార్మికులకు 796 కోట్ల రూపాయలు బోనస్‌గా ప్రకటిస్తున్నట్టు చెప్పారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. సగటున ఒక్కో కార్మికుడికి 1.90లక్షలు బోనస్.. అలాగే కాంట్రాక్ట్ కార్మికులకు 5వేల రూపాయల చొప్పున ఇస్తున్నట్లు చెప్పారు భట్టి. సింగరేణి చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్ట్ ఉద్యోగులకూ బోనస్ ఇస్తున్నామన్నారు. సింగరేణి కార్మికులకు సంతోషంగా బోనస్ ప్రకటిస్తున్నట్టు చెప్పారు డిప్యూటీ సీఎం భట్టి . గతంలో కంటే ఎక్కువగా ఈసారి దసరా బోనస్ అందిస్తున్నామన్నారు. సింగరేణి లాభాల్లో 33 శాతం బోనస్‌గా ప్రకటించడం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే తెలంగాణలో దశాబ్దాల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ.. దేశంలోనే అత్యంత ధనిక బొగ్గు గని సంస్థగా కొనసాగుతోంది. యేటా సింగరేణి సంస్థ లాభాలు గణనీయంగా పెరుగుతున్నాయి. సింగరేణిలో పనిచేస్తున్న 41వేల 837 మంది కార్మికులు, ఉద్యోగులకు వచ్చిన లాభాల్లో ప్రతియేటా పంచుతుంది ప్రభుత్వం. లాబాల్లో నుంచి ప్రతిఏడాది దసరా బోనస్ ఇస్తుంది.ః

## వైసీపీలో మరో బిగ్ వికెట్ డౌన్.. జగన్ సన్నిహితుడు గుడ్ బై



ఉమ్మడి కృష్ణాజిల్లాలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను వైసీపీకి రాజీనామా చేశారు. ఈ క్రమంలో శుక్రవారం జగ్గయ్యపేటలో అభిమానులు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీకి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు.పార్టీలో తనకు అన్యాయం జరిగిందని, సరైన గుర్తింపు రాలేదని సామినేని అన్నారు. తన ఆత్మాభిమానాన్ని కాపాడుకోవడానికే రాజీనామా చేసినట్లు తెలిపారు. తనతో కలిసొచ్చే వారిని జనసేనలోకి ఆహ్వానించేందుకే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశానని ఆయన తెలిపారు. కాగా ఎల్లుండి ఆయన జనసేన పార్టీలో చేరనున్నారు. సామినేని ఉదయభాను గతంలో కాంగ్రెస్‌లో కొనసాగారు. ఆయన 1999, 2004లలో రెండు సార్లు వరసగా జగ్గయ్యపేట నుంచి గెలిచారు. వైఎస్ఆర్ మరణం తర్వాత సామినేని ఉదయభాను వైసీపీలో చేరారు. జగన్ ఆయనకు 2014, 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారు.అయితే 2014లో ఓడిన ఉదయభాను 2019లో గెలిచారు. పార్టీ కూడా అధికారంలోకి రావడంతో మంత్రి పదవిపై సామినేని ఆశలు పెట్టుకున్నారు. కానీ జగన్ ఆయనకు విప్ పదవితో సరిపెట్టారు. అయితే రెండోసారి మంత్రివర్గ విస్తరణ సమయంలో కూడా సామినేనికి నిరాశే ఎదురైంది. మంత్రి దక్కకపోవడంతో సామినేని బహిరంగంగానే తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల్లో ఆయన ఓడిపోయారు. కేవలం 15 వేల ఓట్ల తేడాతోనే ఆయనను అపజయం పలకరించింది. పార్టీ కూడా ఓడిపోవడంతో ఆయన సైలెంట్ అయ్యారు. గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు సైతం సామినేని దూరంగా ఉంటున్నారు. ఈక్రమంలోనే సామినేని ఉదయభాను రాజకీయంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. వైసీపీకి రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరబోతున్నట్టు ప్రకటించారు.మెగాస్టార్ చిరంజీవితో తనకున్న కుటుంబ నేపథ్యం ద్వారా సామినేని జనసేనలో చేరేందుకు రాయబారం చేసినట్లుగా తెలుస్తోంది.

## తిరుపతి లడ్డూల కల్తీపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రశ్నలకు జగన్ సమాధానం చెప్పగలరా?



అత్యంత పవిత్రంగా భావించే తిరుమలలో లడ్డూ కల్తీ వ్యవహారంలో ఏపీ సీఎం చంద్రబాబు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చాలా సీరియస్ గా ఉన్నారు. తాజాగా వారు ఇరువురు ఈ వ్యవహారం పైన ఘాటుగా స్పందించారు. నేడు మద్దిరాలపాడు లోని రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు గత వైసిపి ప్రభుత్వం లో తిరుమల వేదికగా పాల్పడిన దారుణాల పైన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

తిరుమల శ్రీవారి లడ్డు కల్తీపై చంద్రబాబు ఆగ్రహం

వైసీపీ ప్రభుత్వ నిర్వాకాలపైన చంద్రబాబు మండిపడ్డారు. తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని కూడా జగన్ కల్తీ చేశాడని కల్తీ నెయ్యితో దేవుడికి నైవేద్యం పెట్టారని, శ్రీవారి ప్రసాదంలో ఇష్టారాజ్యంగా వాడకూడని పదార్థాలు వాడారని చంద్రబాబు మరోమారు పేర్కొన్నారు. 2019 నుంచి 2024 మధ్య పని చేసిన ముఖ్యమంత్రి జగన్ వంటి వ్యక్తిని తాము ఇంతవరకు చూడలేదు అన్నారు. శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు.

జగన్ కు చంద్రబాబు కౌంటర్

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమలలో స్వామి దర్శనాలు, భోజనాలు సరిగ్గా లేవని, తిరుమల శ్రీవారి విషయంలో క్షమించరాని నేరం చేశారని చంద్రబాబు మండిపడ్డారు. ఈ వ్యవహారంలో ఎవరిని వదిలిపెట్టేది లేదని, తిరుమలలో సంపూర్ణప్రక్షాళన మొదలుపెట్టామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. తాను ఏ తప్పు చేయలేదని, టెండర్ పిలిచానని జగన్ చెబుతున్నాడని టెండర్ పిలిచిన జగన్ 320 రూపాయలకే కిలో నెయ్యి వస్తుందంటే ఆలోచించాలి కదా అంటూ చంద్రబాబు ప్రశ్నించారు.

తాటతీస్తామని చంద్రబాబు వార్నింగ్

తమకు ఏమీ తెలియదని ఇప్పుడు బుకాయిస్తే ఎలా అని నిలదీస్తున్నారు. ఏ వన్, ఏ టూ నా పాలన గురించి మాట్లాడుతున్నారని పేర్కొన్న చంద్రబాబు పాలన గురించి వీళ్లను అడిగి నేను తెలుసుకోవాలా అని ప్రశ్నించారు. వైసిపి నేతలు ఎదురు దాడి చేస్తే భయపడతామని భావిస్తున్నారని, ఎవరికీ భయపడేది లేదని, తాటతీస్తామని చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు.

తిరుమల లడ్డూ కల్తీపై స్పందించని పవన్ కళ్యాణ్

ఇక తాజాగా మరోమారు తిరుమలలో లడ్డు వ్యవహారం పైన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. స్వచ్ఛమైన నెయ్యి ధర ఎక్కువ ఉంటుందన్న ఆయన తక్కువ ధరకు వస్తుందని ఎలా కొంటారు అంటూ ప్రశ్నించారు. తిరుమల లడ్డు ప్రసాదంపైన ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చాయని ల్యాబ్ పరీక్షలు నిర్వహించాలని, చాలామంది ఫిర్యాదు చేశారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

ప్రజల మనోభావాలను గౌరవించకుండా తిరుమల పవిత్రతకు భంగం

టిటిడి గత చైర్మన్ ఈవో ఈ వ్యవహారాన్ని పట్టించుకోకుండా నిమ్మకు నిరెత్తినట్టు వ్యవహరించారని విమర్శించారు. లడ్డూ కల్తీ గురించి తెలిసి కూడా పట్టించుకోలేదని పవన్ కళ్యాణ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. తిరుమల శ్రీవారి లడ్డు కల్తీ గురించి తెలిసి తన దిగ్భ్రాంతికి గురయ్యానని పవన్ కళ్యాణ్ తెలిపారు. ప్రజల మనోభావాలను గౌరవించకుండా తిరుమల ఆలయ పవిత్రతను దెబ్బతీశారని, గత ప్రభుత్వం పైన పవన్ కళ్యాణ్ నిప్పులు చెరిగారు. ప్రజల మనోభావాలతో చెలగాటమాడే ఎవరిని వదిలిపెట్టేది లేదని ఆయన పేర్కొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- TELTEL12296